
పెళ్ళి! + పిల్లలు!! = జీవితం!!!



# యుద్దనపూడి సులోచనారాణి

# పెళ్ళి! పిల్లలు! జీవితం!!!

పళ్ళు, పువ్వులు, గాలిపటాలు అమ్మే దుకాణాలతో అతి రద్దీగా వున్న సెంటర్ అది.

ఆ సెంటర్ దాటి కుడివైపునవున్న రోడ్డుకి వెళ్ళగానే ఆ వీధిలో "పీపుల్స్ డెయిలీ న్యూస్" అని తాటికాయంత అక్షరాలతో వున్న బోర్డు వీధి చివరకి కర్పిస్తోంది. విశాలంగా వున్న ఆ రెండంతస్థుల భవనానికి ఆ బోర్డు బాషికంలా వేళ్ళాడుతోంది.

ఆ భవనం ముందు ఉదయం 11 గంటల వేళ ఒక ఆటోవచ్చి ఆగింది. అందులో నుంచి చామనఛాయగా పొడుగ్గా వున్న ఒక యువతి దిగింది. ఆమె పాపిడి తీరుగా కన్పిస్తుండగా, నీట్‌గా దువ్వుకుని మెడమీదకు ముడి వేసుకుంది. ఆకుపచ్చ రంగుమీద నల్ల చుక్కలతో బార్డర్ వున్న చీర కట్టుకుని 'వి' షేప్ జాకెట్ వేసుకుంది. నుదుట కనుబొమల మధ్య చాలా చిన్నది అయిన నల్లటిబొట్టు పెట్టుకుంది. చేతులకి ఒక జత బంగారు గాజులు మినహా చెవులకి మెడలో ఇంకే నగలూ లేవు.

ఆటోకి డబ్బులు చెల్లించిన ఆమె, అతను ఇచ్చిన చిల్లరని సరిగ్గా వుందో లేదో లెఖ్ఖ చూసుకుని బ్యాగ్‌లో పెట్టుకుంది. తర్వాత తలెత్తి ఒకసారి పైన కన్పిస్తున్న బోర్డు చూసుకుంది. పర్స్ తెరిచి, తన వెంట తెచ్చిన కాగితం వుందా లేదా అని మళ్ళీ ఒకసారి చూసుకుంది. పర్స్ మూసి చంకక్రింద పెట్టుకుని ఆఫీసువైపు నడిచింది. బైట దర్వాన్ అటకాయించాడు.

ఆమె బ్యాగ్ తెరిచి కాగితం చూపించింది. అతను సలాం చేసి లోపలకి వెళ్ళమని సూచించాడు. ఆమె బరువుగా వున్న అద్దం తలుపు కాస్త బలంగానే నెట్టి, లోపలికి అడుగు పెట్టింది. వెంటనే చల్లటిగాలి వచ్చి ఆమెని చుట్టుముట్టింది.

# పెళ్ళి! పిల్లలు! జీవితం!!!-2

ఎండలో నుంచి వచ్చిందేమో ఆ చల్లటి గాలివల్ల వచ్చే హాయిని అనుభవిస్తున్నట్టు ఒక్క నిముషం, మెడమీద చెమటని జేబురుమాలతో తుడుచుకుంటూ అలాగే నిలబడింది.

అదంతా పెద్ద హాలు! టైప్‌మిషన్స్ మీద నలుగురైదుగురు టైప్ చేస్తున్నారు. ఇంకో ఇద్దరు కాగితాలు పట్టుకుని వాటిని చూస్తూ చర్చలో మునిగివున్నారు.

ఆమె కుడివైపున వున్న 'ఎడిటర్' అనే బోర్డు చూసింది. అటువైపుగా వెళ్తుంటే, ఇంతలో ఒక కళ్ళజోడు పెట్టుకున్న అతను చూసి పరుగెత్తుకు వచ్చాడు.

"మేడమ్! ఎవరు మీరు! ఎవరు కావాలి మీకు!" ఆమె పేరు చెప్పలేదు. కాగితం తీసి చూపించిది.

అతను దాన్ని చూసాడు. "ఓ!!" అన్నాడు. తర్వాత కళ్ళెత్తి ఆ యువతిని నఖశిఖ పర్యంతం చూసాడు. అతని కళ్ళలో ఆశ్చర్యం కన్పించింది.

"ఈ వుద్యోగానికి మీరేనా?!" సందేహంగా అడిగాడు.

"అవును." ఆ కంఠం ధృడంగా ఎలాంటి తడబాటు లేకుండా చెప్పదల్చుకున్నది సూటిగా చెప్పే మనస్తత్వంలా పలికింది.

"ఒక్క నిముషం.." అతను ఆమెని ఆగమని, ఎడిటర్ గారి గది తలుపు తోసుకుని లోపలికి వెళ్ళి బైటకి మళ్ళీ వచ్చి "ఎడిటర్‌గారు వున్నారు. మీరు వెళ్ళండి," అన్నాడు.

ఆమె తలుపు తీసుకుని లోపలకి వెళ్ళింది. తెల్లగా, లావుగా వున్న తను ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. మాట్లాడుతూనే ఆమెని చూసి కూర్చోమని సైగ చేసాడు. అతను మాట్లాడటంలోనే ఒక కూలాసాతనం వుంది. మధ్యలో టై సరిచేసుకుంటున్నాడు. వినయంగా భుజాలు వంచుతున్నాడు. పేపర్ వెయిట్ గిరగిరా తిప్పుతున్నాడు. పెన్సిల్‌తో కాగితంమీద గీతలు గీస్తున్నాడు. ముఖం ఎత్తి సీలింగ్‌వైపు చూస్తున్నాడు. సహజంగా లేని తెచ్చిపెట్టుకున్న నవ్వు నవ్వుతున్నాడు.

# పెళ్ళి! పిల్లలు! జీవితం!!!-3

ఆమె ఆ గది అలంకరణని పరిశీలిస్తోంది. గోడలకి పింకిక, ఆరెంజ్ రెండు రకాల రంగులు కొట్టొచ్చినట్టుగా వున్నాయి. పక్కన పుస్తకాలున్నాయి. టేబిల్‌మీద ఫారిన్ మేగజైన్స్ వున్నాయి. ఎదురుగా అవతల గదిలోంచి కర్టెన్స్ ప్రక్కకు లాగి వుండటంతో అక్కడున్న ఫ్రిజ్, సోఫా కమ్‌బెడ్ కన్పిస్తున్నాయి. గదంతా క్రింద ఎర్రటి కార్పెట్ పరిచి వుంది. ఎయిర్ కండీషనర్ చేస్తున్న శబ్దం మినహా ఇంకే చప్పుడూ లేదు.

అతను మాట్లాడ్డం పూర్తిచేసి తీరుబడిగా ఫోన్ పెట్టాడు. తర్వాత రెండు చేతులూ టేబిల్‌మీద ఆనించి, ఒక అరచేతితో మరో చెయ్యి బిగించి ముందుకు వంగి అతి వినయంగా "యస్ మేడమ్..." అన్నాడు.

ఆమె బ్యాగ్ తెరిచి కాగితం తీసి అతనికి అందించింది.

అతను అది తీసుకుని, పక్క పెట్టిన కళ్ళజోడు అందుకుని, పెట్టుకుని, ఆ కాగితం చదివాడు.

"మిస్టర్ పి.జి.ని కలవాల్సింది ఎవరు?"

"నేనే!"

(మిగతా 2వ పేజీలో)

"మీరా!" అతని కళ్ళలోకి ఆశ్చర్యం వచ్చింది.

"మీ పేరు?" అతను కాగితంలోకి చూస్తుంటే, ఆమె మధ్యలోనే చెప్పింది "మిసెస్ సుందరం."

అతను ఆ కాగితం వైపు, ఆమెవైపు చూసాడు.

"మీరు అయన్ని ఇప్పుడు కలుస్తారా?"

నేను డ్యూటీలో జాయిన్ అవటానికి వచ్చాను."

అతను ఫోన్ తీశాడు. ఇంటర్‌కమ్ బజర్ నొక్కాడు.

అవతల ఫోన్ పలకగానే, "మిస్టర్ పి.జి.ప్లీజ్" అన్నాడు.

ఒక్క నిముషం తర్వాత, అవతల నుంచి పలికినట్టున్నాడు.

"గుడ్ మార్నింగ్ సర్. ఆ! చూస్తున్నాను. తర్వాత మన ఎడ్వర్టఇజ్‌మెంట్ రిప్లై ఇచ్చిన వ్యక్తి వచ్చారు. ఇప్పుడు తీసుకురమ్మంటారా!" అతను ఒక్క నిముషం అది, "ఓకేసర్." అని ఫోన్ పెట్టేసాడు. తర్వాత లేచి "రండి" అంటూ దారితీసాడు. మిసెస్ సుందరం అనుసరించింది.

# పెళ్ళి! పిల్లలు! జీవితం!!!-4

ఇద్దరూ బైట హాలులోకి వచ్చారు. ఎడిటర్‌గారు బైటకి రాగానే అక్కడ మాటలు సద్దుమణిగాయి. ఆయన వాళ్ళని కలియచూస్తూ, "ఓ.కే. బాయిస్! వర్క్ ఫస్ట్! గాసిప్స్ నెక్స్ట్!" అన్నాడు.

కళ్ళజోడతను పరుగున వచ్చి, ఆయన ముందు పరుగెత్తి హాలుకి కుడివైపున వున్న అద్దం తలుపు తెరచి పట్టుకున్నాడు. ఎడిటర్ వెళ్ళాడు. మిసెస్ సుందరం అనుసరించింది.

అక్కడ కారిడార్ దాటి ఇంకో తలుపు తెరిస్తే అక్కడ అంతా ఖాళీ జాగా వుంది. ఆ అవరణ నిండా రకరకాల రంగురంగుల గులాబీ మొక్కలు విరగబూసి వున్నాయి. గోడ వారగా, బోగన్‌విల్లాలు అందంగా వేళ్లాడేట్లు కత్తిరించి వున్నాయి.

ఆ గులాబీల మధ్యనుంచి నడిచి వెళితే, ఆ చివర ఇంకో భవనం వుంది.

అతనేం మాట్లాడలేదు. అతను ముందు వెళ్తుంటే, ఆమె వనక వెళ్తోంది. ఆ కళ్ళలో తెలియని చోటుకి వెళ్తున్నా ననే భయంగాని, అనుమానంగాని లేవు. ఎలాంటి పరిస్థితి అయినా నిబ్బరంగా ఎదుర్కోగల మనోధైర్యం వున్న మనిషి నడక అది!

వరండా దగ్గ్ర పావురాలు గుంపుగా వున్నాయి. 14 సంవత్సరాల కుర్రాడు ఒకతను, వాటికి నూకలు చల్లుతున్నాడు.

(మిగతా 2వ పేజీలో)

నూతన వ్యక్తులని చూడగానే పావురాలన్నీ ఒక్క సారిగా చెదిరిపోయినటుగా రెక్కలు విదిలిస్తూ ఎగిరిపోయాయి, వరండా స్థంబాలమీద, పట్టిగోడమీద, పైకప్పుమీద, చెట్టుమీద చేరినాయి!

"పి.జి. ఎక్కడ?" కుర్రాడిని అడిగాడు.

"లోపలున్నారు?"

వరండాలోకి వెళ్ళి అక్కడున్న ఎద్ద తలుపు పక్కనవున్న కాలింగ్బెల్ నొక్కాడు.

రెండు నిముషాల తర్వాత తలుపులు తెరుచుకున్నాయి. మధ్యవయస్కుడైన ఒకతను వచ్చి తలుపు తోసాడు.

"పి.జి.ఎక్కడ?"

"లై బ్రరీలో వున్నారు?" అతను దారితీసాడు. ఇద్దరూ అతని వెంట వెళ్ళారు.

తను తలుపు తెరిచి ఇద్దరూ లోపలికి వెళ్ళగానే తలుపు దగ్గరికి చేరవేసి వెళ్ళిపోయాడు.

"గుడ్మార్నింగ్ బాలూ!" టేబిల్ వెనకవున్న బీరువా దగ్గర నుంచి విన్పించింది.

మిసెస్ సుందరానికి, ఎండలో నుంచి రావడంవల్ల మసక వెలుతురుగా వున్న ఆ గది చీకటిగా అన్పించింది. ఒక్క నిముషం కళ్ళకి ఏమీ కన్పించలేదు. తర్వాత మెల్లమెల్లగా ఆకారం స్పష్టంగా కన్పించింది.

# పెళ్ళి! పిల్లలు! జీవితం!!!-5

బైండ్ చేసిన పుస్తకాలు గోడలో బిగించిన బీరువా మీద ఆ చివరనుండి ఈ చివరవరకూ వున్నాయి. ఆ బీరువా దగ్గర పుస్తకం పట్టుకుని ఒకతను నిలబడి ఉన్నాడు. అతని చెంపలు బాగా నెరిసినాయి. జుట్టు, ఒకప్పటి అందమైన క్రాఫ్‌గా వుండేది. అవి ఆ ఛాయలతో వున్నా, ఇప్పుడు నుదురుమీద ఇరుపక్కలా పైకిపోయి, బాల్డ్ స్పష్టంగా కన్పిస్తోంది. వెడల్పాటి నుదురు, నూనె రాసినట్టుగా నిగనిగలాడుతూ మెరుస్తోంది. మంచి ఛాయ! ఒకప్పుడు చక్కటి వాడే కావచ్చు. ఇప్పుడు వయస్సు పైనబడటంతో, వార్ధక్య ఛాయలు కన్పిస్తున్నాయి.

'సర్. ఈమె మన ఎడ్వర్టయిజ్‌మెంట్‌కి జవాబు ఇచ్చి, మనం ఓకే చేస్తే వచ్చిన వ్యక్తి. మిసెస్ సుందరం." అంటూ చెప్పాడు.

మిసెస్ సుందరం నమస్కారం చేసింది. ఈతను విష్ చేసినట్టు చేయి నుదుటికి ఎత్తిదించాడు. కూర్చోమని ఆదేశించాడు.

మిసెస్ సుందరం కూర్చుంది.

"కూర్చో బాలూ!" ఆయన కూర్చుంటూ అన్నాడు. ఆయన కూర్చున్న తర్వాత బాలూ కూర్చున్నాడు.

"మిసెస్ సుందరం! మీరు ఈ వుద్యోగానికి ఎందుకు వచ్చినట్టు? మీరు కేవలం జీతంకోసం రాలేదు. ఎందుకంటే మేం ఇచ్చే జీతం చాలా తక్కువ కాబట్టి."

"అవును! నేను జీతంకోసం రాలేదు!" ఆ కంఠంలో స్పష్టత, సూటిదనం వున్నాయి.

(మిగతా 2వ పేజీలో)

"మరి దేనికోసం వచ్చానంటారు!"

ఆమె కాస్త ఆగి అంది, "ఒంటరితనం తప్పించుకోవటానికి!"

"ఒంటరితనమా! మీకు పెళ్ళి అయిందని, ముగ్గురు పిల్లలు అని అప్లికేషన్‌లో వ్రాసారు.

"అవును! నాకు ముగ్గురు పిల్లలున్నారు."

"వాళ్ళేం చేస్తున్నారు?"

"పెద్దమ్మాయి బెంగుళూర్‌లో వుంది."

"ఎంత వయసు?"

"ఇరవై రెండు."

"పెళ్ళి అయిందా? ఉద్యోగమా? చదువా?"

"పెళ్ళి అయింది. ఒక కొడుకు కూడా. యస్.యస్.సి. గోల్డ్ మెడలిస్ట్! వుద్యోగం చేస్తోంది కూడా?"

"ఆమెకీ... మీకూ పడదా?"

ఈ ప్రశ్న వినగానే, ఆమె ముఖంమీద చిరునవ్వు మెరిసింది.

"పడకపోవటమా! ఆ మాట నాకూ, నా పిల్లలకి ఎప్పుడూ తెలియదు."

"మిగతా ఇద్దరూ ఏం చేస్తున్నారు?"

"రెండో సంతానం అబ్బాయి. వాడి చదువు పూర్తి అయింది. నేవీలో పని చేస్తున్నాడు. సంవత్సరానికి పది నెలలు సముద్రంమీద, కార్గోషిప్స్‌మీద దేశదేశాలూ తిరుగుతూ వుంటాడు. మూడో సంతానం అమ్మాయి. ఆ అమ్మాయికీ పెళ్ళి అయింది. వయస్సు 19 సంవత్సరాలే. కానీ లవ్‌మేరేజ్. ఆ కుర్రాడు కావాలని చేసుకుంటానన్నాడు. తను బొంబాయిలో అత్తవారింట్లో వుంటోంది.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-6

ఆయన చేతిలో పుస్తకంవైపు చూసాడు. తర్వాత మళ్ళీ తలెత్తాడు.

"మీరు ఈ పిల్లల్లో ఎవరో ఒకరి దగ్గర వుండవచ్చుగా?"

"నా కిష్టం లేదు!"

"మీరు ఈ వయసులో ఒంటరిగా.."

"వుండటానికి నాకేం భయంలేదు!"

"మీ భర్తపోయి ఎన్నాళ్ళయింది?"

"19 సంవత్సరాలు."

ఆయన వులిక్కిపడ్డట్టు చూసాడు. పక్కన కూర్చున్న బాలూ కూడా తలతిప్పి చూడకుండా వుండలేకపోయాడు.

చిన్నప్పుడే భర్తపోయి, ముగ్గురు పిల్లల్ని పెంచి పెద్దచేసి, అయినా చెక్కు చెదరనట్టు మనిషి ఇలా తేటగా వుండటం చిత్రమే! దాదాపు 20 సంవత్సరాల ఒంటరి జీవితం పడే బాధ ఛాయలు ఆమెలో కన్పించటం లేదు.

"మీరు మీ పిల్లలకి దగ్గరగా, ఇటు బెంగుళూరులోనో, అటు బొంబాయిలోనో వుండవచ్చుగా! ఇక్కడ హైదరాబాద్‌లో వుండాలని ఎందుకు అనుకుంటున్నారు?"

"ఇక్కడ మాకు స్వంత ఇల్లుంది. నా పిల్లలు వాళ్ళకి వీలయినప్పుడు వస్తుంటారు. వాళ్ళకి ఈ ఇల్లు వుండాలని నా ధ్యేయం!"

(మిగతా 2వ పేజీలో)

"మీరు ఒక్కరూ వుంటానంటే, వాళ్ళేమీ అనరా!"

"ఊహు!"

"ఎందుకని?"

"వాళ్ళు అంత స్వార్థపరులా?"

"కాదు! నేను బాగా అర్థం అవటంవల్లనే నన్నేమీ అనరు! నా కిష్టమైన పని చేయటమే వాళ్ళకి ఇష్టం?

"ఐసీ!" ఆయన తల ఎడమవైపు వంచి ఆమెని పరిశీలనగా చూసాడు. ఆ కళ్ళు నిశితంగా వున్నాయి. 'మిసెస్ సుందరం, మీరు ఈ వుద్యోగం చేస్తే, మీ ఒంటరితనం తీర్తుందని ఎలా అనుకుంటున్నారు? మీరు మా ప్రకటనలో చదివారు కదా! మిష్టర్ భార్గవ్ 80 సంవత్సరాల వృద్ధుడు! అనారోగ్యవంతుడు! నిద్రరాని మనిషి! అమర్నిశలూ కనిపెట్టుకుని వుండాలి! ఆయనకి సేవలు చేయాలి! చాలా చాదస్థుడు! ఆయనకి ఎదురు చెప్పకూడదు! ఆదోరకం మనిషి!"

ఆయన ఒక్కొక్కటీ పెద్ద పాయింట్ చెబుతుంటే, బాలూ ముఖం తిప్పుకుని కిటికీలో నుంచి బైటకి చూడసాగాడు. అతని పెదవులమీద చిరునవ్వు దాక్కుంటోంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-7

మిసెస్ సుందరం అంది: అవన్నీ మీరు నాకు మళ్ళీ చెప్పనవసరం లేదు. ఎడిటర్‌గారు వుత్తరంలో స్పష్టంగా అన్నీ వ్రాసారు. నేను నా చేతనైనంత సహాయం చేయగలనని మీకు హామీ ఇస్తున్నాను. వృద్ధులని చూడటం, వారి చాదస్థాలతో వేగడం, వారు చిన్నపిల్లల్లా అలిగితే బ్రతిమిలాడటం నాకు అలవాటే. ఎందుకంటే..." ఆమె కళ్ళలో జ్ఞాపకాల దొంతర కదిలింది. పెదవుల సుమధురమైన చిరు నవ్వుతో విచ్చుకున్నాయి.

"మా తాతయ్య ఒకరుండేవారు! నేను ఆయన ముద్దుల మనుమరాలిని! ఎడిటర్‌గారు వ్రాసిన ఉత్తరం చదువుతుంటే, నాకు మా తాతయ్య గుర్తుకు వచ్చారుష మా అమ్మమ్మ కూడా ఉండేది. మహా గయ్యాళి! నోరు పెద్దది గాని, మనసు మరీ మెత్తన! అలాంటి పెద్దవాళ్ళతో సందడిగా వుంటుంది! అందుకే నేను ఈ ఉద్యోగానికి వచ్చాను.

మిస్టర్ భార్గవ వృద్ధుడు! నేను ఒంటరిదాన్ని! ఆయనకి అలనా, పాలనా చూసేవాళ్ళు కావాలి, నాకు సమయం గడిచేందుకు అలాంటి వ్యక్తి అవసరం, నేనూ, ఆయనా మంచ టర్మ్స్‌లో వుంటామనే నా నమ్మకం."

పి.జి. పేపర్‌వెయిట్ తిప్పుతూ ఆలోచిస్తూ వుండిపోయాడు.

తర్వాత తలెత్తి ఎడిటర్‌వైపు చూస్తూ "బాలూ! మనం ఈమెని తీసుకుందాం." అన్నాడు.

(మిగతా 2వ పేజీలో)

“ఓ.కె.సర్. అయితే నేకిక వెళ్తాను. విష్ యూ బెస్టాఫ్ లక్. ఇకనైనా మీ పుస్తకం నిరాటంకంగా నిశ్చింతగా ముగుస్తుందని ఆశిస్తున్నాను.” అతను లేచి కరచాలనం చేస్తూ అన్నాడు.

ఆయనకు కూడా లేచాడు. వాళ్ళిద్దరూ లేవటంతో ఆమె కూడా లేచింది.

“వస్తానమ్మా!” అన్నాడు బాలూ చేతులు జోడిస్తూ.

“అరే! బాలూ! వెళ్ళిపోతావేం? ఆమెకి భార్గవని పరిచయం చెయియ?”

ఆ తర్వాత కళ్ళల్లోకి, పెదవుల్లోకి నవ్వు వచ్చింది.

ఆమె వెళ్ళటానికి వెనక్కు తిరిగింది.

“మిసెస్ సుందరం” బాలూ పిలిచాడు.

మిసెస్ సుందరం వెనక్కి తిరిగింది. పి.జి.ని చూపిస్తూ, “ఈయనే మిస్టర్ భార్గవ! మీరు ఉద్యోగం చేయటానికి వచ్చింది ఈయన దగ్గరే.”

“వాట్!!” మిసెస్ సుందరం నిరుత్తరురాలు అయినట్టు చూసింది.

“సారీ మేడమ్! వీరి మొదటిపేరు భార్గవ. తర్వాత పేరు పార్థసారథి గాంధర్వం. అందరూ క్లుప్తంగా పి.జి. అంటారు. భార్గవ అని దగ్గరవాళ్ళు పిలుస్తారు. వీరు హిందూ మతం, సైన్స్’ అని ఒక గొప్ప పుస్తకం వ్రాస్తున్నారు. ఆ పుస్తకంమీద మాకు చాలా ఆశలున్నాయి. ఆ పుస్తకాలలో తలదూర్చితే వీరికి ఇక నిద్రాహారాల సంగతి గుర్తుండదు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-8

తన వ్రాత, చదువు మినహాయిస్తే మిగతా వాటన్నింటిలోనూ మరీ మతిమరుపు. ఈయనని కనిపెట్టి వుండేందుకు, ఒక బాధ్యతగల వ్యక్తి అవసరం అనిపించింది. నేనే వీరికి చెప్పి ఎడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చాను. వృద్ధుడు, రోగిష్టివాడు అంటే సాధారణంగా ఎవ్వరూ రారు. మేం అనుకున్నట్టే ఎవ్వరూ రాలేదు. మీరు కాక, ఇంకా నలుగురు వచ్చారు. కానీ వాళ్ళకి జీతం చాలదు అని వెళ్ళిపోయారు. మేం ఆశ వదులుకున్నాం. మీరు అప్లయి చేసారు. కానీ మాకు మీ విషయం కూడా అపనమ్మకమే అనిపించింది. థ్యాంక్ గాడ్.. అతను చెబ్తుంటే మిసెస్ సుందరం ఇంకా అలాగే చూస్తోంది. భార్గవ వృద్ధుడు కాదా! అసలు సహించలేకపోతోంది! ఆ విషయం ఎర్రబడిన ఆవిడ ముఖంలో ఎరుపెక్కిన ఆవిడ కళ్ళల్లో స్పష్టంగా కన్పిస్తోంది.

టేబిల్ మీద వున్న బ్యాగ్ విసురుగా తీసుకొంది. చేతులు జోడిస్తూ.. 'క్షమించాలి! అబద్ధం చెప్పటానికి ప్రతి మనిషికి స్వతంత్రం వుంది. లేదనను. అబ్బద్ధం చెప్పటానికి కారణ ఏదయినా కావచ్చు! కానీ అబద్ధాలు చెప్పేవాళ్ళని నేను ఒక్కక్షణం కూడా భరించలేను! అలాంటిది వుద్యోగమా! నా వల్లకాదు." అనేసి చివాల్న వెనక్కి తిరిగి వెళ్ళిపోతోంది. రూం దగ్గరకి వస్తుంటే, ఇంతలో తలుపు తెరుచుకొని ఇంతక్రితం తలుపు తీసిన వ్యక్తి వచ్చాడు. మిసెస్ సుందరం అతనికి దారి ఇవ్వటానికి పక్కకి తొలిగింది.

ఆ ప్రయత్నంలో ఆమె కళ్ళు గుమ్మంమీద గోడకి వున్న ఫొటోమీద అప్రయత్నంగా నిలిచాయి. అక్కడ ఒక పెద్ద ఫొటో వుంది. అందులో యువకుడు తెల్లటి బట్టలు వేసుకున్నాడు. చేతుల్లో ట్రోఫీ పట్టుకొని వున్నాడు! అతను నవ్వుతున్నాడు. ఆ నవ్వు చూస్తుంటే, అతనికిష్టమైన వాళ్ళెవరో ఎదురుగా నిలబడి వున్నట్టే వుంది. ఆ కళ్ళలో ఆనందం పరవశం వుంది. పెదవులమీద నవ్వుల చిలిపిదనం నాట్యం చేస్తోంది.

(మిగతా 2వ పేజీలో)

ఆ ఫోటో చూడగానే ఆమె ఆ గదిలో మిగతా వాటిన్నంటినీ మర్చిపోయింది. తను వెళ్ళిపోవాలన్న విషయం కూడా గుర్తుకురాలేదు. చప్పున వెనక్కి తిరిగి "ఈ ఫోటో ఇక్కడ ఎందుకుంది!" అంది.

బాలూ, నౌకరు ఈ ప్రశ్న వినగానే ముఖాలు చూసుకున్నారు. ఆమె వాళ్ళవైపు రెండడుగులు వేసి, ఆతురతగా "ఈ ఫోటోలో అతను ఎక్కడున్నాడో తెలుసా!" అంది.

వాళ్ళు అయోమయంగా చూసారు.

"అతను అసలు బ్రతికి వున్నాడా?" ఆమె ముఖంలో వుద్విగ్నత కన్పిస్తోంది.

బాలూ వులికిపాటుగా చూసాడు. నౌకరు నిటారుగా అయ్యాడు.

"ఈ ఫోటో ఇక్కడ ఎందుకందో చెప్పండి. మీకు ఇతను ఎలా తెలుసు. ఎందుకు అడుగుతున్నానంటే, అతను నాకు బాగా తెలుసు. నా చిన్నప4డు మా ఇంటి ఎదురుగా వుండేవాళ్ళు."

"మేడమ్! ఆ పొటోలో వ్యక్తి ఈయనే! భార్గవగారు!" బాలూ చెప్పేశాడు.

"ఏమిటి!" మిసెస్ సుందరం భార్గవవైపు తిరిగింది. ఆయన అయోమయంగా చూస్తున్నాడు.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-9

"మీరా! ఇదేమిటి? ఇంత మార్పు ఎలా వచ్చింది? వేరే వ్యక్తిలా వున్నారే!

"మీరు.." ఆయన సందేహంగా చూసాడు.

"మీకు ఆ ఫొటో తీసిన వ్యక్తి గుర్తుందా!" సంశయంగా అడిగింది.

"ఎందుకు లేదు! నేను విజయవాడలో చదువుకునేటప్పుడు మా పక్కింటి నర్సిమయ్యగారి అమ్మాయి నివేదిత అని వుండేది. మేం అందరం 'వేదా' అని పిలేచేవాళ్ళం." ఆయన అనుమానంగా ఆగిపోయాడు. చూపుడు వేలితో చూపిస్తూ "మీరు...?"

"అవును, ఆ నివేదితని నేనే!"

"ఏమిటి! ఆ రెండు జడలు పరికిణీ, ఓణీ... అసలు పోలికే కన్పించటం లేదు.. గుర్తు పట్టలేకపోయాను. సారీ..."

""నేను మాత్రం గుర్తుపట్టగలిగానా,"

"22 సంవత్సరాలు."

"కూర్చోండి, ఏమండీ అనటానికి ఏమిటోగా వుంది. నువ్వు అనటానికి రావటం లేదు."

నివేదిత కూర్చుంది.

"మనం ఇలా కలుసుకోవటం చిత్రంగా లేదూ!" అన్నాడతను.

(మిగతా 2వ పేజీలో)

"చాలా చిత్రంగా వుంది. నమ్మలేకపోతున్నాను."

బాలూ, నౌకరు అక్కడ నుంచి వెళ్ళిపోయారు. బాలూ గుమ్మందాటి తలుపు దగ్గర వేసేముందు వెనక్కి తిరిగి చూసాడు.

టేబిల్ దగ్గర ఒకరి కెదురుగా కరు గడ్డం దగ్గర చేతులు పెట్టుకొని కూర్చుని ఒకరిని మరొకరు చూస్తున్న ఆ ఇద్దరూ అసలు ఈ లోకంలో లేరు. ఇద్దరూ మాటా, పలుకూ మర్చిపోయినట్లు చిత్తరువుల్లా వున్నారు.

బాలూ తలుపు వేసి వెళ్ళిపోయాడు.

నివేదిత, భార్గవ టాంక్‌బండ్ ఒడ్డువెంట నడుస్తున్నారు. నివేదిత భుజాల చుట్టూ షాల్ కప్పుకుంది. భార్గవ మెడలో మఫ్లర్ వేసుకున్నాడు. సాయంత్రం అయింది. ఆరు గంటలు కాకముందే సూర్యుడు కృంగిపోయి చీకటి ఛాయలు ముసురుకుంటున్నాయి. దూరంగా ఎర్రటి వెల్తురు. ఆ వెలుగులో రకరకాల నీడలని సంతరించుకుంటున్న టాంక్‌బండ్ జలరాశి.

నివేదిత నడవటం ఆపి, కమ్మీ పట్టుకుని నిలబడింది.

"ఈ దృశ్యం శాంతికి ఎంతో ఇష్టం!" అంది.

భార్గవ వచ్చి ఆమె పక్కన నిలబడ్డాడు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-10

"మీ పిల్లల్లో శాంతి మీ ఫేవరేట్ అనుకుంటాను." అన్నాడు.

"ఎందుకు అలా అంటున్నారు!"

"మీ మాటల్లో శాంతి పేరు తరచుగా వినిపిస్తుంది. మధ్యాహ్నం మనం భోజనం చేస్తుండగా కూడా, బీట్‌రూట్ కూర శాంతి బాగా చేస్తుందన్నావు. మనం వస్తుంటే సిల్కు ఆకుపచ్చరంగు చీర కట్టుకున్న అమ్మాయిని చూసి ఈ రంగు శాంతికి చాలా బాగా సూట్ అవుతుందని అన్నావు."

నివేదిత చిరునవ్వుతో తల వూపింది. "అవును సుమా! అన్నాను. మీకు బోర్ కొట్టోందా."

అతను వెంటనే లేదన్నట్టు తలూపలేదు.

"ఏం? బోర్ కొడ్తోందా?" మళ్ళీ అడిగింది.

"ఉహు!"

"మరి?"

"బాధగా వుంది!"

నివేదిత అతనివైపు తల తిప్పింది. "బాధగా వుందా! ఎందుకు?" ఆ కళ్ళలో ఆశ్చర్యం తొంగిచూస్తోంది.

అతను టాంక్‌బండ్‌ని నీళ్ళవైపు చూస్తూ చూస్తుంటే, నాకేమిటో... గత జీవితం నేను గడిపినదంతా ఒట్టి డొల్ల! ఇందులో ఏం లేదు అనిపిస్తోంది."

నివేదిత కుడిచెయ్యి గుండెలమీద ఆనించుకుంది.

(మిగతా 2వ పేజీలో)

ANDHRAVILAS

"బాప్‌రే! నువ్వు పొందిన పేరు, వొచ్చిన అవార్డ్స్, తిరిగిన దేశాలు వ్రాసిన పుస్తకాలు, డాక్టర్ భార్గవ అంటే ఎంత పేరో, ఈ నాలుగు రోజుల్లోనే పోస్ట్ స్టార్ట్ అవుట్ చేస్తుంటేనే నాకు తెలిసింది. జామచెట్టుమీద నాకు కాయ అందనీయలేదు, నేను తోస్తే వేలు నెప్పిపుట్టి ఏడ్చి వాళ్ళమ్మ చేత చివాట్లుతిన్న అబ్బాయేనా అన్పిస్తుంది. మీ వాళ్ళందరూ నిన్ను బాబీ అని పిల్చేవాళ్ళు. నీ ఫ్రెండ్స్ మూర్తి అనే వాళ్ళు. ఈ భార్గవ పేరు నాకు గుర్తులేదు."

"నా పూర్తిపేరు ఆదిత్య శంకర భార్గవమూర్తి. ఒకటి నామనక్షత్రం, రెండోది మా తాతయ్య పేరు, మూడోది మా మామయ్య పేరు. బాబీ మా అమ్మానాన్నల ముద్దుపేరు. ఫ్రెండ్స్ అంతా మూర్తి అనేవాళ్ళు."

"అబ్బా! ఒక మనిషికి ఇన్ని పేర్లా!"

"పేర్ల కేం! ఎన్నయినా పెట్టుకోవచ్చు. వాటిల్లో ఏ ఒక్కటి పిలుచుకోవాలన్నా చాలా కష్టం."

నివేదిత అతనివైపు తిరిగి అంది. "అవునూ, నువ్వు పెళ్ళి ఎందుకు చేసుకోలేదు."

"టైమ్ లేకపోయింది. నా ధ్యాస నిరంతరం చదువుమీదనే వుండేది. అమ్మపోయింది. నాన్న వేరే పెళ్ళి చేసుకున్నారు. నేను చదువుకి లండన్ వెళ్ళిపోయాను. అయిం తర్వాత ఇండియా వచ్చాను. ఉద్యోగంలో జాయినయా. ప్రొఫెసర్‌ని, మళ్ళీ చదువు, మళ్ళీ పుస్తకాలు మళ్ళీ రీసెర్చి!

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-11

ఎప్పటికప్పుడు ఏదో ఒక పని చేయాల్సింది ఎదురుగా వుండేది. నా దృష్టి ఏకాగ్రత అంతా దానిమీదనే లగ్నం అయివుండేది. గత 20 సంవత్సరాలుగా నాకు పుస్తకాలు చదవటం, వ్రాయటం, వీటి మధ్య వృష్టపక్షిలా తలదూర్చి గడిపేసాను."

"నీకు ఇష్టమైన వాళ్ళెవరూ పరిచయమే కాలేదా?"

"ఒకళిద్దరు అయ్యారు. ఒకమ్మాయి పెళ్ళివరకూ వచ్చింది, సడన్‌గా ఆమె మనసు మార్చుకుంది. వేరే అతన్ని పెళ్ళి చేసుకుంది. నీకూ, నాకూ కుదరదు అని అర్థం చేసుకున్నాను అని ఉత్తరం వ్రాసింది. ఆ ఉత్తరం నా మనసుని చాలా గాయపరిచింది. కానీ తమాయించుకున్నాను. పెళ్ళికాకముందే కుదరదని తెలుసుకొంది. తెలివిగల పిల్ల! అది నా అదృష్టం కూడా. ఆమె పెళ్ళికి వెళ్ళి బహుమతి ఇచ్చి అభినందించి వచ్చాను.

తర్వాత నా క్లాస్‌మేట్ భావన అని ఒక అమ్మాయి లెక్చరర్‌గా చేస్తోంది. ఇద్దరం కలిసి కొన్నాళ్ళు తిరిగాం." బాగానే వుంది. నేను ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకోవటానికి వాళ్ళ అమ్మానాన్నలని వెళ్ళి అడిగాను. వాళ్ళు మా అమ్మాయిష్టం అన్నారు. భావనని అడిగాను. భావన ఎందుకోగాని, నా మాటే వినలేదు. ఒకటే మండిపడ్తున్నట్టు చూసింది. అసలు నేను వెళ్ళగానే చిటపటలాడిపోయింది. నౌకరుమీద పెద్దగా అరవసాగింది. నేను వచ్చిన సంగతి చెప్పాను.

(మిగతా 2వ పేజీలో)

ఎందుకంటే ఆ రోజే నేను చెప్పాలి. మళ్ళీ మర్నాడు కలకత్తా వెళ్ళాలి. నా మాట సాంతం వినకుండానే, భావన గుమ్మంవైపు వేలు చూపిస్తూ 'గెటవుట్' అంది. నేను దిమ్మెరపోయాను. కానీ అవమానంగా ఫీలయ్యాను.

'భావనా ఏమైంది' అన్నాను. ఆమె అనవసరంగా ఎందుకు నన్ను అవమానిస్తోందో తెలుసుకోవాలి కదా!

“ఇన్నాళ్ళూ నువ్వు నన్ను అర్థం చేసుకున్నావని అనుకొన్నాను. పెద్దచదువులు చదివావు! ఫారిన్ వెళ్ళావు. పెద్ద ఉద్యోగం వెలగబెడ్తున్నావు. నా మనసు అర్థం చేసుకొన్నావని అనుకొన్నాను. నా గురించి నీకు కాస్తయినా తెలియదని నాకు ఇప్పుడే అర్థం అయింది.”

“నేను అంత కానిపనేం చేసాను!” అన్నాను.

“ఏం చేసావా! యూ బ్రూట్! నేను కనీసం ఒక చీర కొనటంలోనైనా మా అమ్మా, నాన్నల సలహా అడగనే! నా కిష్టవచ్చింది కొనుక్కుంటాను. అలాంటిది పెళ్లి విషయంలో నన్ను అడగకుండా, మా వాళ్ళని అడుగుతావా! ఇదేనా నువ్వు నన్ను అర్థం చేసుకొంది.”

నేను దిమ్మెరపోయాను. 'భావనా! కానీ, వాళ్ళెవరో కాదు! నీ తలితండ్రులు..'

“అయితే మాత్రం! నీకు దగ్గరయింది నేను! వాళ్ళు కాదు! నువ్వు నన్ను అడిగి, అప్పుడు మనిద్దరం వెళ్ళి వాళ్ళతో పెళ్ళి చేసుకుంటామని చెప్పాలి. పెళ్ళి అంటే అలా జరగాలి. కనీసం, నా విషయంలో అలా నేననుకుంటున్నాను! నువ్వు నేను అనుకొన్న మనిషివి కావు. వెళ్ళు. నాకూ నీకూ కుదరదు..” అంది.

నా కేమిటో కోపం వచ్చింది. నేను కానిపని ఏం చేయలేదు. భావన నన్నెప్పుడూ కూర్చోపెట్టి "ఈ విషయాలు నాకు నచ్చవు, నువ్వు వీటిలో జాగ్రత్తగా వుండాలి" అని ఒక లిస్ట్ వ్రాసి ఇవ్వలేదు.

నా వల్ల పొరపాటు జరిగి వుండవచ్చు. కానీ భావన క్షమించివుంటే నేను సంతోషించేవాడిని. జీవితంలో మరెప్పుడూ అలాంటి పొరపాటు చేసి, ఆమె మనసు బాధపెట్టకుండా వుండేందుకు జాగ్రత్త పడేవాడిని! నేను చాలా పొరపాట్లు చేస్తాను! అది నా బలహీనత! నా మనసు ఎప్పుడూ పుస్తకాల మధ్యలో వుంటుంది. అంతమాత్రాన నన్ను ఎవ్వరూ చెడ్డవాడిని అనే అవసరం లేదు. నేను వెళ్ళిపోయాను. ఇంటికి వెళ్ళిన తర్వాత చాలా మధనపడ్డాను. పోనీ నా వల్ల పొరపాటు అయింది కదా, ఆమె మనసు నేనే బాధపెట్టాను కదా అని, నా తప్పుకి నేనే బాధపడుతూ ఫోన్ చేసి క్షమార్పణ చెప్పాను. ఆమె వినలేదు. ఫోన్ ఠపీమని పెట్టేసింది. అది నాకింకా బాధ కలిగించింది. నేను ఇంక మళ్ళీ ఆమెని కలవాలని ప్రయత్నం చేయలేదు. కొద్దిరోజులు ఆడితే ఆమె కోపం తగ్గుతుంది అని వేచి చూస్తున్నాను.

నెలరోజులు తిరగకుండానే భావన పెళ్ళి వేరే ప్రొఫెసర్ మూర్తితో అయిపోయింది.

(మిగతా 2వ పేజీలో)

నేను నిలువునా నీరయాను! ఆమె నేను పెళ్ళి చేసుకోవాలని అనుకొన్నాం. మాకు తెలిసినవాళ్ళకి కూడా మా విషయం తెలుసు. ఆ మూర్తికి కూడా తెలుసు. వాళ్ళిద్దరూ గభాల్న ఎలా పెళ్ళి చేసుకున్నారు అనిపించింది. అందరూ నన్ను ఒక వెధవ అన్నట్టు చూసారు. పుస్తకాల్లో తలదూర్చి బైట ప్రపంచం గురించి మర్చిపోయాను. అదీ మంచిదే అయింది.

"హిందూ మతం, మామూలు మనిషి' అన్న విషయంలో నేను వ్రాసిన పేపర్‌కి అపూర్వమైన ఆదరణ లభించింది. కంచి స్వాములవారు నన్ను పిలిపించి వారంరోజులు ఆశ్రమంలో వుండమన్నారు! ఆ వ్యాసం జర్మనీ, రష్యన్ భాషల్లోకి కూడా అనువదించారు. దానికి మళ్ళీ అవార్డ్స్! మళ్ళీ జీవితంలో పరుగు! ఒక సంవత్సరం తర్వాత మళ్ళీ స్థిమితం ఏర్పడింది. ఇక మాత్రం, నేను జీవితంలో పెళ్ళి అనేది తల పెట్టకూడదని అనుకొన్నాను!" అసలే తగ్గుస్థాయిలో గంభీరంగా వుండే అతని కంఠం ఇంకా, ఇంకా తగ్గుస్థాయిలోకి దిగిపోయింది.

నివేదిత చేయి అతని చేతిమీద అనింది.

"బాబీ! నువ్వు మాలాంటి మామూలు మనిషివి కావు. నీవల్ల ఈ సంఘానికి ఒక గొప్ప ఉపయోగం వుంది. అందుకే నీకు మామూల జీవితం దొరకలేదేమో!" అంది.

"నేను కూడా అలాగే అనుకుంటాను" అన్నాడతను.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-13

"చీకటిపడింది వెళ్తాను" అంది నివేదిత.

'పద' అన్నాడతను.

భార్గవ కారులో దింపి వెళ్ళిపోయాడు! నివేదిత తాళం తీసుకుని లోపలికివచ్చి లైటు వేసింది. ఎదురుగా మంచం పక్కన ముగ్గురు పిల్లల ఫోటోలు వున్నాయి. నివేదిత కళ్ళు ఒక్కక్షణం ఆ ఫోటోలవైపు తదేకంగా చూసింది. పెద్దపిల్ల ప్రశాంతిలో తండ్రి పోలిక. కొడుకు ఆనంద్‌లో తన పోలికలు బాగా వున్నాయి. ఆఖరిపిల్ల శాంతిలో తనవి, భర్తవి కలసిన పోలికలు? వాళ్ళ ముగ్గురినీ చూస్తుంటే మనసు ఎంత ఆనందంగా వుంటుంది! ఈ ప్రపంచంలో తనకి అపారమైన ధనరాసులు, అమోఘమైన కీర్తిప్రతిష్టలు వున్నంత ఆనందంగా, తృప్తిగా, గర్వంగా అన్పిస్తుంది.

నివేదిత ముఖంమీద మనోహరమైన చిరునవ్వు! కళ్ళలో ఆనంద కాంతులు!

మంచం దగ్గరకి తాళంచెవులు పెట్టటానికి వచ్చింది. అక్కడ ఒక కవరు కన్పించింది. వెంటనే అది తీసుకొని చూసింది.

బెంగుళూరు నుంచి ప్రశాంతి వ్రాసింది. మంచంమీద కూర్చుని శ్రద్ధగా ఆ క్షణంలో ఆ ఉత్తరం ఒకటే ఈ ప్రపంచంలో అతి ముఖ్యమైన విషయం అన్నంత ఏకాగ్రతగా చదవసాగింది.

(మిగతా 2వ పేజీలో)

అందులో ఇలావుంది.

"డియర్ మమ్మీ!

నేను కులాసాగా వున్నాను. నువ్వు కులాసాగానే వున్నావని తలుస్తాను! సందీప్‌కి జ్వరం తగ్గింది. నువ్వు చెపిపనట్టే భోజనంలో మార్పు చేసాను. మందులు ఎక్కువ వాడటం లేదు. నిన్నటి నుంచీ అన్నం బాగానే తింటున్నాడు! క్షణం కాళ్ళూ, చేతులూ వూరుకోవు కదా! ఒకటే అల్లరి! కాస్త చూకపోయానంటే వీధిలోకి పరుగెత్తేస్తాడు! మమ్మీ! క మంచి శుభవార్త! ఆయనకి త్వరలో ప్రమోషన్ రాబోతోంది! వచ్చిన తర్వాత నీకు తెలియచేద్దామని అన్నారు.

కానీ నేనే వుండబట్టలేక వ్రాస్తున్నాను! మమ్మీ నీకు గుర్తుందా చిన్నప్పుడు కూడా ఇంతే! స్కూలులో ఏదయినా జరిగితే ఇంటికి రాగానే నీకు చెప్పిన తర్వాతగానీ టిఫిన్ తినేదాన్ని కాదు! సందీప్ ఎప్పుడూ నన్ను 'న్యూస్ రిపోర్టర్‌గా' బాగా పనికివస్తాను అని ఏడిపించేవాడు. ఈయనకి కూడా చెప్పాడుగా! ఈయన నాకు ఈ పేరే పెట్టేశారు. నేను, సందీప్, ఈయనా కులాసాగా వున్నాం!

నిన్న ఇంట్లో రసగుల్లా చేసాను. చాలా బాగా కుదిరింది! మేం కూర్చుని తింటుంటే, హఠాత్తుగా నాకు కళ్ళవెంట బొటబొటా నీళ్ళు వచ్చేసినాయి. ఆయన భయంగా "ఏమిటేమిటి? ఏమైంది? ఏమైనా బ్యాడ్‌న్యూస్ వుందా" అన్నారు.

"కాదు, నాకు మమ్మీ గుర్తుకు వచ్చింది. నా దగ్గరవుంటే తను కూడా తినేది కదా!" అన్నాను.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-14

‘ఓస్ అదా! అవునవును! మీ మమ్మీ వుంటే బాగుండేది. మొన్న నువ్వూ-నేను పోట్లాడుకొని, కొట్టుకొన్నావే అపుడు ఆవిడ ఉంటే ఎలా వుండేది!” అన్నాడు.

నాకు నిజమే అన్పించింది.

పోట్లాట అంటే భయపడకు మమ్మీ! దాని గురించి మళ్ళీ ఏదో ఆలోచించేవు సుమా!” ఆయన ఆదివారం ఇంట్లో వుంటానని, ఎక్కడికీ వెళ్ళనని, నన్ను జూకి తీసుకెళ్తానని అంటారు. ప్రొద్దుట భోజనంచేసి వెళ్ళి ఇక రాత్రి 9 గంటలవరకూ రాలేదు! నాకు ఒళ్ళు మండిపోయింది! బాగా దెబ్బలాడాను. “మీకు ఇక భార్యా పిల్లలు ఎందుకు? స్నేహితులతోనే కాపరం వుండండి” అన్నాను. నా సంగతి నీకు తెలుసుగా. కోపం తాటాకు మంటలా బుస్సున వస్తుంది. మళీ అంతలోనే తగ్గిపోతుంది. ఆయన నన్ను బ్రతిమిలాడారు. తనే అన్నం కలిపి తినిపించారు. నా కోపం పోయింది. మర్నాడు శెలవుపెట్టి జూకి తీసుకెళ్ళారు.

మమ్మీ! ఓసారి నేను ఇలా నా కటుంబంలో ఆనందంగా గడుపుతుంటే, నాకు నేనే చాలా స్వార్థపరురాలిల, దోషిగా అన్పిస్తాను! నేనిక్కడ ఎంతో సంతోషంగా వున్నాను. అక్కడ అమ్మ ఒకత్తె! ఎలా వుందో ఏమిటో అన్పిస్తుంది.

(మిగతా 2వ పేజీలో)

నాకు ఏడుపు వచ్చేస్తుంది! ఈయన కూడా అంటున్నారు. "మనం హైదరాబాద్‌లో ఏదయినా ఉద్యోగం చూసుకొని ఆవిడ దగ్గరగా వుంటే బాగుంటుంది" అని. ఇది అయనకి కలిగిన అభిప్రాయం. అమ్మా, ఆయనకి కూడా నువ్వంటే ఎంత ఇష్టమో తెలుసా! అందరి తల్లులూ మీ అమ్మలా వుంటే, ఈ లోకంలో పిల్లలకి, తల్లిదండ్రులకి మధ్య పోట్లాటలు అనేవే రావు అంటారు.

సంక్రాంతి పండగ వస్తోందిగా. ఒక్కవారం రోజులు నా దగ్గర వచ్చి వుండమ్మా! నా చేతులతో నీకు అన్నం వండిపెట్టాలని ఎంతగానో అన్పిస్తోంది! చిన్నప్పటి నుంచీ మా కోసం నువ్వు ఎంత కష్టపడ్డావే! ఇప్పుడైనా సుఖంగా వుండమ్మా! తమ్ముడు ఎలాగో దూరంగా వున్నాడు! నువ్వు నా దగ్గర, చెల్లెలి దగ్గరా చెరి అర్నెల్లూ వుండమ్మా! నా ఈ మాట నవ్వుకాస్త విను! అడుగో! సందీప్ కాగితాలు లాగేస్తున్నాడు! వద్దని దూరంగా తోసి రాకాసిలా ఏడుస్తున్నాడు! చిన్నప్పుడు నేను ఇలా ఏడ్చేదాన్నా అమ్మా! ఇక వుంటాను.

దానికి ఫ్యాషన్స్ పిచ్చిగా! వాళ్ళ ఆయనకి కూడా ఇష్టమేనట. అందుకని ఒక బ్యూటీ సెలూన్ పెట్టుకొంటారట! అత్తగారు ఏమంటుందో అని భయంగా వుందిట. నేను వెళ్ళి చూస్తానుగా వాళ్ళ ప్రపంచం వేరు. మన శాంతికి ఆ వాతావరణానికి సరి పోయింది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-15

చిన్నప్పటి నుంచీ దానికి జడలు రకరకాలుగా వేసుకోవటం, రకరకాలుగా అలంకరించుకోవడం అలవాటుగా, దాని మనః ప్రవృత్తికి సరిపోయింది. దాని అదృష్టం అతను మంచివాడు. ఇదే అతన్ని ఒకటే ఏడిపిస్తూ వుంటుంది ఆనంద్ నిన్న వాళ్ళ బావగారికి ఒక తెలిసిన వ్యక్తుంటే వాచీ పంపాడు, చాలా బాగుంది. అమ్మా! మేమంతా ఆనందంగా వునానం నువ్వు కూడా ఆనందంగా వుండాలి! అప్పుడే మాకు పూర్తి సంతోషం! నువ్వు హైదరాబాద్‌లో అలా ఒకదానివీ వుంటుంటే మాకేం సంతోషం లేదు.

నవ్వు ఇకడకు వచ్చి వుండకపోతే, మేమే అక్కడికి వచ్చేస్తాం. నువ్వు నీ నిర్ణయం ఏమిటో ఆలోచించుకుని వ్రాయి. సందీప్ ముద్దులు, ఆయన నమస్కారాలూ అందచేస్తున్నాను. మమీ నువ్వు మాకోసం ఎంత కష్టపడ్డావో నాకు తెలుసు. నీకోసం మేము ఏం చేయలేకపోతున్నామే అని నాకు చాలా బాధవుంది. ఉత్తరం వ్రాయి మమ్మీ! ఇట్లు నీ ప్రశాంతి.

ఉత్తరం చదవటం పూర్తిచేసేసరికి నివేదిత కనుకొలకుల్లో నీళ్ళు నిలిచాయి. ఆ ఉత్తరం ఎంత మధురంగా వుంది. కన్నడబిడ్డ తల్లి సుఖం క్షేమం కాంక్షిస్తూ వ్రాసిన ఉత్తరంకంటే మధురమైన ఏ తల్లి జీవితంలోనైనా ఇంకే ముంటుంది.

నివేదిత ఉత్తరం అక్కడపెట్టి, కాళ్ళూ చేతులూ కడుక్కుని వచ్చి కూతురికి జవాబు వ్రాసింది.

(మిగతా 2వ పేజీలో)

"ప్రియమైన ప్రశాంతికి,

అమ్మ ఆశీస్సులు. నువ్వు వ్రాసిన ఉత్తరం అందింది. సంగతులు తెలిసినాయి. అల్లుడు రవికి త్వరలో ప్రమోషన్ వస్తున్నందుకు చాలా సంతోషంగా వుంది. సందీప్ ఆరోగ్యం జాగ్రత్త పిల్లలు చిరుమొలకలు లాంటివాళ్ళు. ఆ వయసులో తల్లి అండదండలు వాళ్ళకి ఎంతయినా అవసరం.

ప్రశాంతీ! నువ్వు నా గురించి చాలా ఆలోచనలు చేస్తున్నావు. నేను ఒంటరిగా వుంటున్నానని, నువ్వు బాధపడ్తున్నావు. ఈ ఒంటరితనం నన్ను బాధించడం లేదు. పైనుంచి ఆనందం కలగచేస్తుంది. నా మనసులో ఒంటరితనమే లేదు. మీరు ముగ్గురూ నా దగ్గరే వునానరు, నేను మీతోనే వున్నాను.

ఈ బలమే నేను ఎక్కడున్నా ఒకటేనన్న భావన కలిగిస్తోంది. రవి చెప్పింది నిజమే. మీరిద్దరూ కొట్లాడుకుంటే నేను చూడలేను. అవి మీ వ్యక్తిగత విషయాలు. మీరు ఆ సమయంలో దెబ్బలాడుకున్నా వెంటనే రాజీపడిపోతారు. నేను అక్కడ వుంటే కలగజేసుకోక తప్పదు.

అందుకే ఎవరికైనా పెళ్ళి అవగాన, ఎవరి సంసారం వాళ్ళకి వుండాలి. అందులో పరుల జోలి వుండకూడదు. చివరికి వారి తల్లిదండ్రులైన సరే. ఇంకోరు ఎవరైనా ఇంట్లో వుంటే, మనిషికి తన పంతమే నెగ్గాలి అనే పట్టుదల వస్తుంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-16

ప్రశాంతీ! నువ్వు, రవి, సందీప్ ఆనందంగా వున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఏ తల్లికైనా, కన్న పిల్లల సుఖంకంటే మించిన ఆనందం ఇంకేం వుంటుంది. నీ సంసారపు సరదాలు, ఆనందాలు, కష్టనిష్ఠూరాలు, నువ్వు చెబుతుంటే వినటంలోనే నాకు ఎక్కువ సంతోసం కలుగుతుంది. నేను ఒంటరితనంతో బాధపడటం లేదు. దయయుంచి నువ్వు ఇది బాగా అర్థంచేసుకో! నా ఆరోగ్యం బాగుంది. కాలక్షేపానికి కూడా లోటులేదు. నా స్నేహితురాలు విమల నాతోనే కలిసివుంటోంది. నా ఆరోగ్యం బాగాలేక, నేను నాకుగా ఏమీ చేసుకోలేనప్పుడు, తప్పకుండా మీ దగ్గరకి వస్తాను!

నాకు మీరున్నారు. కాస్త కబురు తెలిస్తే రెక్కలు కట్టుకు వచ్చి వాల్తారు. నేను ఒంటరిదాన్ని కాను అనే ఈ ధైర్యమే నాకు ఎంతో బలం ఇస్తోంది. నీ దగ్గర వుండటానికి నాకేం అభ్యంతరం లేదు. నే నీ జీవితంలో ప్రతివ్యక్తీ ఎదుటివారతో సంబంధబాంధవ్యాలు బాగుండాలి అంటే, కొన్ని నియమాలు పాటించాలి అని నా నమ్మకం. వాళ్ళు చివరకి కన్నపిల్లలు అయినా సరే.

(మిగతా 2వ పేజీలో)

నేను నీ దగ్గర ఉంటానే అనుకో. నా కోసం ఏ విమలో వస్తుంది. ఆవిడ వాగుడుకాయ. వస్తే నన్ను వదిలి ఒక పట్టాన పోదు. ఇది మీకు ఇబ్బంది తలిగించవచ్చు. నువ్వేమీ అనుకోక పోయినా, రవి పెద్దవాళ్ళు పోనీలే అని సరిపెట్టుకున్నా, నాకే మనసులో మీకు ఏదయినా ఇబ్బంది కలిగిస్తున్నానేమో అని బాధ పీకుతూ వుంటుంది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

ఇలాంటివి అనేకం వుండవచ్చు.

నేను నారీ సేవాసమితిలో చేస్తున్న ఉద్యోగం పోయింది. ప్రెసిడెంట్‌గారి రికమెండేషన్‌తో ఆ వుద్యోగం ఇంకెవరికో కట్టపెట్టాల్సి వచ్చిందట! నన్ను తీసేసారు. వారం రోజులు ఇంట్లోనే వున్నాను. ఏమీ తోచలేదు. నాకు బుద్ధి తెలిసినప్పటి నుంచీ, ముగ్గురి పిల్లల సందడితో, కిటకిటలాడ్తుంటే నా జీవితం స్తబ్ధుగా కూర్చోవాలంటే చేతకావటం లేదు.

పత్రికలో ఎడ్వర్టయిజ్‌మెంట్ పడింది. వృద్ధుడు, అనారోగ్యవంతుడు అయిన ఒక వ్యక్తికి ఆలనా, పాలనా చూడటానికి ఒక మనిషి అవసరం అని. నేను అప్లై చేశాను. ఆ ఉద్యోగం నాకు వచ్చింది! వెళ్ళాను! ప్రశాంతీ! నా జీవితంలో ఎన్నడూ పొందని ఆశ్చర్యం పొందాను! ఆ వ్యక్తి ఎవరో తెలుసా? అతను వృద్ధుడూ కాదు, అనారోగ్యపు మనిషి కాదు. భార్గవ అని నా చిన్నప్పుడు నను ఎరుగున్న వ్యక్తి.

మా పరిచయం కొద్దిపాటే అయినా ఆ జరిగిన సంఘటనల వల్ల మేం ఇద్దరం ఒకరికి ఒకరు బాగా గుర్తున్నాం. చిన్నప్పుడు తాతయ్యగారి వూళ్ళో మా ఇంటి కెదురుగానే వాళ్ళుండేవారు.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-17

అతను శెలవలకి వచ్చాడు. కలిసి ఆడుకునేవాళ్లం, ఒకసారి నేను స్థంభాన్ని ఆనుకొని, చెరుకుగడ తింటుంటే, వెనక నుంచి వచ్చి నా జడ ఆ స్థంభానికి ముడివేసి పారిపోయాడు. నేను వాళ్లమ్మకి చెప్పి కొట్టించాను అనుకో! వాళ్ల తాతగార్కి అసలే చాలా కోపం. ఆ రోజంతా ఆడపిల్లని ఏడిపించినందుకు శాస్తిగా ఎర్రటి ఎండలో నిలబెట్టి పనిష్మెంట్ ఇచ్చాడు.

అతను ఎండలో చెమటలు కారుతూ నిలబడితే, నేను కిటికీలో నుంచి చూసి, వెక్కిరించి ఆగా అయిందిలే అని చప్పట్లు కొట్టాను. అతను ఒళ్ళుమండి, క్రిందనున్న రాయితీసి కోపమని విసిరాడు. అది వచ్చి నా కన్నుకి తగిలింది. ఆ కోపం బాగా పెట్టుకుని, ఒకసారి అతను మంచి బట్టలు వేసుకుని వెళ్తుంటే ఇంక్ పోశాను. ఇంకోసారి జామ చెట్టుమీద వుఫాను. చివరికి పెద్దవాళ్ళు కల్పించుకుని మా ఇద్దరికీ రాజీ కుదిర్చారు. ఇక స్నేహితులం అయ్యాం. వాళ్ళింట్లో ఒక కెమెరా వుండేది. అతను నాకు ఫోటోలు తీయటం నేర్పేవాడు. దార్లో ఆవుని, వీధిన వెళ్లే కూరలయ్యే మనిషిని ఇలా తీసేవాళ్ళం.

ఒకసారి అతన్ని తీశాను. ఆ ఫోటో చాలా బాగా వచ్చింది. అది గురుదక్షిణగా ఇచ్చాను. అతను వాళ్ళవూరు వెళ్ళిపోయాడు. తర్వాత ఆ వేసవిలోనే నా పెళ్ళి అయిపోయింది. తర్వాత మేం ఇద్దరం ఒకరిని ఒకరు చూడలేదు. న్ని హఠాత్తుగా ఇలా కలుసుకున్నాం. అతను వృద్ధుడు కాదు. అనారోగ్యవంతుడూ కాదు. అతను ఒక పుస్తకం వ్రాస్తున్నాడు. అతని ఆలనా, పాలనా చూడాలి.

(మిగతా 2వ పేజీలో)

EENADU.NET

వుత్తరాలు టైప్‌చేసి పెట్టాలి. పనిమనిషిని పెట్టుకుంటే ఒక సారి ఒకావిడ అతను లేని సమయంలో డబ్బు, దస్కం ఎత్తుకొని పారిపోయింది! ఇంకోసారి ఇంకో అతను భార్గవ లేనపుడు ఇంటికి అమ్మాయిని తీసుకువచ్చి అతని పక్కమీదనే శృంగారం వెలగబెట్టేవాడట. పనివాళ్ళతో విసిగిపోయిన వాళ్ళు నిజాయితీగా, సేవాపరంగా, బాధ్యతగా ప్రవర్తించే వ్యక్తికోసం ఆ విధంగా అడ్వర్టయిజ్ చేసారు. భార్గవని చూస్తే గమ్మత్తుగా అనిపించింది.

అపుడు అతని జుట్టు ఎంత వత్తుగా వుండేదని! ఆ క్రాఫ్ దొరకపుచ్చుకొని ఒకటే గుంజటం నాకు బాగా గుర్తుంది. ఇప్పుడు బాల్డ్‌హెడ్! చిత్రం ఏమిటంటే మా ఇద్దరికీ ఆ జ్ఞాపకాలు చెప్పుకుని నవ్వుకుంటుంటే తమాషాగా వుంది. ఎంతో ఉత్సాహం వస్తున్నట్లుగా అనిపించింది. అప్పుడు అతన్ని తిట్టినా, కొట్టించినందుకు గాను, ఇప్పుడు అతని పనిలో సాయపడి ఆ పని పూర్తి అయ్యేలా సహకరిస్తానని అన్నాను. ప్రశాంతి, అతనికి మీ గురించి చెప్పాను. మిమ్మల్ని చూడాలని వుంది. అన్నాడు.

ఉదయం 9-30కి భోజనం చేయగానే ఆఫీసుకి వెళ్ళాను. అతని ఉత్తరాలు సార్ట్‌చేస్తాను. ముఖ్యమైన వాటికి జవాబు వ్రాస్తాను. కొన్నింటికి అతను డిక్టేట్ చేస్తాడు. అవి చాలా తక్కువ అనే చెప్పాలి.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-18

అతను 9-30 గంటలకి అతని లైబ్రరీలోకి వెళ్తాడు. నేను ఆ గదిలోకి వెళ్ళి నేను వచ్చానని తెలియచేయటానికి అన్నట్లు విష్ చేస్తాను. అతను 10 గం.లకి లైట్‌గా బ్రేక్‌ఫాస్ట్ చేస్తాడు. నేను బ్రెడ్ టోస్ట్‌గాని, యాపిల్స్‌గాని, ఇడ్లిగాని, తయారుచేసి ప్లేట్‌లో పెట్టి తీసుకువెళ్తాను. అతను పుస్తకం చూస్తూనే తింటాడు. కాఫీ తాగగానే ఆ వస్తువులు తీసుకుని వచ్చేస్తాను. ఇక 1 గంట వరకూ చిన్న శబ్దం అయినా తను మండిపడ్తాడు. ఆ చుట్టుపక్కల శబ్దం అవకుండా చూడాలి. 1 గం.కి భోజనం. తర్వాత 2 గంటల వరకూ పడుకొంటాడు.

మళ్ళీ ఆరు గంటల వరకూ చదువు, రవాత, మధ్యలో టీ ఇస్తాను. టీ ఇచ్చిన దెవరో కూడా చూడడు. నేను శబ్దం చేయకుండా ఆ కప్పు తీసుకుని, తలుపు దగ్గరవేసి వస్తాను. 6 గంటలకి బైటకి వస్తాడు. ఇద్దరం ఆ గార్డెన్‌లో తిరుగుతాం. లేకపోతే ట్యాంక్‌బండ్‌లో, పబ్లిక్ గార్డెన్‌కో వెళ్ళి అక్కడ కారు ఆపి, కొంతదూరం నడచుకొని వెళ్తాం. 8 గం.లకి ఇంటికి వెళ్ళేటప్పుడు నన్ను ఇంటిదగ్గర దింపి వెళ్తాడు. అతను ఒక పుస్తకం వ్రాయటంలో నేను సాయం చేస్తున్నాను. ఇది నాకు చాలా తృప్తిగా వుంది.

ఈ ప్రపంచంలో అందరూ అద్భుతాలు చేయలేరు. ఆ అద్భుతాలు చేయగలిగిన వాళ్ళకి తోడు, నీడగా వుండటం కూడా ఒక అదృష్టమే. ఆ అదృష్టమే నాకు ఇప్పుడు దక్కింది. కాబట్టి, ప్రశాంతీ! నా గురించి నువ్వు దిగులు పడవద్దు. నేను సంతోషంగా వున్నాను. చెప్పానా మీరు సుఖంగా వుండటం కంటే, సంతోషం నా కింకా లేదు.

(మిగతా 2వ పేజీలో)

నేను నాలో జవసత్వాలు వున్నంతవరకు, ఇలా ఏదో ఒక వ్యాపకం కల్పించుకొని కాలక్షేపం చేయగలను. ఇదే మీకు, నాకు కూడా సుఖం. సందీప్‌కి నా ముద్దులు, రవికి నా ఆశీస్సులు ఇట్లు మీ అమ్మ.

నివేదిత ఉత్తరం వ్రాసి, కవరు అంటిస్తుంటే ఇంతలో కిర్రున శబ్దం అయింది. తలెత్తి చూస్తే ఎదురుగా విమల నిలబడి వుంది.

విమల లోపలికి వస్తూనే ముడిపిన్నులు తీస్తూ 'తల్లీ! వచ్చావా! ఉత్తరం వచ్చింది చూసావా!" అంది.

"ఆ చూసాను. ప్రశాంతి వ్రాసింది. ఇదుగో సమాధానం కూడా వ్రాసాను."

"నీకేమ్మా. అదృష్టవంతురాలివి. ముచ్చటైన పిల్లలు, వాళ్ళకి నువ్వంటే ఎంతో ఇష్టం."

"నీకేమైందట. నువ్వు అదృష్టవంతురాలివి కాదా!"

"నా మోహంలే! నువ్వు కొడుకుని కన్నవాళ్ళ దగ్గర పడేసి త్రిపాది నక్షత్రంలా తిరుగుతున్నాను."

"మీ శ్రీవారి దగ్గర నుంచి ఉత్తర వచ్చిందా!"

"ఆ!"

"ఏమిటట!"

"ఏముంది. పాట మామూలే. నేను కావాలంటే ఆ బోడి ఉద్యోగం మానేయ్ అని."

నివేదిత నిట్టూర్చింది. "విమలా! మీరిద్దరూ మూర్ఖత్వంపోయి, మీ జీవితాలు అశాంతిమయం చేసుకుంటున్నారు. మీ పట్టుదలలు ఒకరైనా వదిలితే బాగుంటుంది."

"నీకు తెలియదు.. ఆయనతో వేగడం మరీ కష్టం. ఆడదాన్ని ఒక ఆటబొమ్మగా అనుకునేవాడితో ఎలా కాపురం చేయమంటావు.

నన్ను వుద్యోగం మానమంటాడు. నేను మానను. నేను ఈ ప్రపంచంలో తల్లితండ్రులకంటే భర్తకంటే, నా వుద్యోగాన్ని నమ్ముతాను." అంటూ టవల్ తీసుకుని బాత్‌రూమ్‌కి వెళ్ళబోతూ, 'మిర్చిపోయాను, ఈ వార్త విన్నావా!" అంది.

"ఏ వార్త!"

"హేమ కూతురు రమ స్లీపిగ్ టాబిలెట్స్ మింగి చనిపోయింది. ఈరోజు హాస్పిటల్లో చేర్చారంట, కానీ లాభం లేక పోయింది. మా కొలీగ్ చెల్లెలుకి వాళ్ళు బంధువులుగా. ఆత్మ హత్య కాదని ఋజువు చేయాలని వాళ్ళు చాలా తాపత్రయపడుతున్నారట! హేమ వూరిలో లేదు. ఈ వార్త వినగానే సాయంత్రం ప్లేన్‌కి వచ్చిందట? కూతురి డెడ్‌బాడీని చూడగానే కళ్ళు తిరిగి పడిపోయిందట."

"శివ శివా!" అంది నివేదిత.

"ఏమిటో! హేమకి డబ్బుకి కొదవ లేదు. అయినా ఆ కుటుంబం అలా క్కులు చింపిన విస్తరి అయింది. నీకు తెలుసుగా, హేమ కొడుకు గూండాలతో చేరి, ఒక అతన్ని బాదితే అతను చచ్చిపోయాడు. అతన్ని జైల్లో వేశారు. నీకు హేమ కుటుంబం తెలుసు అన్నావు కదూ!"

(మిగతా 2వ పేజీలో)

నివేదిత తల వూపింది.

"ఎలా తెలుసు?" అడిగింది విమల.

"మేహ భర్త, ప్రశాంతి నాన్నగారు ఒకే ఆఫీసులో పనిచేసేవారు."

"ఆయన్ని ఎరుగుదువా?"

"ఆ!!"

"ఎలాంటివాడు?"

"చాలా మంచివాడు, పరువు ప్రతిష్ఠలు అంటే ప్రాణం."

"ఏదో యాక్సిడెంట్‌లో పోయారని విన్నాను."

"అవును, మావారు, ఆయనా కాంప్ వెళుతూ జీప్‌కి యాక్సిడెంట్ అయి ఇద్దరూ పోయారు."

"ఏమిటీ! ఇద్దరూ ఒకేసారి పోయారా! నాకు తెలియనే తెలియదు సుమా." విమల ఆశ్చర్యంగా కొత్త విషయం వింటున్నట్లుగా చూసింది.

"అవును! హేమ భర్త మాధవరావు, నా భర్త సుందర్ ప్రసాదరావు ఇద్దరూ ఒకేసారి, ఒకేచోట పోయారు" అంటుంటే నివేదిత చూపులు శూన్యంగా చిక్కడినాయి.

ఆ భయంకరమైన రాత్రి..

ఆ సంఘటన నిన్న జరిగినట్టే వుంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-20

నివేదిత నాలుగు సంవత్సరాల ప్రశాంతిని ముందు కూర్చోపెట్టుని జడ వేస్తోంది. రెండు సంవత్సరాల ఆనంద్ అక్కడే బొమ్మరైలుతో ఆడుకుంటున్నాడు.

"ఏమోయ్! నా పెన్ కన్పించటం లేదేమిటి లోపలి గదిలో నుంచి ప్రసాదరావు కేక పెట్టాడు.

నివేదిత కూతురికి జడవేయటం మధ్యలో ఆపి లేచింది. మళ్ళీ నెలలు నిండుతున్న మనిషి కావడంవల్ల భూమిమీద చేయి ఆన్చి మెల్లగా లేచింది.

నివేదిత గదిలోకి వచ్చింది. పెన్ డ్రాయర్‌లో పేపర్లమధ్య వుంది.

"అబ్బ! ఇంతసేపూ వెతికాను. నాకు కన్పించలేదు. నీ చేతివేళ్ళకి కళ్ళున్నట్లు వస్తువులు ఇట్టే దొరుకుతాయేమిటి అంటున్న ప్రసాద్ భారంగా కన్పిస్తున్న భార్యని క్షణంసేపు చూడగానే, భుజంమీద చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు. ఆ గుండ్రటి ముఖంలో నుదురుమీద మెరుస్తున్న చెమటని తుడుస్తూ, చెమటలు పోస్తున్నాయేమిటి! నీరసంగా వుందా!" అన్నాడు. ఆ కంఠంలో ఎనలేని అప్యాయత, శ్రద్ధ కన్పిస్తున్నాయి.

"లేదండీ! నాకేం నీరసం. మీరు తెచ్చే పళ్ళు, బిస్కట్స్ తినేవారి కెవరికైనా నీరసం వుంటుందా!" అంటూ నవ్వింది.

"నేను ఈ రాత్రి ఊరు వెళ్తున్నాను. రెండు రోజుల్లో వచ్చేస్తాను. నీకేం భయం లేదుగా."

'నాకేం భయం లేదండీ."

"లేడీ డాక్టర్ డేట్ కరెక్ట్‌గానే చెప్పిందిగా. పురుడు ఇంకా 15 రోజులకి గాని రాదుగా."

(మిగతా 2వ పేజీలో)

"రాదండీ! క్రితం రెండుసార్లు! సరిగ్గా ఆవిడ చెప్పిన టైముకే వచ్చింది. మీరు ఖంగారు పడకుండి. మీరు వచ్చేవరకూ నాకేమీ డెలివరీ కాదు."

అతను నివేదిత తలని గుండెలకి అనించుకున్నాడు. "ఏమోనివీ! నాకు ఈ సమయంలో నిన్ను వదిలి వెళ్ళాలంటే గాభరాగా వుంటుంది. క్యాంప్‌కి వెళ్ళినా నా మనసంతా ఇక్కడే వుంటుంది.'

'ఈ వీధిలో అందరూ మీరు భార్య కొంగు విడవని ప్రబుద్ధుడు అని పేరు పెట్టారండీ. మీరు చేయటం కూడా అలాగే చేస్తారు.

"ఎవరు ఏమన్నా నాకేం ఫర్వాలేదు. నేరె లక్ష్య పెట్టను. నివేదితా! మీ నాన్న నాకు ఆస్తిపాస్థులు లేకపోయినా, నిన్ను నేను సుఖపెట్టగలను అనే నమ్మకంతో, నా కంటే డబ్బుగల సంబంధం ఇంకోటి వచ్చినా నన్ను ఎన్నుకొని నాకే ఇచ్చి చేశారు. నువ్వు సుఖంగా వుండేటట్టు చూడటం నా ప్రథమ కర్తవ్యం అనిపిస్తుంది.

"నిన్ను నేను అనుకున్నంతగా సుఖపెట్టలేకపోతున్నాను. పనిమనిషిని పెట్టుకోమన్నా వినవు."

"ఇంట్లో నాకు అంత వూపిరాడని పని ఏవుంది చెప్పండి. మనవే కదా! వంట చిటికెలో చేస్తానాయె. పిల్లలుపని సగం మీరే సాయం చేస్తార్యే."

"ఏమో బాబు! పిల్లలు ఇక చాలు. ఈసారే నేను బుద్ధి లేకుండా ప్రవర్తించాను అనిపిస్తుంది. ఎబార్షన్ చేయిస్తాను అంటే నువ్వు వినలేదు."

"వద్దండీ! ఆ మాట అనకండి. అసలు నాకు గుర్తు చేయవద్దు. ఈ ప్రపంచంలో ఇంకో ప్రాణం మనకి ఋణపడి వుంది అనుకున్నాం. అంతే!" నివేదిత పొట్టమీద చేయి అనించుకొంది.

"నేను లేనప్పుడు నువ్వు మాధవరావుగారి భార్య దగ్గర వెళ్ళి కూర్చో! ఎక్కువ టైమ్ అక్కడే గడుపు. ఎందుకంటే, ఆవిడ చేతుల్లో ఫోన్ వుంటుంది. ఏదయినా అవసరం అయితే ఆవిడ డాక్టర్ని పిలిపిస్తుంది."

"ఆవిడ దగ్గరికా!" నివేదిత ముఖంలో ప్రసన్నత తగ్గింది.

"ఏం? ఎందుకలా అంటున్నావు"

(మిగతా 2వ పేజీలో)

"ఆవిడ సరిగ్గా మాట్లాడదండీ! మొన్న కూడా అంతే! దసరాబొమ్మలు పెట్టి మూడో కూతురిచేత పిలిపిస్తే వెళ్లానా! వెళ్లిన పావుగంటకి కూడా బైటకి వచ్చి పలకరించలేదు. వచ్చినప్పుడు కూడా, ఆవిడ వెంట స్నేహితురాళ్లున్నారు. వాళ్లతో మాట్లాడుతూ నిలుచుంది. చూడకపోతే ఏమీ అనిపించదు. కానీ, చూసి కూడా నిర్లక్ష్యంగా చేస్తే చాలా బాధ అన్పిస్తుంది! మనం లేనివాళ్లుగా వాళ్ల ఇంటికి వెళ్లలేదు కదండీ. క్యాంప్ వెళ్లినప్పుడు మీరు మాధవరావుగారికి సుస్తీ చేస్తే, ఆయన ఆలనా, పాలనా ఎంత చూసారు."

"ఆమెగారి సంగతి ఆయనకి గర్వం లేదు. చాలా కలుపుగోలుగా, ఆత్మీయంగా వుంటారు. మనకి ఆయనే ముఖ్యం."

"అవును అనుకోండి. అంత సంపాయిస్తున్న ఆయనకి లేని బేషజం ఈవిడకి ఎందుకండి."

"అలాంటి ఆడవాళ్ళ గురించి నేను వేరే చెప్పాలా!"

"అవసరం లేదనుకోండి. ఆవిడ మీద కూడా నాకేం కోపంలేదు. అది ఆవిడ మనఃప్రవృత్తి అనుకుంటాను. కానీ మీరే నన్ను మాటిమాటికీ అక్కడికి వెళ్ళమంటే, నాకు చాలా ఇబ్బందిగా వుంటుంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-22

"మాధవరావుగారు ఆఫీసులో నన్ను ప్రత్యేకంగా పిలిచి ప్రసాదూ! మనం వూళ్ళో లేనప్పుడు, నీ భార్యను కాస్త మా ఆవిడకి తోడుగా వుండమని చెప్పవోయ్! ఆడవాళ్ళు ఒకరికి ఒకరు తోడుగా వుంటారు! అన్నారు. అందుకని చెబుతున్నాను. ఆవిడకీ ఈ అడవిలో ఏం తోస్తుంది చెప్పు. ఆయన కోసం అయినా నువ్వు వెళ్ళాలి!"

"అలాగేలెండి".

"నేను కాంప్ నుంచి త్వరగా తిరిగి వచ్చేస్తాను."

"మీ పని చూసుకొని ఏకంగా రండి. మధ్యలో వస్తే మళ్ళీ వెళ్ళాలి."

"అలాగే."

ఇద్దరు బైటకి వచ్చారు. ప్రసాద్ ప్రశాంతిని, ఆనంద్‌ని చెరోచేత్తో ఎత్తుకున్నారు.

"ఏదీ! నీ టిఫిన్ పెట్టు." అన్నాడు.

నివేదిత లోపలికి వెళ్ళి వుప్మా తెచ్చింది.

"తినిపించు." అన్నాడు.

నివేదిత ప్రసాద్‌కి, అతను చెరో చంకలో ఎత్తుకున్న ఇద్దరు పిల్లలకి చెంచాతో వుప్మా తినిపించసాగింది.

"ఏమండి ఇంకో పాపాయివస్తే ఎలా ఎత్తుకుంటారు." చిలిపిగా అడిగింది.

'ఇదిగో!' భుజాలువంచి చూపించాడు.

నివేదిత నవ్వింది. ప్రసాద్ పెద్ద అందగాడు కాదు. కానీ తెలివిగలవాడు. నివేదితని ఇచ్చి పెళ్ళిచేసిన రోజున అందరూ అతను బాగాలేడని విమర్శించినవారే. తర్వాత, నివేదిత సంసారం, అతను చూపే మంచి మర్యాద చూసి అతన్ని వేనోళ్ళ ప్రశంసించారు.

(మిగతా 2వ పేజీలో)

"భార్యాభర్తలు అంటే అలా వుండాలి. ఆ అన్యోన్యత లేకపోయిన తర్వాత, లేకపోయిన తర్వాత, ఎంత చదువులు అయినా, ఎంత డబ్బున్నా వృథాయే" అన్నారు. నివేదిత భర్త గురించి అందరూ అంటుంటే గర్వంగా అనిపించేది. అతనికి చెప్పి సంతోషపడ్డుంటే, అతను మాత్రం, భార్య ఒడిలో తల దూర్చేసుకుని, 'నీవీ! ఇందులో నాదేం లేదు. ఈ కాస్త సంపాయించి నీ చేతికి ఇవ్వటంవరకే నాకు తెలుసు. నువ్వు సంసారం గుట్టుగా చేస్తావు. ఎవరు వచ్చినా, మన ఇంట్లో దేనికీ కొరతలేనట్టుగా అనిపించేట్టు చేస్తావు. ఇది నీ తెలివి తేటలు." అనేవాడు.

"బాగుంది. నేనేం చేసానండీ."

"అంతా నువ్వే చేసేది. పనిమనిషిని పెట్టుకోవు."

"బాగుంది! ఆ పనికూడా లేకపోతే నాకు తోచదే."

"వంటసామాను తేవటం, ఒక్కటి వృథాగాకుండా మనకి వుపయోగపడేవి మాత్రమే చేసి జాగ్రత్త చేస్తావు. ఒక్క వస్తువు నువ్వు పారేయగా నేను చూడలేదు."

"బాగుంది. చూసీచూడ కుండా పారేయటానికి మన మేమైనా జమీందారులమా! ఆ వస్తువులు పారేస్తే డబ్బు పారేసినట్టేగా."

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-23

"సినిమా, షికార్లు అంటూ నా ప్రాణం తీయవు. ఎప్పుడైనా చూస్తే సంతోషమే! చూడకపోయినా వాటికోసం బాధలేదు. నివీ, నువ్వు నా ఇంట్లో సంతోషంగా వుంటావు. అదే చాలా గొప్పతనం."

"ఏవండీ! దయవుంచి పొగడ్తలు అపుతారా. మీ కోసం ఎదురు చూస్తుంటాను. ఇద్దరు పిల్లలున్నారు. వాళ్ళతో నాకసలే తీరదు. ఇందులో నా గొప్పతనం ఏం లేదు." అంది.

"నసగక పోవటం, అసంతృప్తి చెందకపోవటం, ఏదీ పొందలేకపోయామని ఆరాటపడటం, పొరుగువాళ్ళు మన కన్నా బాగున్నారని అసూయపడకపోవటం ఇదంతా ఒక గొప్పే."

"మీరు ఈ గొప్పలు చెప్పటం మాత్రం నాకు నిజంగా బాగాలేదు" అతని నోరు మూసేస్తూ అంది.

ఇద్దరూ ఏ విషయం గురించి అయినా క్షుణ్ణంగా మాట్లాడేస్తారు. దాపరికాలు లేవు! వాటివల్ల అనుమానాలకి అసలు తావేలేదు.

వాళ్ళు వున్న రెండుగదులే ఫైవ్‌స్టార్ హోటల్లో వున్నంత ఆనందం! వాళ్ళు తినే కూరా అన్నమే పంచభక్ష్య పరమాన్నాలు అన్నంత తృప్తి!

రాత్రి అయితే ఇక స్వర్గమే! ఆ విధంగా నివేదితకి బైట ప్రపంచంవైపు చూడాల్సిన అవసరం లేదు.

(మిగతా 2వ పేజీలో)

ఇంట్లో కడుపునిండిన మనిషి హోటల్ కన్పిస్తే దూరుదామని ఆశపడడు!

ఇంట్లో ఆనందం లభించిన వ్యక్తి పరాయి ఇళ్ళల్లో ఆనందం మనకి దొరుకుతుందా అని దొంగలా కాపువేయడు! ఇంట్లో మనసుని పంచుకునే దాంపత్యం వుంటే, పరాయి వ్యక్తివైపు కన్నెత్తి కూడా చూడరు.

నివేదితకి, ప్రసాద్‌కి బైట ప్రపంచంలో దేనికోసం దేవిరించాల్సిన అవసరం లేదు. ఆ ఇల్లు గడవటానికి అతను శ్రమపడ్తాడు. ఆ శ్రమ ఫలితం భార్యాపిల్లలతో కలిసి అనుభవిస్తాడు. అందుకే ఆ కుటుంబంలో ఆనందపు పంట పుష్కలంగా వుంది.

జీప్ వచ్చింది. మాధవరావుగారు వచ్చారు.

"కాస్త వెళ్ళి మా ఆవిడకి తోడుగా వుండమ్మా!" అన్నారాయన.

"ఇన్నావా! ఆయన చెప్పింది గుర్తుంచుకో!" అన్నట్లు చూసాడు ప్రసాద్. "త్వరగా వచేస్తాను," భార్య చేయితాకి పిల్లల్ని గట్టిగా ముద్దు పెట్టుకుని, అతను కూడా వెళ్ళి జీప్‌లో కూర్చున్నాడు.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-24

నివేదిత పని ముగించుకుని, ప్రశాంతిని స్కూలుకి పంపి, ప్రశాంతి గౌన్ బట్టలు తీసుకుని, హేమ దగ్గరకు వెళ్ళింది. వూరికే కూర్చునేకంటే ఏదయినా మిషన్‌మీద కుట్టుకుంటూ తోడుగా వుండవచ్చు అనుకొంది.

వెళ్ళేసరికి తలుపులు వేసివున్నాయి.

తలుపు తట్టింది.

"ఏమిటీ!" కొట్టినట్టే అడిగింది. హేమ చూపులు నివేదిత కట్టుకున్న చీరనీ, మెడలో నల్లపూసల గొలుసునీ ఎగాదిగా చూసినాయి.

"ఏం లేదు. ఈ గౌన్ కాస్త కుట్టుకుందామని.."

హేమ కళ్ళు తీక్షణంగా అయినాయి. "మీకు పనివుంటే నేరుగా వచ్చేయటమేనా! మాకు తీరుబడి వుండొద్దూ. అవతల నా ఫ్రెండ్స్ వున్నారు." అంది.

లోపల టేబిల్ దగ్గర నలుగురు ఆడవాళ్ళున్నారు. పేక టేబిల్‌మీద పరిచివుంది.

"క్షమించండి. ఖాళీగా వున్నారేమోనని వచ్చాను. ఇంకోసారి వస్తాను." నివేదిత వెనక్కి తిరిగింది. ఆవిడ ఇంకెవరో తోడున్నారనే విషయం సంతోషం కలిగించింది. నివేదిత వెళ్తుంటే వెనక నుంచి విన్పించింది. ఒకామె అంటోంది.

"మన వాళ్ళకి బొత్తిగా డ్రెస్స్ సెన్స్ వుండదు. ఆవిడ కట్టుకున్న చీర చూడు. ఆ రంగు డిజైన్.." ఆ కంఠంలో హేళన, తిరస్కారం.

"అవును" ఇంకోరు అంగీకరిస్తున్నారు.

(మిగతా 2వ పేజీలో)

నివేదిత ఈర పట్టుకొని చూసుకొంది. నిజమే! ముదురు రంగు, పెద్ద ప్రింట్, మొన్న ఒక కొట్లో క్లియరెన్స్ సేల్స్ జరుగుతున్నప్పుడు వెళ్ళి కొంది. ఈ చీరని చూసినప్పుడు దాని ధర తప్ప అందం గుర్తు రాలేదు. బైటపెట్టే చీర ఒక ఖరీదుకి రెండు చీరలు వస్తాయి. చవకగా వచ్చేవి. వాటిల్లో ఎక్కువ డిజైన్స్ మనకి నచ్చినవి వుండవు. ఇంకా ముందుకి వస్తుంటే మళ్ళీ వినిపించింది.

"ఇద్దరు పిల్లలు వున్నట్లున్నారు. మళ్ళీ నెలలులూ వుంది." ఒకావిడ అంది.

"ఈ దేశంలో ఆడవాళ్ళకి పనేముంది? పిల్లలు కనడం తప్ప!"

దేశంలో వున్న ఆడవాళ్ళందరికి చరిత్రలూ కాసి వడబోసినట్టే వ్యాఖ్యానం!

నివేదిత అప్రయత్నంగా పొట్టమీద చేయి వేసుకొంది. వారికి వున్నారుగా పిల్లలు! పరాయి వాళ్ళమీద ఎందుకంత నిరసన అనుకొంది.

నివేదిత ఇంటికి వచ్చింది. ఆనంద్నిఇ ఒడిలో పడుకోబెట్టుకొని చిచ్చుకొడుతూ ఆలోచిస్తోంది. హేమ ప్రవర్తన చిత్రంగా వుంటుంది! భర్త వున్నప్పుడు ఫ్రెండ్స్ని అంతగా ఇంటికి రానీయదు. ఒక్కదాన్ని వున్నాను అనేట్లు చేస్తుంది. ఆయన వూరు వెళితే చాలు ఎవరో ఒకరు ఆ ఇంట్లో వుంటారు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-25

హేమకి, మాధవరావుకి అంతగా పడదు! ఎప్పుడూ ఇద్దరూ దేనికో దానికి అరుచుకొంటూనే వుంటారు. ఎవరైనా వింటారేమోనని ఇద్దరూ అభిమానపడరు.

ఒకసారి నివేదిత వెళ్ళేసరికి ఇద్దరూ అరచుకుంటున్నారు. 'ఒంటరిగా వున్నాను, ఒంటరిగా వున్నాను అంటావు. ఈ ప్రపంచంలో నువ్వు ఒక్కదానివే వుంటున్నావా! భర్తలు వుద్యోగాలకి వెళ్ళిన అడవాళ్ళందరూ వుంటున్నారు. ఆ ప్రసాద్ భార్య లేదూ! ఆ అమ్మాయి కూడా నీ ఈడుదేగా! అతను నాకంటే ఆఫీసులో క్కువ గడుపుతాడు. ఆ అమ్మాయి ఎపుడైనా గొడవ చేస్తోందా."

"ఏమిటీ!" హేమ స్వరం తారాస్థాయికి లేచింది.

"ఏమిటి మీరు చెప్పేది! ఆ చెంబేడికట్టకూ, నాకూ సామ్యమా? దానిలాగే నన్ను అంట్లు తోమమంటారా! బట్టలుతకమంటారా! మీకు సర్వెంట్‌లా పళ్ళెం పుచ్చుకు తిరగడమంటారా! దానికి, నాకూ పోలిక తీసుకురావటానికి మీకు సిగ్గు లేదూ! ఆవిడ వెళ్ళాలని వుంటే మాత్రం ఎక్కడికి వెళ్తుంది. కట్టుకోవటానికి ఒక శుభ్రమైన చీర వుందా! ఫ్రెండ్స్‌ని సరదాకి హోటల్‌కి తీసుకువెళ్ళితే, ఇప్పించటానికి వాళ్ళు పదిజన్మల పాటు డబ్బు పోగుపోసుకోవాలి. మీ మగవాళ్ళబుద్ధి నాకు తెలియదా! ఎంతసేపూ ఎదుటి ఆడవాళ్ళని ఆకాశానికి ఎత్తుతారు. ఇంకో సారి ఇలాంటి మాటలు తెస్తే మాత్రం నేను వూరుకోను."

"చెప్పేది సాంతం వినకుండా దండకం చదువుతావేం. ఆ పిల్ల కూడా కాస్తో, కూస్తో చదువుకొందిగా, ఇద్దరూ కలిసి కూర్చుని కబుర్లు చెప్పుకోకూడదూ!"

"నాకూ ఆ పల్లెటూరి రకానికి పడదని చెప్పానా."

(మిగతా 2వ పేజీలో)

"నన్నేం చేయమంటావిపుడు! ఆఫీసు మానేసి నీ ఎదురుగా కూర్చోనా!"

"ఆ మాట నేను అనలేదు."

"నువ్వు అనవు! నాకు తెలుసు. నువ్వు దర్జాగా తిరగటానికి డబ్బు కావాలి! నేను నీ ఎదురుగానూ కూర్చోవాలి. ఈ రెండూ కుదరవు అని ఎప్పుడో చెప్పాను. నేనింతే. నాకు పని ముఖ్యం. నీ ఇష్టం ఏమైనా అనుకో.."

నివేదిత ఆ పరిస్థితిల్లో వారి ఎదుటపడటం ఇష్టంలేక వచ్చేసింది.

అయనకి ప్రసాద్ అన్నా, అతని కుటుంబం అన్నా అభిమానం. ఉన్నంతలో చక్కగా, హాయిగా వుంటున్నారని అది అందరూ అలవరచుకోవాలని అంటాడు.

ఒకరోజు నివేదిత ప్రశాంతిని తీసుకురావటానికి స్కూలుకి వెళ్ళింది.

అదే స్కూలులో, మాధవరావు కూతురు రమ, కొడుకు విజయ్ చదువుతున్నారు.

హేమ కారులో వచ్చింది. వెంట స్నేహితురాళ్ళు వున్నారు. నివేదిత ప్రక్కగా నిలబడింది.

రమ, ప్రశాంతి కలిసి వస్తున్నారు.

హేమ, రమ వీపుమీద ఒకటి చరిచింది. "ఇంకోసారి ఇలాంటి అలగారకాలతో మాట్లాడావంటేనా...' అంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-26

ఆ మాట వినేదిత వినాలనే బిగ్గరగానే అంది.

నివేదిత జవాబు చెప్పబోయి తమాయించుకుంది.

హేమ స్నేహితురాళ్ళు అందరూ ఖరీదయిన బట్టలు వేసుకున్నారు. నగలు పెట్టుకున్నారు.

నివేదిత కూతురిని తీసుకుని వెళుతుంటే, “ఈ రోజు ప్రతివాళ్ళు కాన్వెంట్ చదువులకి ఎగబడటమే! డబ్బున్నా లేకపోయినా సరే.” అంది కంపరంగా.

ఎప్పుడూ లేంది, నివేదితకి ఆ రోజు చాలా కోసం వచ్చింది.

వెనక్కి తిరిగి, “ఈ స్కూలు మీ తాతగారు కట్టించలేదు కదండీ.” అనాలనిపించింది. అవసరమైన తర్కం మరింత స్పర్థకి దారితీస్తుంది. ఆవిడ కోపానికి కారణం తనకి బాగానే తెలుసు.

మాధవరావుగారు తనని మెచ్చుకుంటుంటాడు. ఎప్పుడైనా వెళితే. “ప్రసాద్ భార్య వచ్చింది. ఏం కావాలో కనుక్కో” అంటూ తొందరచేస్తాడు. భర్త అలా అనటం విని, హేమ మరింత ఆలస్యం చేస్తుంది.

తనమీద ఆవిడ చూసే వైరం చాలా అన్యాయమైన దని నివేదిత అభిప్రాయం. వాళ్ళకి సాధ్యమైనంత దూరంగా వుండాలని చూస్తుంది. కానీ ఆఫీసులో మాధవరావు, ప్రసాద్ ఉద్యోగరీత్యా చాలా సన్నిహితంగా, ప్రాణప్రదంగా వుంటారు. వాళ్ళ మధ్య ఈ అర్థిక వ్యత్యాసాలు లేవు. మాధవరావు, ప్రసాదరావుకి చాలా దూరంగా బంధువు. డబ్బున్న అమ్మాయి హేమని చేసుకుని, అతను ఉద్యోగంలో పైమెట్టుకి సునాయాసంగా ఎక్కేసాడు.

(మిగతా 2వ పేజీలో)

మగవాళ్ళిద్దరూ ఆడవాళ్ళు కూడా కలిసి వుండాలని ఆశిస్తారు. నివేదిత భర్తకిష్టం కాబట్టి, హేమతో బాగుండాలని, స్నేహం కలుపుకోవాలని ప్రయత్నించేది. ఆమె తిరస్కారం పట్టించుకునేది కాదు. అది హేమకిమరింత లోకువగా వుండేది.

ఇందులో పట్టించుకోకపోతే ఏమీ లేదు.

పట్టించుకుంటే మాత్రం చాలా వుంది. నివేదిత తనకి బాధ అనిపించినా, భర్తముందు ఎత్తేది కాదు. ఎందుకంటే, దానివల్ల ప్రయోజనం లేదు!

దానికి అతను పరిష్కారం చెప్పడు! నా భార్యని అలా అంటుందా అంటూ, కొంతమంది మగవాళ్ళలా కారాలూ, మిరియాలూ నూరడు!

"అబ్బా! ఆ అమ్మాయి అంతే! నువ్వు సర్దుకోరాదూ! ఆయన చాలా మంచివాడు." అంటాడు.

భర్త స్వభావం తెలిసిన నివేదిత, అందుకే ముందే అంతా సర్దివేస్తుంది. ఆవిడ మాటలు తనని కాదు అని ఆ విదిలించేయటం అందుకే! కాని అది కూడా చాలా బాధకరమే! గొంగళిపురుగు మీదపడితే, తీసిపారేటప్పటి కంపరం!

తన సంసారాన్ని, తన పిల్లల్ని హేళనచేస్తే హేమకి ఏం వస్తుంది? ఎంత ఆలోచించినా నివేదితకి అర్థంగా లేదు. మేము గొప్పవాళ్ళం అనే అహమా? లేక అందరికీ వంకలు పెట్టటం ఆమె స్వభావమా?

ఏదయినాగానీ నివేదితకి మాత్రం చాలా ఇబ్బందిగానే వుండేది!

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-27

మాధవరావుగారు, ప్రసాద్ తిరిగి వచ్చేస్తున్నట్లు టెలిగ్రాం వచ్చింది. ఆ రోజు ఆనంద్ పుట్టినరోజు. నివేదిత పిల్లలిద్దరికీ తలంటిపోసి కొత్త బట్టలు వేసుకుంది. ప్రసాద్ బట్టలు కూడా చిరిగిపోవటంతో, అతనికి కూడా ఎలాగూ కొనాలి కాబట్టి బట్టలు కొని కుట్టించింది. తను కొత్తచీర సాయంత్రం 4 గంటల కల్లా వచ్చేస్తారని ప్యూన్‌వచ్చి చెప్పాడు.

నివేదిత సాయంకాలం వంట చేసింది. కొడుక్కి, ప్రసాద్‌కి ఇద్దరికీ పాయసం అంటే ఇష్టమే. అదే చేసింది. నాలుగుగంటలు అయింది! పిల్లలిద్దరికీ బట్టలు వేసింది. తన చీర, ప్రసాద్ బట్టలు తీసిపెట్టింది. ప్రసాద్ త్వరగా వస్తే గుడికి వెళ్ళాలని అనుకుంది. అందుకే పుదయం తను తలంటిపోసుకుంది. నెలలు నిండుతున్నాయి! మళ్ళీ ప్రసవం అయితే ఇప్పట్లో గుడికి వెళ్ళటం కుదరదు.

5 గంటలు అయింది. పిల్లలిద్దరూ వరండాలో బొమ్మలు పెట్టుకొని ఆడుకుంటున్నారు. నివేదిత అప్పటికే తనుకూడా ఆకుపచ్చరంగు వెంకటగిరి జరీచీర కట్టుకుని, తలలో కనకాంబరాల మాల పెట్టుకుంది. భర్తకోసం ఎదురుచూస్తూ వరండాలో నిలబడింది. కాసేపు నిలబడితే శరీరం భారంగా అన్పిస్తోంది. మధ్య మధ్యన వచ్చి లోపల కుర్చీలో కూర్చుంటోంది.

6 గంటలు అయింది. జీప్ వబ్దం విన్పించనేలేదు. పిల్లలు ఆకలేస్తోందని గొడవ చేస్తుంటే, లోపలికెళ్ళి గిన్నెలో పరమాన్నం తెచ్చి ఇద్దరినీ దగ్గర కూర్చోపెట్టుకుని చెంచాతో తినిపిస్తోంది. ఇంతలో జీప్ హారన్ విన్పించింది.

(మిగతా 2వ పేజీలో)

"అరుగో! నాన్న వచ్చేశారు." గట్టిగా అనేసి పిల్లల్ని వదిలేసి వరండాలోకి వచ్చింది. స్పీడుగా వచ్చిన జీపు సడన్‌బ్రేకుతో ఆగింది.

స్థంభంమీద చేయివేసి దిగబోయే భర్తకి ఆహ్వానం పలుకుతున్నట్లుగా, చిరునవ్వుతో చూస్తున్న నివేదితకి డ్రైవర్ జీప్‌లో నుంచి దిగివస్తూ కన్పించాడు.

అతను ఒక్క నిముషం ఆగిపోయి, స్థంభంమీద చేయివేసి నిండుతున్న నెలలతో భారంగా వున్న నివేదిత పచ్చటి చీరలో జడలో కనకాంబరాల పూలతో కళకళతూ విరగబూచిన పూలకొమ్మలా, నిండుగా, అందంగా కన్పిస్తున్న ఆమెని అలాగే చూశాడు.

"అమ్మా..." అతని పెదాలు ఆగినాయి.

"రహీమ్! అయ్యగారేరి? రావటం ఆలస్యం అవుతుందిదన్నారా?"

"అమ్మా! మిమ్మల్ని.. మిమ్మల్ని హేమమ్మగారింటికి తీసుకురమ్మన్నారమ్మా."

"నువ్వేమిటి! అలా వున్నావు..."

"ఒంట్లో బాగా లేదమ్మా?" తడబడుతూ అన్నాడు.

"నేను అనుకుంటానే వున్నానులే. ఆలస్యం అయితే ఆయన మాధవరావుగారితోనే వుంటారని... వస్తూనే పన్లు ఇదేం నాకు కొత్త కాదుగా. టూర్ నుంచి వచ్చినా సరాసరి ఇంటికెప్పుడు వచ్చారు. పనివుంటే అక్కడ. సర్లే. నేను వస్తున్నాను!" నివేదిత పిల్లలకి మూతి కడిగి చెప్పులువేసి, ఇల్లు తాళం వేసి బైలుదేరింది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-28

రహీమ్ "జాగ్రత్తమ్మా" అంటూనే పిల్లల్ని తనే ఎత్తుకుని జీప్‌లో కూర్చున్నాడు. జీప్ దేవుడి గుడిముందునుంచే వారింటికి వెళుతుంది. నివేదిత దేవాలయం దాటి వస్తుంటే చేతులు జోడించి మనసులోనే దణ్ణం పెట్టుకుంది.

జీప్ మాధవరావుగారి ఆవరణలో ప్రవేశిస్తుంటే, అక్కడంతా కారాల్లోతో, మనుష్యులతో కిటకిటలాడిపోతోంది.

"ఏమిటి రహీం. ఏమైంది. ఆ జనం అంతమంది వున్నారేమిటి?" అంది.

అతను వినిపించి కూడా పలక లేదు.

ఇంతలో జీప్ అక్కడ వచ్చి ఆగింది.

"మీరు లోపలికి వెళ్ళండమ్మా." అన్నాడు రహీమ్.

నివేదిత మెట్లెక్కుతుంటే గుండెలు గుబగుబలాడినాయి. ఏమైంది! వాళ్ళింటో ఏం జరిగింది. ఇంతమంది జనం ఎందుకు గుమిగూడారు. హేమ కాని ఏదైనా అఘాయిత్యం చేయలేదు కదా?"

ఎవరో అన్నారు. "అందుగో ప్రసాద్ భార్య వచ్చింది."

నివేదిత అప్పటికే దడిలా చుట్టిన జనాన్ని తోసుకొని లోపలికి వెళ్ళింది. అంతే? అక్కడ కన్పించిన దృశ్యం చూడగానే పెదవులు తెరుచుకున్నాయి. కళ్ళు పెద్దవి అయినాయి. గుండెమీద చేయి వేసుకుంది.

(మిగతా 2వ పేజీలో)

ANDHRAVILAS

అక్కడ తలనిండా కట్లతో మాధవరావు పడుకొని వున్నాడు. ప్రక్కనే ప్రసాద్ కూడా వున్నాడు. ఇద్దరి ఒంటిమీద తలకీ, చేతులకీ కట్లు వున్నాయి. అక్కడ పడుకున్నది మనుష్యులు కాదు. ప్రాణంలేని మానవ కట్టెలు. అవి చూసిన వారికి వెంటనే తెలుస్తోంది.

"ఇదేమిటి. ఇదేమిటి!" కళ్ళు తిరుగుతుండగా భర్తశంవైపున నడిచింది. అతని దగ్గర కూర్చుండిపోయింది. చేతులు అతని తలమీద పెట్టి, "ఏవండీ... ఇదేమిటండీ." ఒక్కసారిగా ఏడ్చేసింది.

నివేదిత ప్రసాద్ మీదపడి ఏడుస్తోంది. నివేదితని అక్కడ ఎవ్వరూ పట్టించుకోలేదు. అందరూ హేమని వూరడిస్తున్నారు. హేమకి స్వాంతన పలుకులు చెబుతున్నారు. అక్కడ సోఫాలో కూర్చుని ఏడుస్తోంది హేమ. ఆమె తలితండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, స్నేహితులు, బంధువులు అందరూ ధైర్యం చెబుతున్నారు.

ఎవరో అప్పుడే వచ్చిన ఎవరికో చెబుతున్నారు. హైదరాబాద్ సమీపిస్తుంటే పొలిమేరలో జీప్‌కి, లారీకి యాక్సిడెంట్ అయిందట. డ్రైవర్‌ని వద్దని, ఆ రోజు వుదయమే వాళ్ళ డ్రైవర్‌కి వొంట్లో బాగాలేకపోతే, ఆ కారు డ్రైవ్‌చేసి, వాళ్ళ ఫ్యామిలీని హైదరాబాద్ తీసుకువెళ్ళమని చెప్పాడంట. మాధవరావుకి డ్రైవింగ్ బాగానే వచ్చు. ప్రమాధంలో లారీ అతనిదే తప్పట. అతన్ని అరెస్ట్ చేసారట.

అక్కడికక్కడే మాధవరావు ప్రాణం పోయింది. హాస్పిటల్‌కి తీసుకువెళ్తుంటే దారిలో ప్రసాదరావు పోయాడు.

ఇద్దరినీ ఇక్కడకు తీసుకువచ్చారు.

ఎవరో వచ్చి ఏడుస్తున్న నివేదితని భుజంమీద చేయి వేసారు. "అమ్మా! మీరు ధైర్యం తెచ్చుకోండి. శవం మీ ఇంటికి తీసుకువెళ్ళాలి."

నివేదిత తలెత్తింది. ఎవరో పెద్దాయన.

నివేదిత ఆయన వంక అయోమయంగా చూసింది.

ఆయన కాక ఇంకా ఇద్దరు ప్రసాద్ శవం ఎత్తిపట్టుకుని, కారులో ఎక్కి నివేదితని కూడా ఎక్కించుకుని ఇంటికి తీసుకువచ్చేసారు.

నివేదిత వరండాలో శవం దగ్గర కూర్చుండిపోయింది. వచ్చినవాళ్ళే ఇంటి తలుపులు తెరిచారు. లైట్లు వేసారు.

"మీ వాళ్ళెవరైనా వున్నారా! వెల్లాను" అడిగాడు ఆ పెద్దాయన.

"ఈ ఊర్లో ఎవ్వరూ లేరండీ."

"ఏ ఊర్లో వున్నారు. అడ్రస్ చెబుతారా! టెలిగ్రాం ఇస్తాం"

నివేదిత తండ్రి అడ్రస్ చెప్పింది. గుంటూరులో వున్న అన్నగారి అడ్రస్ ఇచ్చింది. యు.పి.లో పనిచేస్తున్న తమ్ముడి అడ్రస్ కూడా ఇచ్చింది.

ఆ అడ్రస్‌ల కాగితం తీసుకుని వాళ్ళు 'టెలిగ్రాంయిస్తాం'' అంటూ వెళ్ళిపోయారు.

(మిగతా 2వ పేజీలో)

నివేదిత వరండాలో స్తంభానికి చేరగిలబడి కూర్చుంది. పిల్లలిద్దరూ ఒడిలో నిద్రపోయారు. పక్కన భర్త శవం! మెల్లగా ఈ వార్త తెలిసి ఇరుగూ, పొరుగూ వాళ్ళు వచ్చి చూసి వెళ్ళారు.

"ఏమైంది. ఎలా పోయాడు." అడిగారు.

"యాక్సిడెంట్ అయింది."

'అయ్యో పాపం. ఒట్టి మనిషివి కూడా కాదు. ఎంత కష్టం వచ్చింది." అన్నారు.

మామూలుగా నివేదిత ఇరుగూ పొరుగూ వాళ్ళతో అంతగా కలవదు. తన పని, భర్త, ఇల్లు ఇదే ఆమె లోకం.. తెల్లవారింది. పనిమినిషి వచ్చి కాసేపు కూర్చుని వెళ్ళిపోయింది.

మధ్యాన్నం అయింది. ఊరి నుంచి ఎవ్వరూ రాలేదు. సాయంత్రం అయింది. శవానికి చీమలు పడ్తున్నాయి. పక్కింటాయన వచ్చాడు.

"ఎవ్వరూ రాలేదేమిటి?"

"తెలియదా మా నాన్న సుస్థీ మనిషి."

"శవాన్ని తీయాలి కదా"

"అవును తీయాలి"

ఆయన వెళ్ళి నలుగురిని పిలుచుకువచ్చాడు. వాళ్ళే శవదహనం ఏర్పాటు చేసారు. ఆనంద్ పుట్టిన రోజుకి తెచ్చిన కొత్తబట్టలు శవంమీద కప్పారు.

శవాన్ని తీసుకు వెళ్ళిపోయారు. పక్కింటావిడ సాయంత్రం వచ్చింది. నివేదితని స్నానం చేయించింది. ఏమిటో తతంగాలు జరిగిపోతున్నాయి. నివేదిత మనసు మూగపోయిన వీణలా శరీరానికి జరుగుతున్న క్రియలు వింతగా చూస్తోంది. అందులో అనుభవం లేదు. అనుభూతి లేదు. శరీరం మనసు రెండుగా విడిపోయిన క్షణాలవి.

నివేదిత అలాగే కూర్చుండిపోయింది.

ఇదేమిటి! ఇలా అయిందేమిటి. గాలివానకి ఒక పెద్ద చెట్టు క్షణంలో కూలిపోతుంది. కానీ ఆ చెట్టుని ఇక ఏం చేయలేం. దానికడ్డం పడిందని, వేగంగా మున్సిపాలిటీ వాళ్ళు వచ్చేస్తారు. గొడ్డళ్ళు పలుగులు పడితే ఆ చెట్టు క్షణంలో వునికిని కోల్పోయి, అక్కడ దాని నామరూపాలు కూడా వుండవు. జీవితం కూడా ఇంతే కాబోలు. దేనికోసం ఏదీ ఆగదు. ఇది ఒక నిరంతర స్రవంతి. ఈ మనుష్యులు కలిసి ప్రయాణాలు అంతే. మళ్ళీ ఎవరి గమ్యం వారిదే. జీవితాంతం తోడూ నీడగా కలిపి వెళ్ళగలం అనుకోవటం ఒక భ్రమ. భార్యాభర్తలు అయినా అంతే. తల్లిదండ్రులు, సంతానం అయినా అంతే.

నివేదిత ఈ అనుభవం జీర్ణించుకోలేక పోతోంది. ప్రసాద్ లేకుండా తను ఈ అభం, శుభం తెలియని చిన్న పిల్లలతో, అతిత్వరలోనే ఈ ప్రపంచంలోకి రావటానికి వుబలాటపడ్తున్న మరో పసికందుతో!

(మిగతా 2వ పేజీలో)

ఇంతలో తలుపు శబ్దం అయింది. తలతిప్పి చూపింది. ఎదురుగా బక్కచిక్కిన ఆకారం, తండ్రి, అసలే సున్నీ మనిషి! దానికితోడు ఈ వార్త ఆశనిపాతం అయివుంటుంది.

ఆయన ప్రాణం ఆ శరీరంలో ఏ మూలన వుందో అన్నంత అర్ధనాకారిగా వున్నాడు.

అయితేనేం: ప్రాణంగల మనిషి. తన బాధని అర్థంచేసుకునే మనిషి.

"నాన్న!" నివేదిత చెయి చాచింది.

ఆయన చప్పున దగ్గరకు వచ్చాడు. ఆయాసపడ్తు "ఇదేమిటమ్మా. ఇంత దారుణం జరిగిందేమిటమ్మా."

"నాన్న!" నివేదిత బావురుమంది. ఆ కళ్ళల్లో నుంచి దుఃఖం వరదలై పొంగింది.

"నువ్వు ధైర్యం తెచ్చుకోవాలమ్మా, పిల్లలకోసం అన్నాడాయన.

నివేదిత తలవూపింది.

పదవరోజునే నివేదిత ప్రసవం అయింది. తండ్రి పిల్లల ఆలనా, పాలనా చూశాడు.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-31

భర్త పోవటం, పిల్ల పుట్టటం అతి త్వరగా జరిగిపోయినాయి.. ఒ జీవి నశించటం! మరో ప్రాణి వుద్భవించటం!

ఒకే వారంలో తన ఇంట్లో తన జీవితానికి ఆలంబన లాటిది పెళా పెళా విరిగి కూలిపోయింది. మళ్ళీ ఆ శిధిలపు ముక్కలని పెనవేసుకుంటోంది మరో చిన్నారి బంధం. అది అతి లోతుగా తను విడదీయలేనట్టుగా వుంది.

బ్రతుకే శిధిలం అయినా, తను భరించక తప్పదు. ఈ ప్రపంచంలో మేడల్లో పట్టుపరుపులమీద పవ్వళించే సుఖ పరులే కాదు. పూరిగుడిసెల్లో ఎండకి ఎండి, వానకి తడిసే వారూ బ్రతుకుతున్నారు. ఆరోగ్యవంతులూ బ్రతుకుతున్నారు. అనారోగ్యవంతులు, అవయవలోపం కలవారూ బ్రతుకుతున్నారు. సమర్థులు, తెలివిగలవాళ్ళు, ఫలాన రీతిగా బ్రతకాలి అని నిర్ణయం చేసుకొని ఆ నిర్ణయానికి తగిన రీతిగా బ్రతుకుని మలుచుకుంటారు.

వాళ్ళు అదృష్టవంతులు!

కానీ కొంతమంది, కంతమందేమిటి చాలా మంది భగవంతుడు ప్రసాదించిన ప్రసాదంలా, తమికి దొరికిన జీవితం జీవిస్తారు, వాళ్ళు సామన్యులు. వాళ్ళకి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేదు, బ్రతకటమే వారి పని.

నివేదిత హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చింది. ఈ ఇంట్లో ప్రసాద్ మాటలు, కేకలు అంతర్థానమైనాయి. వాటి కోసం అలవాటుగా చెవులు రిక్కించి పరధ్యాసగా వినే నివేదితకి, చిన్నారి కంఠం కేర్ కేర్‌మనే కొత్త శబ్దం అలవాటవుతోంది. మెల్లగా పాప సంరక్షణ ఒక వ్యాపకంగా గడుపుతోంది.

(మిగతా 2వ పేజీలో)

ఊరునుంచి అన్నగారు, తమ్ముళ్ళు వచ్చారు. "ఇక్కడ ఒక్కదానివీ వుండి ఏం చేస్తావు, మా దగ్గరికి వచ్చి వుండు ఒక ఆర్నెల్లు నా దగ్గర, ఒక ఆర్నెల్లు తమ్ముడి దగ్గరా గడుపు" అన్నాడు అన్నగారు.

నివేదిత మాట్లాడలేదు.

"అన్నయ్య చెప్పింది నిజమేనమ్మా! నువ్వు వయసులో ఈ చిన్న పిల్లలతో వంటరిగా వుండటం మంచిది కాదు అన్నయ్య నీడన పడివుంటే బాగుంటుంది.."

నివేదిత ఊరుకుంది.

అన్నగారు బైలుదేరుతూ అడిగాడు. "ఏమంటావు టికెట్లు బుక్ చేయించమంటావా."

నివేదిత తల అడ్డంగా తిప్పింది.

తన పరిస్థితి వాళ్ళకి తెలుసు. చిన్న పిల్లలు. తనకి పెద్దగా చదువు లేదు. ప్రసాద్ సంపాయించిందీ వెనుక వేసి లేదు. "టికెట్లు బుక్ చేయించమంటావా!" ఏం ప్రశ్న "టికెట్లు బుక్ చేయించాను, పద" అంటే తను తప్పకుంబా బైలుదేరేది. అఇనా అన్నయ్య మనస్తత్వం తనకి యదా! చిన్నప్పటి నుంచీ అంటీ ముట్టనట్లుగా వుండేవాడు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-32

పెళ్ళి అయిన తర్వాత ఎంతసేపూ తన భార్య, పిల్లలు అమ్మ ఎలాగూ పోయింది. రోగిష్టి నాన్న ఒక్కడూ వుంటే వచ్చి తన దగ్గర వుండమని అనడు.

"వద్దు అన్నయ్యా, రాను!" అంది.

"సరే నీ ఇష్టం. తర్వాత అన్నయ్య అనలేదు అని నన్ను అంటే మాత్రం నేను వూరుకోను." అతను ఖచ్చితంగా చెప్పేశాడు.

"ఎప్పుడూ అనను." అంది.

"అదేమిటమ్మా. నువ్వు బైలుదేరు." అన్నాడు తండ్రి.

"వద్దు నాన్నా! ఎప్పటికయినా నేను ఒంటరిగా బ్రతకాల్సిన దాన్ని! అది ఇప్పటి నుంచే మొదలు పెడితే మంచిది. నేను, ఈ ముగ్గురు పిల్లలు ఎక్కడ వున్నా వారిని విసిగించటమే అవుతుంది. "కష్టమో, నిష్టూరమో, నా పిల్లల పెద్దయేవరకూ ఇది నాకు తప్పదు."

"కానీ డబ్బు..."

"అదే! ఏదో ఒకటి ఉద్యోగం చేసుకొని వాళ్ళని పోషించుకోవాలి.

"తమ్ముడికి నువ్వంటే ఇష్టమేగా. వాడి దగ్గర వుండు."

"నీకు తెలియదు నాన్నా! వాడి ఇష్టం అలాగే వుండాలి. నా కాపురం భారం వాడిమీద పడేస్తే అది కాస్తా చచ్చిపోతుంది."

"ఆడపిల్లవి ఒక్కదానివీ..."

(మిగతా 2వ పేజీలో)

"అదిగో! ఆ బేలతనం నూరిపోసే మాటలే వద్దు నాన్నా! అన్నయ్యవాళ్ళ సంసారం నిలదొక్కుకోవటానికి ఎంత కష్టపడ్డాడు! తమ్ముడు ఉద్యోగం కోసం దూరదేశం వెళ్ళిపోయాడే! వారికి మాత్రం నీ దగ్గర వుండాలని వుండదూ! కానీ వారి జీవితావసరాలు అలాంటివి. ఆడపిల్లేమిటి, మగపిల్లవాడేమిటి! జీవితంలో బాధ్యత మీదపడ్డే ఇద్దరూ ఒకటే! నా అదృష్టం బాగుంటే, ఆయనకి అలాంటి ప్రమాదం వచ్చేది కాదు. నన్ను ఇంకేమీ అనకు. నేను ఎక్కడికీ రాను." ఖచ్చితంగా చెప్పేసింది.

అన్నదమ్ములు వెళ్ళిపోయారు. పెద్దన్నగారు ఉత్తరం వ్రాసారు. "గోపాలరావ గార్కి ఆడపిల్లలు లేరు. శాంతని పెంచుకుంటారుట, ఇచ్చెయ్యి. నీకు ఒక ఆడపిల్ల వుందిగా, లోటు వుండదు."

నివేదిత జవాబు వ్రాసింది. "నా పిల్లల్లో ఎవరినీ ఎవరికీ ఇవ్వను. వాళ్ళని వదిలి క్షణం కూడా వుండను! నేను బ్రతికేది వాళ్ళకోసం."

అన్నగారు మళ్ళీ జవాబు వ్రాయలేదు.

తండ్రి నివేదిత దగ్గరే వుండిపోయారు.

పిల్లలందరికీ సరైన పోషణ జరగటం లేదు. ఆర్థికపరమైన ఇబ్బందులు కృంగదీస్తున్నాయి! ఒకసారి ఆనంద్ శాంతికి బాగా జ్వరం వచ్చింది. అసలు ఆ ఇద్దరూ చచ్చిపోతారనే అనుకొంది. నివేదిత రాత్రివేళ వాళ్ళ మంచందగ్గర చేరగిలబడి కూర్చునేది!

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-33

వాళ్ళు మళ్ళీ బ్రతుకుతారా! తనని "అమ్మా" అని పిలుస్తారా! వీళ్ళని కూడా భగవంతుడు ఎత్తుకు పోడు కదా! నివేదితకి భయం వేసేది! వీళ్ళు చచ్చిపోతే తను బ్రతుకదు. వీళ్ళని బ్రతికించుకోవటం తనవల్ల అయ్యేట్లు లేదు! అర్ధరాత్రి వేళ్ళ వాళ్ళ మంచంమీద తల అనించి గుండెలు పగిలేలా ఏడుస్తున్న నివేదితని ప్రశాంతి వచ్చి "అమ్మా! ఎందుకే ఏడుస్తున్నావు. తమ్ముడికి చెల్లెలికి జ్వరంగా వుందనా. తగ్గుతుందిలే." అని తల్లిని పట్టుకుని ఆరిందిలా ఓదారుస్తుంటే, నివేదిత కూతురిని పట్టుకుని బావురుమంది.

వారం రోజులు చావు నివేదితని బెదిరించి, భయపెట్టి, ఆట పట్టించి, చివరకి దయతో విడిచి వదిలేసినట్లుగా, ఆ ఇంట్లో ఎవ్వరికీ అసకారం చేయకుండా వెళ్ళిపోయింది.

పిల్లలకి కాస్త తగ్గింది.

అర్ధనాకారులలాగా వున్న వారిని చూసి తండ్రి 'పోనీ వీళ్ళని అదేదో హాస్టల్లో వుచితంగా భోజనం పెడ్తారట. అక్కడికి పంపిద్దామా" అన్నాడు.

నివేదిత వులిక్కిపడింది. పిల్లలిద్దరినీ గట్టిగా పొదివి పట్టుకుంది. భయంగా చూస్తూ, "వద్దు నాన్నా! వద్దు. వీళ్ళని నేను బ్రతికించుకోలేకపోతే, ఇంత విషం ఇచ్చి చంపేసి, నేను చచ్చిపోతాను! అంతేగాని, అలా పంపను. నేను వీళ్ళకి జన్మనిచ్చాను! వాళ్ళకి రెక్కలు వచ్చేవరకూ, చూడాల్సిన బాధ్యత నాది! నేను బ్రతికివుండగా అనాథల్లా వదలలేను." అంది.

(మిగతా 2వ పేజీలో)

తండ్రి ఆమె ఆవేశానికి బెదిరిపోయాడు.

నివేదితకి ఒక నర్సరీలో వుద్యోగం వచ్చింది. జీవితం చాలా తక్కువే! అయినా ఫర్వాలేదు. ఇల్లు కాస్త గడుస్తుంది.

నివేదితకి గుర్తు లేకపోయినా, ఆమె వయసు, అందం ఇరుగు, పొరుగుకి ఆకర్షణగానే వుండేది! ఒకసారి ఎదురింట్లో అద్దెకివుండే ఒక బ్రహ్మచారి ఉత్తరం వ్రాసాడు. "రోజా నువ్వు నా కలలోకి వచ్చి నన్ను వేధిస్తున్నావు. ఆ పిల్లల్ని ఎక్కడున్నా వదిలెయ్. నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. నాకు బ్యాంక్‌లో ఉద్యోగం. కాకినాడలో మాకు పొలం, ఇల్లు వున్నాయి. నేను ఒక్కడే కొడుకుని. మా అమ్మ తప్ప నా కెవ్వరూ లేరు."

నివేదిత ఆ ఉత్తరం చదవగానే సరాసరి వెళ్ళి అతని తలుపు తట్టింది.

అతను బైటికిరాగానే, అతని జుట్టుపట్టి వంగదీసి, అతని చెంపమీద ఎడా, పెడా కొట్టింది. అందరూ మూగారు. నివేదిత ఉత్తరం చించి అతని ముఖంమీద కొట్టి వచ్చింది.

కొంతమంది అతన్ని "నీకు బుద్ధిలేదుటయ్యా! పిల్లలుగల దానికి అలా వ్రాయటం" అంటూ మందలించారు. ఇంకా కొంతమంది "ఆ! వ్రాస్తే మాత్రం మరీ అంత పొగరా. తప్పేముంది, అడిగాడు. ఇష్టం లేకపోతే చెప్పాలి. అలా కొట్టటమా!" అన్నారు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-34

"అది ఫోజు." అన్నారు ఇంకోరు.

నివేదిత కావాలనే ఆ గలాభా చేసింది. ఇంకోసారి, ఇంకెవ్వడూ తనపట్ల అలాంటి ప్రయత్నం చేయరు! నిజంగానే మళ్ళీ ఎవ్వరూ సాహసించలేదు. పైనుంచి ఇరుగూ, పొరుగూ ఆడవారు ప్రశంసించారు. అతను తలెత్తలేక ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయాడు!

ఆ తర్వాత ఏడాదికి తెల్సింది. అతను ఒక భర్తపోయి డబ్బున్న అమ్మాయిని చేసుకున్నాడట. ఆ అమ్మాయిగాక, ఇంకొకావిడ స్టూడెంట్‌తో సంబంధం వుంది! ఆ భర్త పోయిన అమ్మాయి కిరసనాయిలు పోసుకుని కాల్చుకుని చచ్చిపోయింది! చచ్చేట్టు కొట్టేవాడట!

ఈ వార్త వినగానే నివేదిత ఒళ్ళు జలదరించింది! తనని భగవంతుడు కాపాడినంత ఆనందం కలిగింది. కాస్త బలహీనత చూపిస్తే, రవంత ఆశపడితే, జీవితాంతం నరకం అయివుండేది!

తనకి ప్రసాద్‌తో పెళ్ళి అయింది. అది పెద్ద ప్రేమవివాహం కాకపోవచ్చు! దానితో తను స్వర్గసుఖాలు అనుభవించకపోవచ్చు! అనీ ఆ పెళ్ళివల్ల రత్నాలులాంటి పిల్లల్ని జీవితం తనకి ప్రసాదించింది. ఈ పిల్లలవల్ల ఆ పెళ్ళికి ఎంతో విలువ వచ్చింది!

(మిగతా 2వ పేజీలో)

నివేదిత జీవితంలో మరో అధ్యాయం ప్రారంభం అయింది. పిల్లల ఆలనా, పాలనా చూడటం! వుద్యోగం! రాత్రివేళ ప్రయివేటుగా పరీక్షలకి కట్టే చదువు! క్షణం తీరదు. బాధపడటానికి, లోటు చూసుకుని కృంగిపోవటానికి టైమేలేదు. పిల్లలే ఆమెకి సర్వస్వం! పిల్లలే స్నేహితులు! పిల్లలే లోకం! వారికి చదువులో సాయం చేయటం, ఇంట్లో పాఠాలు నేర్పటం ఆమెకిష్టం.

వాళ్ళని పెద్దవాళ్ళుగా చూస్తుంది! తను చేసే ప్రతి పనీ వాళ్ళకి చెబుతుంది. భోజనాల దగ్గర అందరూ కలిసి కూర్చోవాల్సిందే! ఒకరు రాకపోతే మిగతా అందరూ వేచి చూస్తారు. ఆ ఇంట్లో ఒక వ్యక్తి లేకపోతే, మిగతా అందరూ ఏదో లోపం ఫీలవుతారు! నివేదిత వాళ్ళని కలిపి పెంచిన తీరు అది! తను వాళ్ళతో కలిసి పోయిన బంధం అది!

ఆనంద్ని నివేదిత ఎప్పుడూ, "నువ్వేరా నాయనా ఈ ఇంటికి పెద్ద."" అనేది.

ఆనంద్కి తనమీద బాధ్యత వున్నట్టు అనడపడ్డాడు. ఇంటికి ఎవరైనా వస్తే 'కూర్చోండి అమ్మను పిలుస్తాను" ఆరిందలా కుర్చీవేసి, మర్యాదచేసి, తల్లిని పిలుస్తాడు. ప్రశాంతి 8వ సంవత్సరం నుంచే ఇంట్లో తల్లికి పనిలో సాయం చేసేది. ఇప్పుడైతే మరీను. తల్లి కదలవద్దని పనంతా తనే చేస్తుంది. ఆఖరిది శాంతి చిలిపితనం ఎక్కువ. ఎప్పుడూ ఏదో ఒకటి అల్లరిచేస్తూ జోక్స్వేస్తూ అందరినీ నవ్విస్తూ వుంటుంది. చూస్తుండగానే పిల్లలు ఎదిగిపోయారు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-35

కాలేజి చదువులకి వచ్చారు. నివేదిత పిల్లల మనస్తత్వం అర్ధంచేసుకొని, వారికి తగిన చదువులే చెప్పించింది. ఆనంద్‌కి ఎలా వచ్చిందో! ఎప్పుడో సముద్రం, ఓడలు, ఆనంద్ ఫ్రెండ్ ఒక అతనికి ఇదే పిచ్చి. ఇద్దరూ కలిసే చదివేవాళ్ళు. ఇదరూ స్వంత అన్నదమ్ములకంటే మిన్నగా ఒకరంటే ఒకరు ప్రాణప్రదంగా వుంటారు. జీవితంలో ఇద్దరూ కలిసి ఒకే వృత్తి చేపట్టాలని ఆనంద్ వచ్చి నేవీ గురించి చెబితే కాదనలేదు! ఎదిగే జీవితాలు వాళ్ళవి. వాళ్ళ ఇష్టంగానే జరగాలి అని ప్రోత్సహించింది.

ఒకసారి ప్రశాంతి కాలేజీ నుంచి ఒక స్నేహితురాలిని తీసుకువచ్చింది.

"అమ్మా! ఎవరిని తీసుకు వచ్చానో గుర్తుపట్టగలవా?" అంది.

వచ్చిన అమ్మాయి దాదాపు ప్రశాంతి వయసే వుంది. నివేదిత గుర్తుపట్టలేకపోయింది.

"ఎవరు?"

"రమ! మాధవరావుగారి అమ్మాయి. మన డాడితో పనిచేసారే."

"ఊ! మాధవరావుగారు ఎందుకు గుర్తుండరు. కల్లో లేపి చెప్పినా తెలుస్తుంది. నివేదిత గభాల్న రమ చేయి పట్టుకుని దగ్గరకు తీసుకుంది.

"మీరు ఇప్పుడు ఎక్కడ వున్నారమా!" అంది ఆత్మీయంగా,

"నేను హాస్టల్‌లో వుంటున్నానండీ" అంది.

'హాస్టల్లోనా! అమ్మగారెక్కడ వున్నారు."

"మెడ్రాస్‌లో"

(మిగతా 2వ పేజీలో)

"మీ తమ్ముడు విజయ్..."

"బెంగుళూరులో చదువుతున్నాడు."

"అలాగా! అమ్మగారిని అడిగానని చెప్పు"

రమ చెప్పింది. "అమ్మ ఎప్పుడోగాని రాదు. వచ్చినా హడావిడి. క్షణం తీరదు. ఎప్పుడూ పని! పని! పని!"

"పనా! అమ్మ ఏమైనా వుద్యోగం చేస్తోందా!"

"పనా! అమ్మ మోడల్‌గా చేస్తోంది. సినిమాల్లో కూడా ఛాన్సులు వస్తున్నాయి. అమ్మని మోడల్‌గా పెట్టి చిన్న చిన్న ఎడ్వర్టయిజ్‌మెంట్స్ తీస్తుంటారు. వాటికోసం బొంబాయి, ఊటీ, సిమ్లా వెళ్తుంటుంది. మా అమ్మ ఫోటో చూపించనా!"

బాగ్‌లోలో నుంచి తీసి చూపించింది! నివేదిత కళ్ళజోడు పెట్టుకొని చూసింది. ఈ అమ్మాయి హేమేనా! జీన్స్ వేసుకుంది! కళ్ళకి పెద్ద కళ్ళజోడు పెట్టుకుంది! పొట్టి జుట్టు! పట్టపురానిలా వుంది.

రమ చాలాసేపు కూర్చుంది! ప్రశాంతితో కలిసి భోజనం చేసింది. "ఇక్కడ ఎందుకోగాని, నాకు చాలా బాగుంది. ఆంటీ! తరచు వస్తుంటాను సుమా! వచ్చినప్పుడల్లా భోజనం చేస్తాను" అంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-36

తప్పకుండా రా! అంది నివేదిత. రమలో మాదవ రావుగారి మంచితనం స్పష్టంగా ఆ స్వభావం కన్పిస్తోంది.

కాలేజీ వార్షికోత్సవం అయింది. దానికి అధ్యక్షురాలిగా హేమ వచిచంది. ప్రశాంతికి చదువుల్లోనూ, శాంతికి ఆటల్లోనూ వచ్చిన ప్రెజంటేషన్స్ అందించింది.

ప్రేక్షకుల్లో కూర్చున్న నివేదితకి హేమ చాలా వేరుగా అనిపించింది. చెప్పినా గుర్తు పట్టలేనంత వ్యత్యాసం వుంది.

చివర్లో ఫొటోలు తీస్తుంటే శాంతి, ప్రశాంతి "మా మమ్మీని తీసుకువస్తాం మేడమ్" అంటూ తల్లిని లాక్కువచ్చారు.

హేమ, నివేదిత ఒకరిని ఒకరు చూసుకొన్నారు.

"నువ్వా! అంది. 22 సంవత్సరాలలలో నీలో కాస్త కూడా మార్పు రాలేదేమిటి అంది. ఆ కంఠంలో హేళన వుంది.

"మీరు చాలా మారారు సుమా!" అంది నివేదిత చిరు నవ్వుతో.

"ఆఫ్‌కోర్స్. అందరూ అదే అంటుంటారు." హేమ భుజా లెగరేసింది. "వీళ్ళు మీ పిల్లలా" అంది.

నివేదితకి మెలుకువ వచ్చేసరికి తెల్లవారింది. విమల అప్పటికే స్నానం చేసి, తయారై వెళ్ళిపోతోంది. "నాకు సావిత్రి దగ్గర కాస్త పనుంది. అందుకే త్వరగా వెళ్ళిపోతున్నాను. కాఫీ కలిపి వుంచాను, తాగు." అనేసి వెళ్ళిపోయింది.

(మిగతా 2వ పేజీలో)

నివేదిత లేచింది. ఎదురుగా పిల్లల ఫొటోలు తృప్తిగా ఆ ఫొటోలని చూసింది. మనసంతా మంచిగంధం పరిమళంలాంటి ఆనందం! ఎనలేని తృప్తి! ముఖం కడుక్కుని వంటగదిలోకొచ్చి కాఫీ తాగింది.

కాఫీ తాగుతూ ఎందుకో యధాలాపంగా వంటగది అంతా కలియచూసింది. అక్కడ అన్ని సామాన్లు వున్నాయి. శాంతి, ప్రశాంతి, ఆనంద్ వద్దన్నా ఏదో ఒకటి తెచ్చి ఇంట్లో అలంకరించి వెళ్తూనే వుంటారు.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది!

వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా కూరలబుట్ట దించుకుంటూ రత్తమ్మ కనిపించింది.

"కూరలు వద్దు" అంది.

"వద్దా! మీరు తీసుకుని నాలుగు రోజులు పైగా అయింది. ఏమిటమ్మా అసలు భోజనం చేయటం మానేశారా. లేదు. ఆ రోజు తీసుకున్నవి ఉన్నాయి. ఒక్కదాన్ని కదా! ఏం ఖర్చు అవుతాయి?"

ANDHRAVILAS

"పిల్లలు శెలవలకి వస్తారా?"

"ఆ!"

"అప్పుడుగాని నాకు డబ్బు రాదు. త్వరగా వస్తే బాగుండు." కూరలమ్మి తట్ట నెత్తిన ఎత్తుకుంటుంటే నివేదిత సాయం చేసింది.

"పోనీలే! ఒక క్యాలీప్లవరివ్వు" అంటూ తట్టలోంచి తీసుకుని డబ్బులు తెచ్చియిచ్చింది.

"చల్లగా వుండమ్మా. నీ చేయి మంచిది. ఈ రోజు కూరలన్నీ ఇట్టే అయిపోతాయి. " అంటూ దీవించి వెళ్ళింది.

నివేదిత లోపలికి వచ్చి క్యాలీప్లవర్ ఫ్రిజ్‌లో పెట్టింది. అక్కడ బటానీ, చిక్కుడు, క్యాబేజి, క్యారెట్ ఇంకా వున్నాయి. ఆ కూరలు కదలవు, ఖర్చు అవవు! విమల సాధారణంగా బైటనే కొలీగ్స్‌తోటి భోజనం చేస్తుంది. తను ఒక్కతై! ఒక్కొక్కసారి బైట తింటుంది. లేకపోతే, యాపిల్స్, బ్రెడ్డు తినేస్తుంది.

పిల్లలు టేబిల్ దగ్గర సందడిగా వుంటే, తనకి తెలియకుండానే ఎక్కువ తింటుంది. వచ్చి డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుంది. ఆ కుర్చీల్లో పిల్లలు కలకలలాడుతున్నట్లే వుంది.

నివేదితకి ఆ ఒంటరితనం విసుగు వచ్చేస్తోంది! తనకి ఇంకా త్వరగా వార్ధక్యం వచ్చేస్తే బాగుండు అనిపిస్తోంది. ఎప్పుడూ పిల్లలు, వాళ్ళ పన్లతో సందడిగా, క్షణం విరామం లేకుండా రోజులు ఇట్టే గడిచిపోయినాయి. ఇప్పుడు పిల్లలకి ఎవరి జీవితాలు వాళ్ళవి అయినాయి. తనకి ఒంటరితనం!

(మిగతా 2వ పేజీలో)

ఇది మరో భుతంలూ తనని మెల్లమెల్లగా మింగటానికి కోరలు చూపిస్తూ, గోళ్ళు చాస్తూ వస్తున్నట్లుగా అన్పిస్తుంది. ఏం చేసుకోవాలి ఈ టైమ్‌ని.

అంతా ఖాళీ! నాది అనే పనిలేని జీవితం.

తనకి ఈ విశ్రాంతి అవసరం లేదనిపిస్తోంది! ఈ స్థబ్దత తన ప్రాణం తీసేట్టుంది. తనకి సందడి కావాలి.

ఏం చేయాలి! అక్కడికీ విమలని కలుపుకొంది. పిల్లలు వచ్చి వెళ్తూనే వుంటారు.

పిల్లల్ని పెంచి పెద్దచేసినది! ఆ విద్యుక్తధర్మం నెరవేర్చటంలో తను ఏమాత్రం అలక్ష్యం చేయలేదు! కానీ ఇదేమిటి! తన జీవితంలో ఏదో వెలితి! నేను ఏం పొందాను అనే ప్రశ్నార్థకం? జీవితం అంటే ఇంతేనా? ఇంతకంటే ఇంకే కావాలి. అసలు ఇంతకంటే ఇంకెవరికి మాత్రం ఏవుంటుంది. అనే నిగ్గతీయటం. మనసంతా దో అర్థంలేని ఆలోచనలు ఏం చేస్తున్నా అర్థంగాని తర్కం. పోనీ పిల్లల దగ్గర వుంటే, ఎంతసేపు పిల్లలు! పిల్లలు! ఎక్కడ కూర్చున్నా పిల్లల గురించి. ఆలోచనలే.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం- 38

తను ఒక్కతే కూర్చుంటుంది. కానీ మనసు వాళ్ళదగ్గర తిరుగుతూ వుంటుంది! నివేదితకి తనకి తనే ఒక ఖైదీగా అన్పిస్తుంది! ఖైదీ అంటే అంతేగా! శరీరం ఒక గదికి పరిమితం. అక్కడ నుంచి కదలలేక బందీగా వుంటుంది. మనసు మాత్రం స్వేచ్ఛగా, ఎక్కడ కావాలంటే అక్కడ తిరిగి వస్తుంది!

విశ్రాంతిగా వుండటంతో నివేదితకి మామూలుగా వుండే అలసట పోయింది. ఆరోగ్యం ఇంకా చక్కబడింది. నివేదితకి హఠాత్తుగా ఇంకో నలుగురు పిల్లలు వుండి, వారిని పెంచి పెద్దచేసే పని వుండే బాగుండు అన్పించింది. పెళ్ళి అయింది. పిల్లలు పుట్టి పెరిగారు. వారి జీవితాలు వాళ్ళని అయినాయి.

ఇప్పుడు జీవితం తని నిలదీస్తోంది. నిన్ను అంటుకొని ఉన్న నా సంగతేమిటి! నాకేం తృప్తి ఇచ్చావని నిలదీస్తోంది. నివేదిత సమాధానం చెప్పుకోలేకపోతోంది. ఇంతకంటే ఇంకేం కావాలి! అని ఒకే ఒక ప్రశ్నతో జీవితాన్ని నోరు మూయించాలని చూస్తోంది. కానీ సాధ్యం కావటం లేదు. నిజం చెప్పు. సరిగ్గా ఆలోచించు. ఇంతకంటే ఇంకేం లేదా! అంటోంది జీవితం ఎదురు ప్రశ్న వేస్తూ!

ఇంకేం లేదు! సంవత్సరాలు గడిచి, మదిమి నన్ను శక్తి హీనురాలిని చేసేవరకు ఇది ఇంతే!

నివేదిత డైనింగ్ టేబిల్ దగ్గర నుంచి లేచి వెళ్ళి స్నానం చేసింది. బ్రెడ్ తిని పాలు తాగింది. 9-30 గాకుండానే భార్గవ దగ్గరికి బైలుదేరింది.

(మిగతా 2వ పేజీలో)

ఈ కాలక్షేపం లేకపోతే తనకి బోర్‌కొట్టి ఇంకా చచ్చిపోయి వుండేది! అనుకోసాగింది. భార్గవ గుర్తుకు రాగానే నివేదిత పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి! తనే ఇలా అనుకుంటుంటే అతను ఏం అనుకోవాలి! అతని జీవితంలో పుస్తకాలు తప్ప ఇంకేం సందడి లేదు. పెళ్ళి ఎరగడు, పిల్లల గురించిన అనుభూతులు లేవు.

నివేదిత వెళ్ళే సరికి పత్రిక ఆఫీసులో ఇంకా చాలా మంది రాలేదు. గాస్‌డోర్ తెరుచుకుని భార్గవ క్వార్టర్స్ వైపు వెళ్ళింది.

అక్కడ నౌకరు కన్పించాడు.

"అయ్యగారు లేరు." అన్నాడు.

"లేడా! ఇంత పొద్దుటే ఎక్కడికి వెళ్ళారు."

"వాళ్ళ సిస్టర్ వచ్చింది. వెళ్ళారు."

"అవును."

నివేదిత వెళ్ళి లైబ్రరీలో కూర్చుంది. అక్కడ అతను ఫైల్స్ పుస్తకాలు సర్దింది. నిన్న వ్రాసిన కాగితాలు టైప్ చేసింది.

ఇంతలో తలుపు చప్పుడైంది.

నివేదిత తలెత్తి చూసింది.

"హలో. గుడ్ ఆఫ్టర్ నూన్"

"వెంటనే చల్లటి మంచినీళ్ళు కావాలి, పెద్ద గ్లాసుతో అన్నాడు, కుర్చీలో కూర్చుని టై వదులు చేసుకుంటూ...

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-39

నివేదిత టైప్‌చేయటం ఆపి, ఫ్రిజ్ తెరిచి మంచినీళ్ళు తెచ్చి అందించింది.

"పొద్దుటే ఎక్కడికి వెళ్ళారు?"

"ఓహ్! అరో పెద్ద గొడవ" అన్నాడు.

"గొడవా!" నివేదిత కళ్ళలో ప్రశ్నార్థకం కన్పించింది.

"మా సిస్టర్ వచ్చింది! తన కూతురు అంటే నా నీస్, స్లీపింగ్ పిల్స్ తిని సూయిసైడ్ చేసుకుంది! పోలీసులు, డాక్టర్ రిపోర్టులు, ఒకటే..!" అతను తల వెనక్కి ఆనించి కళ్ళు మూసుకున్నాడు.

"ఈ రోజుల్లో ఈ ఆత్మహత్యలు బాగా ఫాషన్ అయిపోయింది. బొత్తిగా బాక్‌బోన్ లేని జనరేషన్." అన్నాడు. ఆ కంఠంలో విసుగు స్పష్టంగా కన్పిస్తోంది.

"వెరీ సెన్సిటివ్ జనరేషన్ అని ఎందుకు అనుకోరు." అంది.

"వాళ్ళకి వాళ్ళు అపకారం చేసుకోవడం సెన్సిటివ్ అంటావా?"

"ఖచ్చితంగా. ఇదివరకటివాళ్ళు ఎదుటివాళ్ళకి అపకారం చేసేవాళ్ళు! ఇప్పటివాళ్ళు వాళ్ళకి వాళ్ళే అపకారం చేసుకుంటున్నారు. లేకపోతే ఏమిటీ ఈ త్రాగుడు, డ్రగ్స్! ఈ ఆత్మహత్యలు."

"నేను నీతో వాదించలేను బాబూ! ఎందుకంటే, నీది చాలా పక్షపాత వైఖరి! నీ పిల్లలమీద ఎటాచ్‌మెంట్స్ వల్ల, ఎప్పుడూ యంగర్ జనరేషన్‌వైపే ఆలోచిస్తుంది! నాకు అలాంటి హాంగోవర్స్ లేవు. అందుకే డిటాచ్‌డ్‌గా ఆలోచిస్తాను."

(మిగతా 2వ పేజీలో)

"మీ వీన్ ఎందుకు చచ్చిపోవాయింది." అడిగింది టైప్ చేయటానికి కూర్చుంటూ.

"ఏముంది! తల్లితో పడదు."

"ఎందుకని?"

"ఆవిడ ఇష్టం వచ్చినట్లు ఆవి వుంటుంది. వాళ్ళకి తల్లి అంటే లక్ష్యం లేదు. అదొక బ్రోకెన్ హోమ్!"

"దానికి బాధ్యులు ఎవరు అంటారు. తల్లా! పిల్లలా?"

"నన్నడిగితే ఇద్దరూ! ఆవిడకి పిల్లలమీద ప్రేమ లేదు! ఎంతసేపూ తన స్వార్థం! తన శరీరం! తన సుఖం వాళ్ళకి తల్లిపట్ల సానుభూతి లేదు! అయ్యో! చిన్న వయసులో నాన్న పోయాడే! అమ్మ ఒంటరితనం భరించలేక ఏదో చేసి వుంటుందిలే అనే అవగాహన లేదు. మళ్ళీ తెలివి తేటలు తక్కువా! వూరిని, దేశాన్ని ముంచేసే తెలివితేటలు!"

"అలాంటి కుటుంబం, ముక్కలు అవటం మొదలుపెట్టగానే, ఎవరైనా చనువు తీసుకుని, ఆ అభిప్రాయభేదాలు చక్కదిద్దాలి. మీ సిస్టర్ అంటున్నావు. నాకు తెలిసినంత వరకూ.." "లేరంటావు. అంతేగా. నా స్వంత సిస్టర్ కాదు. కజిన్. మా పిన్ని చచ్చిపోతే మా అమ్మ పెంచింది."

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-40

"చనువా? బాప్‌రే! అసలు ఆ మనిషి అంటేనే నాకు విసుగు, నిజం చెప్పాలంటే భయం! నా మాట మంచితనాన్ని పిండేస్తుంది. ఇంత చెబుతానా ఎదురుగా అన్నయ్యా ఇది కావాలి అంటే లేదు అనలేను. రమ విషయంలో నేను హేమకి ఎప్పుడో వార్నింగ్ ఇచ్చాను. తను నా మాట లక్ష్యపెట్టలేదు.

టైప్‌రైటర్‌కి కాగితాలు బిగిస్తున్న నివేదిత వులిక్కిపడి తిరిగి చూసింది.

"రమా! హేమా! అంటే..."

"అవును. మా సిస్టర్ పేరు హేమ! కూతురు పేరు రమ.."

నివేదిత టైప్‌రైటర్ వదిలేసి లేచి అతనికి అభిముఖంగా వచ్చింది. "అంటే.. అవిడ భర్త పేరు.. మాధవరావేనా.."

"ఎగ్జాక్ట్లీ! ఆయన జీప్ యాక్సిడెంట్‌లో పోయాడు!

ఆయనకీ పడేది కాదు. ఒకటే గొడవ. అప్పుడే సర్దిచెప్పలేక వచ్చేవాళ్ళం."

"భార్గవా! నీకు తెలుసా!"

"ఏమిటి?"

"నా భర్త ఆ మాధవరావుగారు ఒక దగ్గరే పనిచేసే వారు. అదే జీప్‌లో ప్రయాణం చేస్తూ అదే యాక్సిడెంట్‌లో అదే టైమ్‌లో ఈయన కూడా పోయారు."

"వాట్!" భార్గవ కళ్ళు తెరిచాడు.

(మిగతా 2వ పేజీలో)

"అవును, అనాటికి ప్రశాంతి, రవి చిన్నపిల్లలు, శాంతి కడుపులో వుంది."

"నిజంగానా! అయితే నీకు హేమ బాగా తెలిసి వుండాలి."

"బాగా తెలుసు." అంది.

ఇంతలో ఫోన్ మోగింది.

నివేదితవైపు చూస్తున్న భార్గవ చెయిచాచి టేబిల్ మీద వున్న ఫోన్ తీశాడు.

"హలో! భార్గవ హియర్..."

ఆ పలకటంలో అతని కంఠం ఇంకా మంద్రస్థాయిలో మృదుగంభీరంగా వుంటుంది. నివేదితకి అది చాలా ఇష్టం.

భార్గవ ఫోన్‌లో కాసేపు విన్నాడు.

తర్వాత అన్నాడు. "హేమా! నువ్విలా హిస్టీరికల్ అరిస్తే ప్రయోజనం ఏం లేదు. ఆ పోలీస్ ఆఫీసర్ జగమొండి ఎవరి మాటా వినడు. నేను చెప్పి వచ్చాను. తనకికి తోచిన సాయం చేస్తానన్నాడు. మనం వత్తిడిచేస్తే మొదటే చెడుతుంది." అతని కంఠం మామూలుస్థాయి వదిలి బిగ్గరగా అయింది. "హేమా, నువ్విలా అనటం ఏమీ బాగాలేదు. నీకు కష్టం వస్తే నేను చూస్తూ కూర్చున్నాననటం చాలా ఘోరం. నేనిప్పుడే అతన్ని కలిసి వచ్చాను. అతను ఫోన్ చేస్తానని అన్నాడు. అది తెలుసుకున్న తర్వాత నీకు ఫోన్ చేద్దామని అనుకున్నాను. హేమా! ప్లీజ్, నువ్వు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నావు. హేమ.." అతను ఒక్క క్షణం ఫోన్ పెట్టేస్తూ "మైగాడ్" అన్నాడు.

"నివేదిత అతనివైపే చూస్తోంది.

"హేమకి పిచ్చెక్కినట్లుంది. కూతురుది ఆత్మహత్య కాదని ఋజువుచేయాలని, పరపతి అంతా వినియోగిస్తోంది. కానీ ఆ పోలీస్ ఆఫీసర్ని, హేమ ఫ్రెండ్ అనినాష్ ఒకసారి ఇన్సల్ట్ చేశాడు. ఆ కోపం పట్టుకుని అతను కక్ష సాధిస్తున్నాడు అంటుంది. నాకు తెలిసినంతవరకూ ఆ పోలీస్ ఆఫీసర్ రజనీకాంత్ అలాంటివాడు కాదు మరి." అతను సాలోచనగా అన్నాడు.

నివేదిత టైప్‌రైటర్‌కి కాగితాలు బిగిస్తోంది. భార్గవ కాసేపు అశాంతిగా అటూయిటూ చూశాడు. చేత్తో గడ్డంమీద రాచుకున్నాడు.

"ఓ హెల్! టేబిల్‌మీద పిడికిలితో బాదాడు. వెంటనే లేచి కారు తాళాలు తీసుకుని, నివేదిత దగ్గరకి వెళ్ళి రెక్కపట్టి లేవదీస్తూ "త్వరగా రా. మనం ఇక్కడ నుంచి ఎటయినా వెళ్లాం. ఇప్పుడు హేమ వచ్చిందంటే నానా గొడవ చేస్తుంది. ఆ రజనీకాంత్ దగ్గరకి వెళదాం రమ్మంటుంది." అని అన్నాడు.

నివేదిత లేస్తూ "ఇప్పుడా! ఎక్కడికి వెళ్లాం" అంది.

"ఎక్కడికో అక్కడికి. ఏం పనిలేదు. వూరికే అలా తిరుగుదాం" అన్నాడు.

ఇద్దరూ బైటకి వచ్చారు. భార్గవ నౌకరుతో "హేమమ్మ గారు వస్తే నేను పనిమీద వెళ్ళాను, ఎప్పుడు వస్తానో తెలియదు అని చెప్పు" అన్నాడు.

ఇద్దరూ బైటకి వచ్చేసారు. కారులో బైలుదేరారు. అతను గమ్యం తెలియనట్లు డ్రైవ్ చేస్తున్నాడు.

పబ్లిక్ గార్డెన్‌లో కూర్చుందామా" అంది.

"ఉహూ"

"టాంక్‌బండ్."

"ఉహూ!"

(మిగతా 2వ పేజీలో)

అతను డ్రైవ్ చేస్తూనే వున్నాడు. ఒకచోట ఆపి పెట్రోలు పోయించుకొన్నాడు.

"నాకు ఆకలేస్తోంది!" అంది నివేదిత.

"నాక్కూడా."

"ఏదయినా హోటల్‌కి వెళదామా!"

"వెళ్ళవచ్చు. కానీ హేమకి దొరికితే కష్టం. నేను ఎట్టి పరిస్థితిలో సాయంకాలం వరకూ హేమ కంటికి కనిపించకూడదు."

నివేదిత ఆలోచించింది.

"అయితే మా ఇంటికి వెళ్దాం. అక్కడ భోజనం చేయవచ్చు."

"ఓ.కే. గుడ్ ఐడియా!" అతను తలతిప్పి నిష్ఠూరంగా చూశాడు. ఇంత ఆలస్యంగా చెబుతావేం. ఇందాకే చెబితే అప్పుడే వెళ్ళేవాళ్ళంగా!" అన్నాడు. "ఎటు దారి చెప్పు" అన్నాడు.

నివేదిత చెప్పింది!

కారు అటు మళ్ళింది.

ఇద్దరూ నివేదిత ఇంటికి వచ్చారు. నివేదిత తాళం తీసి లోపలికి వచ్చింది. భార్గవ కారుని వరండా పక్కన పార్కు చేసి వచ్చాడు.

నివేదిత ఎయిర్‌కూలర్ ఆన్ చేసింది.

"హా! ఎంత హాయిగా వుంది." అన్నాడతను.

'భార్గవా కాఫీ తాగుతావా!"

"వోర్తీయస్ట్ వెల్‌కమ్!" అన్నాడు.

నివేదిత వెనక్కి తిరిగి వచ్చింది అతను చిన్నప్పుడు కూడా ఇలాగే అనేవాగే అనేవాడు. అతని నోటి నుంచి సాధారణంగా వచ్చే ఊతపదం.

భార్గవ నవ్వాడు. "నీకు గుర్తుందా!"

నివేదిత లోపలికి వెళ్ళింది. అతను అక్కడ కూర్చొని ఫోటో ఆల్బం తిరగేశాడు. పిల్లలని, చిన్నప్పటి నుంచీ రక రకాల వయసులో వారి ఫోటోలు వున్నాయి.

నివేదిత లోపలికి వెళ్ళింది. అతను తాగాడు.

"భోజనం ఏం తింటావు."

"ఏదయినా సరే."

"కేలీఫ్లవర్ తింటావా!"

"ఓ! ఐ లైక్ ఇట్."

నివేదితకి కొడుకు గుర్తుకు వచ్చాడు. నవ్వుకొంటూ లోపలికి వెళ్ళింది.

అరగంటలో అన్నం, సాంబారు, కూర చేసింది. అప్పడాలు వేయించింది. టేబిల్‌మీద సర్ది ఇవతలకి వచ్చింది. అక్కడ మంచంమీద భార్గవ నిద్రపోతున్నాడు.! మంచి నిద్ర! సుఖమైన నిద్ర!

నివేదిత అతని వైపే చూస్తూ అక్కడ కుర్చీలో కూర్చుంది. అతను అలా మంచంమీద పడుకొంటే మనసంతా ఎలాగో వుంది.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

అతను వులికిపాటుగా లేచాడు.

నివేదిత వెళ్ళింది. పోస్ట్‌మాన్. శాంతి బొంబాయి నుంచి ఉత్తరం వ్రాసింది. అక్కడే విప్పి చదివేసింది.

(మిగతా 2వ పేజీలో)

భార్గవ కళ్ళు నులుముకుంటూ "నిద్రపోయానా సారీ! రాత్రంతా నిద్రలేదు!" అన్నాడు.

'భోజనం చేస్తావా" అంది.

"ఓ! రెడీ" అన్నాడు పొట్ట తడుముకొంటూ.

ఈతను వ్యాయామం చేయడు. కానీ చిత్రంగా అతనికి పొట్టలేదు. అతని శరీరంలో సోమరిపోతు తనం వల్ల వచ్చే లావులు లేవు.

ఇద్దరూ టేబిల్ దగ్గర కూర్చున్నారు. నివేదిత వడ్డించింది. అతను కాలీఫ్లవర్ కూర ఇష్టంగా తిన్నాడు. 'బాగుంది" అంటూ తనే మళ్ళీ వడ్డించుకున్నాడు.

ఇంతలో విమల వచ్చింది. నివేదిత పరిచయం చేసింది.

విమల ఎక్కడికో వెళ్ళాలట. అందుకని త్వరగా వచ్చేసింది.

"ఏదయినా సినిమాకి వెళ్దామా!" అన్నాడతను

నివేదిత తలవూపి, బట్టలు మార్చుకోవటానికి వెళ్ళింది.

నివేదిత వచ్చేసరికి విమల, అతను పాలిటిక్స్ గురించి ప్రస్తావిస్తున్నారు.

"మీరు కూడా రండి" అన్నాడతను.

"ఇంకోసారి, తప్పకుండా." అంది విమల.

నివేదిత బైలుదేరింది.

దారిలో అడిగింది. 'రమ నీ మేనకోడలు కదా! చచ్చి పోయినందుకు బాధగా లేదా."

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-43

"ఆ అమ్మాయి భవిష్యత్తు అలాటిదే ఏదోనని నాకు అన్పించేది వాచాలత్వం ఎక్కువ. అబద్ధాలు సునాయాసంగా ఆడేస్తుంది. తల్లి దగ్గరే బెదురులేదు. నివేదితా..." అతను కాస్త ఆగి, "అదొక విషవలయం" అన్నారు.

"ఏది..."

"రమ జీవితం."

"రమని చేస్తే జాలేస్తుంది. ఒక విషవలయంలో చిక్కుకొంది. హేమ ఫ్రెండ్ అవినాష్ అని ఒక అతనున్నాడు. అతను మొదట హేమని మోడల్‌గా ఎంకరేజ్ చేసాడు. బాగా వుంది. అది అందరికీ తెలుసు. హేమ అతనూ రహస్యంగా పెళ్ళి చేసుకున్నారని అందరూ అంటారు. నిజం దేవుడికి తెలియాలి. అవినాష్‌తో తిరగటానికి స్వేచ్ఛకోసం, హేమ పిల్లల్ని హాస్టల్లో పెట్టింది. కొది సంవత్సరాలు బాగానే తిరిగారు. ఒకసారి రమ శలవులకి వచ్చినప్పుడు, అవినాష్ చూసాడు. రమ అంటే అతనికి వ్యామోహం వచ్చింది. మోడ లింగ్‌కి రమ శరీరం ఇంకా బాగా వుంటుందని అన్నాడు. హేమ మండిపడింది. రమని అతని కంటికి ఎదురుగా రాకుండా కట్టడి చేసింది. అవినాష్ తలుచుకుంటే మరని కలుసుకోలేడా. హాస్టల్‌కి వెళ్ళి రహస్యంగా కలుసుకోసాగాడు. రమకి తల్లికి ఎదురు తిరిగేలా చేసాడు. ఇది చూసి హేమకి పిచ్చెక్కింది.

రమ ప్రవర్తన నచ్చలేదు అనుకుంది. కానీ రమ వెనుక అవినాష్ వున్నాడని తెలియగానే నిశ్చేష్టురాలు అయింది. అవినాష్ తెలివిగా హేమని ఒంటరిగాన్ని చేసాడు. విజయ్ అసరా ఎవ్వరికీ లేదు. రమకి ఇదంతా తెలియదు. కూతురిని ఆ బ్రూట్ నుంచి రక్షించుకోవడం కోసం హేమ ఇదంతా చెప్పేసింది.

(మిగతా 2వ పేజీలో)

ఆ ఘర్షణ నా ఎదుటే జరిగింది. కానీ రమకి నచ్చ చెప్పాలని చూసాను. కానీ రమ మనసు నీరుకారిపోయింది. 'దీని కంతటికీ కారణం నువ్వే! నువ్వే! అంటూ హేమని తిట్టింది. "నీ కూతురిగా పుట్టడం నా దురదృష్టం" అంది. రమ బ్యాగ్ తెలిరి కాగితాలు చూపించింది. రమ, అవినాష్ రిజిష్టర్ మేరేజ్ చేసుకున్నారు!

ఈ కాగితాలు చూడగానే హేమ కళ్ళు తిరిగి పడిపోయింది. రమ హాస్టల్‌కి వెళ్ళిపోయింది. రమ హాస్టల్‌కి వెళ్ళిపోయింది. అప్పుడే హాస్టల్ గదిలో ఫాన్‌కి వురేసుకోవటానికి చూసింది. కానీ రూమ్‌మేట్స్ రక్షించారు. నేను వెళ్ళాను. ఎంత నచ్చచెప్పినా లాభం లేక పోయింది! నా దగ్గరకొచ్చి వుండమని అన్నాను! రానంది. తల్లి పేరు ఎత్తలేదు. హేమ కూడా ఈ సంఘటనకి పిచ్చిదానిలా అయింది. నేను వెళ్ళే నన్ను పట్టుకుని ఏడ్చింది.

"అన్నయ్యక్క నువ్వే చెప్పు! నాకు ఇష్టంలేని పెళ్ళి చేసారు. మాధవరావుకి నాకు మొదటి రాత్రి నుంచి అభిప్రాయ భేదాలే, కానీ జాగ్రత్తపడే లోపలే ఇద్దరు పిల్లలు పుట్టేసారు. నా చిన్న వయసులోనే ఆయన పోయారు. నాకు పేరు, డబ్బు వస్తుందని ఆశపడ్డాను, నా జీవితం నా ఇష్టం అనుకొన్నాను! దానికి నేను ఇంత ప్రతిఫలం చెల్లించాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు." అంది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-44

"హేమా, జీవితంలో ఎవరైతే అందం, ఆకర్షణ, ముఖ్యం అని వాటికి విలువ ఇస్తారో, గ్లామర్ పేరు అని నమ్ముతూ బ్రతుకుతారో, వాళ్ళకి అవి ఎప్పుడో ఒక సారి 'ఎండమావులు వెంట పరుగు' అని తెలియక తప్పదు. ఆ పరుగులో కొంతమంది డబ్బు, కొంతమంది వయసు, కొంతమంది ఇల్లు, పిల్లల్ని పోగొట్టుకుంటారు. మనిషికి చాలా అసంతృప్తుల నుంచి పెళ్ళి, పిల్లలు సేద దీర్చటం జరుగుతుంది. కానీ పెళ్ళి, పిల్లలు లోటుని, ఈ ప్రపంచంలో ఏ గ్లామరు, ఏడబ్బు ఏ ఆకర్షణ తీర్చలేదు. ఎందుకంటే పెళ్ళి, పిల్లలు అనే బంధంలో జీవితానికి ఒక ఆధారం వుంటుంది.

ఎటు తిరిగినా మనిషి ఇంటికి చేరుకోవచ్చు! ఆ ఇల్లు అనేది ఒక స్థిరత్వాన్ని, నిశ్చింతని ఇస్తుంది. ప్రతి మనిషీ జీవితంలో ఈ ఇల్లు పట్ల చాలా శ్రద్ధ తీసుకోవాలి. ఇది లేకపోతే బ్రతుకు బజారుపాలే! నేను వున్నాను. నా విషయం చూడు. నేను చదువులో నా సాటి వారికంటే మిన్నగా ఎప్పుడూ వున్నాను. కానీ నా జీవితంలో పెళ్ళి అనేది నాకే దక్కలేదు. నాకిది ఎప్పుడూ లోటుగానే అన్పిస్తోంది. నువ్వు ఇప్పుడు చేయాల్సింది ఇలా ఎందుకు అయిందీ అని బాధపడటం కాదు. ముందు ఏం చేయాలి! రమ గాయపడిన మనసుని ఎలా సేదదీర్చాలి. అది ఆలోచించు". అన్నాను.

హేమ సరేనంది.

రమని తీసుకుని ఎక్కడికో వెళ్ళే ప్రయత్నాలు చేస్తోంది.

ఇంతలో ఈ దారుణం జరగనే జరిగింది.

నివేదిత వింటూండి పోయింది.

(మిగతా 2వ పేజీలో)

కారు సినిమాహాలు వైపు వెళ్తుంటే, "వద్దు. ఇంటికి వెళ్దాం" అంది.

అతను టైమ్ చూసుకున్నాడు.

"సరే. ఈపాటికి హేమ వచ్చి వెళ్ళిపోయి వుంటుంది. మా ఇంటికే వెళ్దాం పద." అన్నాడు.

అతను అనుకున్నదే నిజం! హేమ వచ్చి వెళ్లింది. మెడ్రాస్ వెళ్తుందిట. పోలీసులు రమది ఆత్మహత్య అని నిర్ధారణ చేసారు. హేమ చీటీ వ్రాసిపెట్టి వెళ్ళింది.

కాలింగ్ బెల్ గణగణా మోగింది!

రాత్రి పొద్దుపోయి నిద్రపోయిన నివేదిత భారంగా కళ్ళు విప్పింది! పక్కనున్న టైమ్‌పీస్ చూసింది!

టైమ్ 5-20!

కాలింగ్‌బెల్ మళ్ళీ మోగింది!

ఇంత ఉదయంవేళ ఎవరు వస్తారు! పాలమనిషి 6 గంటలు అయితే తప్ప రాదు. నివేదిత కప్పుకున్న రగ్గుతీసి, నైట్ గవున్ బెల్ట్ ముడేసుకుంటూ వెళ్ళి తలుపుతీసింది.

"ఎదురుగా విమల!

"పక్కనే ముద్దులు మూటగట్టేట్టున్న ఆరు సంవత్సరాల పిల్లాడు.

"ఓ!!" అంది ఆశ్చర్యంగా, ఆనందంగా చూస్తూ.

విమల సూట్‌కేస్ పట్టుకొని లోపలికి వచ్చింది. ఆ కుర్రాడు రాలేదు. నివేదిత వంక అనుమానంగా, భయంగా చూస్తూ నిలబడ్డాడు.

"వాసు! లోపలికి రా." అంది విమల.

వాసు రాలేదు.

"రా! లోపలికి, ఆంటీకి నమస్తే చెప్పు." అంది.

వాసు చెప్పలేదు.

"అదుగో! ఆ మొండితనమే వద్దన్నాను." అంది విమల కసురుతున్నట్టుగా.

వాసు భయంగా, బిక్కముఖంతో చూస్తున్నాడు.

నివేదిత ఒక అడుగువేసి గుమ్మందాటి బైటకి వచ్చింది.

'హలో! గుడ్ మార్నింగ్! నీ పేరు వాసా! పేరు ఎంత బాగుంది." అంది.

వాసు బెదురుకళ్ళతో చూస్తున్నాడు.

"రమ్మంటుంటే నీక్కాదూ!" విమల వచ్చి రెక్కపట్టి లోపలికి లాక్కువచ్చింది.

నివేదిత విమల మోటుగా ప్రవర్తించిందనిపించింది.

కొడుకుని లోపలికి తీసుకువచ్చి అక్కడ కుర్చీలో కూలేసి, ముడిపిన్నులు లాగుతూ, "అబ్బా నివేదితా! మా అమ్మ చచ్చిపోవటం కాదుగానీ, నా చావుకి వచ్చింది అనుకో! వాడిని గారాబంతో ఒట్టి మొండివెధవని చేసింది.

(మిగతా 2వ పేజీలో)

ANDHRAVILAS

వాడికిష్టం అయిన వాళ్ళతో ఎన్ని కబుర్లు చెబుతాడో తెలుసా? వెధవకి పొట్టనిండా కబుర్లే! ఇష్టంలేకపోతే ముంగిలా ఇక నోరు మెదపడు. చస్తున్నా! ఆ రోజు టెలిగ్రాం రాగానే ఆ పట్టున పరుగెత్తాను! అక్కడ నుంచి లీవ్ ఎక్స్‌టెంట్ చేసాను. వీడిని ఏం చేయాలో తోచలేదు. అక్కడనే ఆ ఊళ్ళోనే వున్న మా చెల్లెలు వుంచుకుంటుందేమోనని చూసాను. ఆవిడ గార్కి ఎలాగూ నలుగు పిల్లలు. వాళ్ళలో ఒకడుగా వుంచుకోవచ్చుగా. నెలనెల డబ్బు పంపిస్తానన్నాను. మగపిల్లాడేగా. ఏం చేయాలి. కానీ అట్టిపెట్టుకోనంది."

విమల పెట్టెతెరిచి టూత్‌బ్రష్, పేస్ట్ తీసుకుంటూ, 'పై నుంచి నాకు ఒకటే లెక్చర్లు, ఎవరి పిల్లల్ని వాళ్ళే పెంచుకోవాలిట, బోడి సలహా! ఆ మాత్రం, నాకు తెలియదా. నేను కూడా తనులాగానే మొగుడి మాటలకి డూడూ బసవన్నా అనాలి అంటుంది. వాళ్ళింట్లో రెండు రోజులుండేసరికి నాకు కంపరం పుట్టిందంటే నమ్ము!

అది భార్య పేరుతో ఒక బానిస కంటే హీనమైన బ్రతుకు బ్రతుకుతోంది. ప్రతిదానికీ మొగుడి పెత్తనమే! చివరికి అది కట్టుకునే చీరలు కూడా, అతనికి నచ్చిన రంగులు, డిజైన్లే! అదేమిటి అంటే, నేను బ్రతికేది ఆయనకోసం కదా అంటుంది. ఛి... ఛి..! ఏం ఆడవాళ్ళు బాబూ! నా చెల్లెలు అని చెప్పుకోవటానికి సిగ్గుగా వుంది." విమల మళ్ళీ చిన్న బ్రష్ తీసి, దానిమీద పేస్ట్‌వేసి, వాసు చేతిలో పెట్టి, "రా. ముఖం కడుక్కుందువుగాని." అని బాత్ రూమ్‌లోకి వెళ్ళింది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-46

వాసు తల్లి కుర్చీలో కూలవేసిన వెంటనే లేచి, మంచం పక్కన తలవంచుకుని నిలబడ్డాడు. తల్లి పేస్ట్ వేసిన బ్రష్ చేతిలో పెట్టి ఆమె అటు వెళ్ళగానే అది క్రింద గిరాటు కొట్టి, ముఖం ముడుచుకొని చూడసాగాడు.

బాత్‌రూమ్‌లో విమల ముఖం కడుక్కుంటూ, 'నివేదితా! అక్కడికి ఈయనగారు వేంచేసారు." అంది.

'అలా!" అంది నివేదిత.

'ఈయనగారు' అంటే విమల భర్త శంకర్రావు అని అర్థం.

అతన్ని ఎప్పుడూ 'ఈయనగారూ, ఆయనగారూ అంటూ వుంటుంది. ఆ అనడంలో రవ్వంత హేళన, విదిలింపు విన్పిస్తూ వుంటుంది.

'ఏమన్నాడు?' అంది నివేదిత.

పక్క సర్దుతూ, 'ఏముంది. మామూలు పాఠమే! నేను వుద్యోగం మానేయాలిట! మా మరిదిచేత, చెల్లెలి చేత కూడా నాకు హితవచనాలు చెప్పించాడు. ఇదివరకంటే మీ అమ్మ వుంది. పిల్లాడిని చూసింది. ఇప్పుడెవరు చూస్తారు.

అని నస మొదలు పెట్టారు. ఆ సంగతి మీకు అనవసరం అన్నాను. అంతగా నీమీద అంత ప్రేమే వుంటే, మీ వుద్యోగం ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోండి." అన్నాను.

'ఏమన్నాడు మరి?"

(మిగతా 2వ పేజీలో)

"ఏముంది! థ మామూలే! నాతో చెప్పనైనా చెప్పకుండా రైలెక్కేసాడు. జన్మలో ఇక నా ముఖం చూడనని అన్నాడని మా చెల్లెలు చెప్పింది. చూడకపోతే భయం అనుకున్నాడేమో.

విమల ముఖం తుడుచుకుంటూ బైటకి వచ్చింది.

అక్కడ నిలబడిన వాసుని, అతను పారేసిన టూత్ పేస్ట్‌ని మార్చి మార్చి చూసింది.

'ఏమిటా పని. ఎందుకలా పారేసావు." అంటూ గద్దించింది.

వాసు తలెత్తలేదు.

'ముందు అది తీస్తావా లేదా.' అంది.

వాసు కదలలేదు. మెదల లేదు.

'నీకే చెప్పేది." హెచ్చరించింది.

వాసు కదలలేదు.

"వచ్చానంటే వీపు వాయిస్తాను."

అయినా వాసు కదలలేదు. నోట్లో వేలు పెట్టుకొని క్రిందకి చూస్తున్నాడు.

విమల దగ్గరకి వచ్చి వాడి వీపుమీద గట్టిగా ఫెడీఫెడీ మని రెండు వాయించింది.

ఒక్కసారిగా వాసు పెద్దగా ఏడుపు లంకించుకున్నాడు.

వాడి వరస చూస్తుంటే, ఏ సాకుతో ఏడుద్దామా అని ఎదురు చూస్తున్నట్టుగా వుంది.

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-47

"తీయ్! తీస్తావా లేదా." ఇంకోటి వేయబోతుంటే నివేదిత వచ్చి చప్పున విమల చేయి పట్టుకుని ఆపింది.

"నీకేమైనా పిచ్చా ఏమిటలా కొడ్తావు!"

"నాకు నిజంగానే పిచ్చి ఎక్కిస్తున్నాడు వీడు. చెప్పిన మాట వినవే వినడు."

"నాకు అమ్మ కావాలి! నేను అమ్మ దగ్గరకి వెళ్తాను. మా అమ్మ దగ్గరికి వెళ్తాను" వాసు క్రిందపడి కాళ్ళూ చేతులూ తన్నుకుంటూ ఏడవసాగాడు.

విమల దగ్గరకి వెళ్ళింది. వాసు విమల చేతిమీద గట్టిగా కొరికాడు.

'అబ్బా! వెధవా! కెవ్వున అరిచింది.

వాసు ఏడుపు ఆపటం విమల వల్ల కాలేదు.

నివేదిత దగ్గరకి వెళ్ళి బలవంతంగా ఎత్తుకుంది.

"అమ్మ దగ్గరికి నేను తీసుకువెళ్తానుగా! మీ అమ్మ ఎక్కడుందో నాకు తెలుసు. మరి! నిన్ను రమ్మనమని నాకు ఇప్పింది."

వాడు గిలగిలా కొట్టుకోవటం మానేసాడు. 'నిజంగానా!" అడిగాడు.

"నిజంగా! నువ్వు చక్కగా ముఖం కడుక్కుని, పాలు తాగి, స్నానం చేసి, మంచిబట్టలు వేసుకోగానే నేను తీసుకువెళ్తాను."

'అమ్మ నిజంగా అందా. నీకు తెలుసా?"

"ఊ! నాకు తెలుసు!" అంది.

ఇంతలో కాలింగ్‌బెల్ మోగింది.

వాసు అది శ్రద్ధగా విన్నాడు. 'అదేమిటి!"

(మిగతా 2వ పేజీలో)

"అది కాలింగ్‌బెల్. మనం లోపలవుంటే ఎవరైనా వస్తే అది మోగిస్తారు. ఎవరో వచ్చారు చూద్దామా?" అంటూ వాసుని ఎత్తుకునే వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా పాలకుర్రాడు నిలబడి వున్నాడు.

పాల ప్యాకెట్ ఇస్తూ "ఈ బాబు ఎవరు అమ్మగారూ!" అన్నాడు.

"విమలమ్మగారి కొడుకు."

"ఏమిటి! విమలమ్మగారికి కొడుకున్నాడా! ఆరికి అసలు పెళ్ళి అయిందా!" ఆశ్చర్యం ఆపుకోలేక అనేసాడు.

పాలతను వెళ్ళిపోయాడు.

"అదేమిటి!' పాకెట్టు చూస్తూ అడిగాడు వాసు.

'పాలు.'

'పాలా! గేదె ఏది!"

'లేదే. ఇక్కడ ఇలాగే తెస్తారు. కాలింగ్‌బెల్ చూస్తావా?" దగ్గరకు తీసుకెళ్ళి వాసు చేతితో నొక్కించింది.

వాసు ముఖంలోకి ఆసక్తి, ఆనందం వచ్చాయి.

నివేదిత లోపలికి వచ్చింది. పాలు లోపలపెట్టి వాసుకి పేస్ట్ ఇచ్చి బాత్‌రూమ్‌లోకి తీసుకువెళ్ళింది. వాసు బుద్ధి మంతుడిగా పళ్ళు తోముకున్నాడు. నివేదిత కూడా ముఖం కడుక్కుని వచ్చింది. నివేదిత వెంటే వచ్చాడు వాసు.

ANDHRAVILAS

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-48

విమల డైనింగ్ టైబిల్ దగ్గర కూర్చుంది. నివేదిత వంటింట్లోకి వెళ్ళింది. ఫిల్టర్‌లో రాత్రి డికాషన్ వేస్తుంది.

ఉదయం పాలు రాగానే ముఖం కడుక్కునే లోపల కాగితే కాఫీ తాగవచ్చు.

నివేదిత వాసుకి పాలు గ్లాసులో పోసి ఇచ్చింది.

"నీకు మా అమ్మ బాగా తెలుసా?"

'ఆ!!"

"ఇది మీ ఇల్లా."

"అవును."

"మా అమ్మ ఎక్కడికి వెళ్ళింది?"

"గుడికి. దేవుడి పూజ చేసి రావటానికి."

"నాకు చెప్పకుండా వెళ్ళిందే."

"అక్కడ చాలా సేపు పూజ చేయాలి. నువ్వు ఎంతో సేపు వుండలేవని."

నివేదిత కాఫీ తెచ్చి డైనింగ్ డైనింగ్ టేబిల్ దగ్గిర కూర్చున్న విమలముందు పెట్టింది.

విమల! ఏమిటా పిచ్చితనం!"

"ఎదురుగా వున్న నన్ను వదలి వాడు, మా అమ్మని అమ్మ అంటున్నందుకు."

"వాడి తప్పేం వుంది చెప్పు. వాడిని పసికందు అపుడు మీ అమ్మ దగ్గర వదిలేసావు. నువ్వు ఏడాదికో, ఆర్నెల్లకో ఒకసారి వెళ్ళి బొమ్మలు, బట్టలు ఇచ్చి నీ ప్రేమ చూపించి వచ్చే సేదానివి. వాడికి మీ అమ్మే అమ్మ అని తెలుసు. నువ్వు ఎవరో పరాయిదానివి అనుకుంటున్నాడు."

(మిగతా 2వ పేజీలో)

'మరి నీతో బాగానే మాట్లాడుగా!'

"దానికి కారణం ఏమిటి! నేను సహనంగా వాడు అడిగిన జవాబులు చెప్పటమేగా. నువ్వు నోరు తెరవటం ఆలస్యం. కసురుకుంటున్నావు! చెయి విదిలిస్తున్నావు. పిల్లాడు నీకు ఎలా చనువు అవుతాడు చెప్పు."

"నాకు విసుగు ఎక్కువే, కాదనను. అసలు నా జీవితం ఇలా అయిందేమిటి అని బాధగా వుంది."

"ఇప్పుడు అన్పిస్తోందా నీకు. నా జీవితం ఎలా వుంది విమలా! నువ్వు చేసుకున్నట్టే వుంది! నువ్వు మీ ఆయనతో పట్టుదల పోకుండా, పిల్లాడిని నీ దగ్గరే అట్టిపెట్టుకొని వుంటే, కనీసం పిల్లాడి కోసం అయినా, ఆయన ఈ వూరు ట్రాన్స్‌ఫర్ చేయించుకునే వాడేమో! పిల్లాడినే దూరంగా వుంచిన నువ్వు ఆయనని లక్ష్యపెట్టావా అని భయం కావచ్చు."

"నివేదిత! నువ్వు కూడా నన్నే అంటున్నావా!"

నివేదిత విమల భుజంమీద చేయి అనించింది. ఏమీ! నీకు ఎన్నిసార్లు చెప్పాను. నువ్వూ మీ ఆయనా ఏ స్పర్ధలయినా పడండి! కానీ వాసు! ఆ పసి హృదయానికి ఆసరా ఇవ్వవలసిన వయసులో మీరు ఇవ్వటం లేదు. వాసుకి ఇంకా పది సంవత్సరాలు వచ్చాయని అనుకో! అపుడు మీ అండ వాడికి అవసరమే లేదు.

అపుడు కావాలన్నా మీ దగ్గిర వుండడు! తల్లితండ్రులకీ.. పిల్లకి జీవితాంతం అనుబంధం పెంచేది, అది పటిష్టం చేసేది, ఈ 14 సంవత్సరాల వరకే! ఆ తర్వాత ఎడం అయినా ఫర్వాలేదు. వారికి పరిస్థితులు అర్థం చేసుకునే వూహ వస్తుంది! విమలా! నువ్వు ఆవేశపడనంటే ఒక్కమాట చెబుతున్నాను! నువ్వు మొన్నటి వరకు వాసుని దూరంగా, మీ అమ్మ దగ్గిర వుంచి చేసిన తప్పుకంటే, ఇపుడు ఎక్కువ తప్పు చేస్తున్నావు! నువ్వు హఠాత్తుగా వాడి బాధ్యత నీ మీద పడింది. ఇది ఎలా సమన్వయ పరుచుకోవటమా అని తపిస్తున్నావే తప్ప, ఆ చిన్నారి మనసు పడే తికమక అర్థం చేసుకోవటం లేదు.

నిన్నటివరకూ మీ అమ్మ వాడిని అతి గారాబంగా పెంచింది. ఆవిడ హఠాత్తుగా పోయింది. ఆ వాతావరణం, ఆ మనుష్యులు మాయమయారు. నీకు వాడి మీద మీ అమ్మకంటే ఎక్కువ ప్రేమ వుందని, ఆ పసిమనసుకి అర్థం అవటానికి టైమ్ పట్టదా? నువ్వు చికాకు తగ్గించుకొని చాలా సహనంగా వ్యవహరించాలి! నాకు కుదరదు అంటే జరగదు! ఒకసారి తప్పు చేసావు! ఇపుడు ఇంకో అవకాశం వచ్చింది! ఇపుడు ఇది కూడా జారవిడుచుకున్నావంటే, వాడు నీకు ఇక జన్మలో దగ్గిర అవడు."

విమల తలెత్తి నివేదిత వైపు చూస్తూ 'ఏమిటో నివేదితా! నేను ఇంత ఆలోచించలేను. నాకు కోపం ఎక్కువ. తొందరపాటుగా ప్రవర్తించి, ఆ తర్వాత గంటల తరబడి పశ్చాత్తాపపడతాను. ఒక్కోసారి నాక్కూడా అన్పిస్తుంది, వాసుని నేనే అర్థం చేసుకోవాలి అని. కానీ సహనం వుండదు. గంట బ్రతిమిలాడేకంటే, ఒక కసురుతో భయపెడితే, త్వరగా పని అవుతుందని నా అంచనా. ఆఫీసులో కూడా నాకు అదే బాగా అలవాటు. నీకు తెలుసుగా. ఆఫీసులో అందరూ నేనంటే గడగడలాడ్తారు."

(మిగతా 2వ పేజీలో)

"అది ఇంట్లో కుదరదు తల్లీ! ఎంత గొప్ప వాళ్ళయినా పిల్లలకి, నౌకర్లకి మాత్రం మామూలు మనుష్యులే అన్న సూక్తి నువ్వు వినలేదా!" అంది నవ్వుతూ.

విమల నిట్టూరుస్తూ లేచింది. 'థ్యాంక్ గాడ్! ఇంత క్రితం వాడి వరస చూస్తే ఈ జన్మకి ఏడుపు మానతాడని అనుకోలేదు! త్వరగా మానిపించావు. అంతేకాదు. పాలు కూడా తాగాడు."

దూరంగా నివేదిత మంచం ప్రక్కన వున్న టైమ్ పీసుని, పరీక్షిస్తున్న వాసుని చూస్తూ 'ఒరేయ్... పడేస్తావురా." అంటూ అరిచింది.

నివేదిత విమల కాలు తొక్కింది. 'అదిగో! అదే వద్దన్నాను."

విమల నిస్సహాయంగా చూసింది. తర్వాత 'ఓ! మర్చిపోయాను" అని గొంతు మార్దవంగా పెట్టి, "నాయనా! వాసు! పడేస్తావమ్మా. అది ముట్టుకోకు." అంది బ్రతిమలాడుతున్నట్టుగా.

"అలా దారికి రా." అంది నివేదిత.

10 గంటలు అయింది. విమల వెళ్ళిపోయింది. నివేదిత వెళ్ళేటప్పుడు, 'నువ్వు వెళ్ళిపోతావు. వాడిని ఏం చేయాలి." అంది.

"ఆఫీసుకి వెళ్ళి మళ్ళీ శలవు పెట్టిరా." అంది నివేదిత.

"అమ్మో! లీవా! నా లీవ్ అంతా అయిపోయింది. ఇక లాస్ ఆఫ్ పే అవుతుంది."

"ఏం ఫర్వాలేదు. నువ్వు ఇప్పుడు డబ్బు కూడబెట్టి ఎవ్వరికీ జమీలు ఇవ్వనవసరం లేదు. మాట్లాడకుండా రా. నేను 11 గంటల వరకూ వుంటాను. నువ్వు వచ్చిన తర్వాత వీడిని అప్పచెప్పి వెళ్తాను." అంది.

విమల వెళ్ళింది.

"అక్క ఎక్కడికి వెళ్ళింది." వాసు అడిగాడు. వాడు విమలని 'అక్కా' అనే పిలుస్తాడు. మొదట్లో మురిపానికి పూరు కున్నారు. ఇక అదే అలవాటు అయిపోయింది! విమలకి ఆ పిలుపు పెద్ద అభ్యంతరం వున్నట్టు లేదు! పట్టించుకోలేదు. 'ఆ! పిలుపులో ఏముందిలే" అనేది.

20 రోజుల క్రిందట విమల తల్లి పోయిందని టెలిగ్రాం రాగానే వెళ్ళింది. అక్కడ నుంచి ఒక ఉత్తరం వ్రాసింది. "ఈ వాసుని ఏం చెయ్యాలో తోచటం లేదు." అని బాధపడ్తూ వ్రాసింది. విమల వాసు విషయం ఒక సమస్యలా భావించటం నివేదితకి నచ్చలేదు.

వాసు నివేదిత దగ్గర చనువు అయాడు!

"మీ అమ్మ దేముడి దగ్గర పూజ చేయటానికి వెళ్ళింది. పూజ చేసేటపుడు ఎవ్వరితో మాట్లాడదు కదా. నిన్ను అల్లరి చేయకుండా నా దగ్గర వుండమంది." అని నివేదిత చెప్పిన మాటలు వాసు శ్రద్ధగా విన్నాడు. తర్వాత చిత్రంగా వాడి అల్లరి తగ్గిపోయింది. రోజా 'అమ్మ ఎప్పుడు వస్తుంది'.అని మాత్రం అడిగేవాడు. ఒక పనిపిల్లని మాట్లాడారు. నివేదిత, విమల ఇంట్లో లేనపుడు ఆ పిల్ల వాసుని చూస్తుంది. విమల ఎంత ప్రయత్నించినా వాసు దగ్గర అవటం లేదు.

విమలకి మొదట్లో ఇంటికి రాగానే, ఇంట్లో వాడు వున్నాడని గుర్తు వుండేది కాదు. ఏ ముఖమో కడుక్కుంటున్నప్పుటు వాడి మాట వినిపించేది.

(మిగతా 2వ పేజీలో

"అనినీ! కన్నవారికి వారి పిల్లలే స్వంతం! నాలాంటి బ్రహ్మచారులకి దేశంలో పిల్లలందరూ నా వాళ్ళే" అనేవాడు భార్గవ.

ఆ రోజున

భార్గవ, నివేదిత ఇద్దరూ వాసుని వెంట తీసుకొని షికారువెళ్ళి అపుడే తిరిగి వచ్చారు.

వాకిట్లో ఎవరో కూర్చుని వున్నారు.

చీకట్లో వరండాలో కూర్చుని వున్న వ్యక్తి సరిగ్గా కనిపించలేదు. నివేదిత 'ఎవరూ!" అంటూ లైట్ వేసింది. శంకరం లేచి నిలబడ్డాడు.

'మీరా! ఎపుడు వచ్చారు." అంది నివేదిత.

అతను లేచి నమస్కరించాడు.

నివేదిత భార్గవవైపు తిరిగి, 'భార్గవా! ఇతను విమల భర్త. శంకరం...' అంఢూట పరిచయం చేసింది.

పరిచయవాక్యాలు, పరస్పర నమస్కారాలు పూర్తి అయిన తర్వాత శంకరం, భార్గ ఎత్తుకొనివున్న వాసువైపు చేతులు చాచాడు. వాసు రాలేదు. ముఖం తిప్పుకొని భార్గవ మెడ కౌగలించుకున్నాడు.

శంకరం ముఖం చిన్నపోయింది. నవ్వు తెచ్చిపెట్టుకుంటూ, 'చూసారా! మీ స్నేహితురాలి నిర్వాకం. కన్నబిడ్డ స్వంతం తండ్రినే గుర్తుపట్టని స్థితి. నేను చాలా దురదృష్టవంతుడిని." అన్నాడు.

"లోపలికి రండి'. అంది నివేదిత తలుపుతీస్తూ.

ముగ్గురూ లోపలికి వచ్చారు.

కొద్దిసేపు కూర్చుని కబుర్లు చెప్పిన తర్వాత భార్గవ వెళ్తానని లేచాడు.

"నేను కూడా వెళ్తానండి." అంటూ శంకరం లేచాడు.

"అదేమిటి! వెళ్ళడానంటూ రేమిటి? విమల వచ్చే టైము అయింది. కూర్చోండి." అంది నివేదిత.

(మిగతా 2వ పేజీలో)

"అలా అనకండి. మీరు వచ్చి వెళ్ళిపోయారని తెలిస్తే తను చాలా బాధపడ్తుంది."

"బాధ! ఎవరి సంగతి చెబుతున్నారు మీరు,"

"విమల సంగతి."

"విమలకి బాధ కూడానా! ఒకరిని బాధపెట్టటం తప్ప, ఆవిడగారికి బాధపడటం తెలుసా! నేను కొత్త విషయం వింటున్నాను.

అతని వ్యంగ్యం నివేదిత ఖండించలేదు. కోపగించుకోలేదు. 'శంకరంగారు! మీరు దగ్గరగా వుంటే మా విమల గురించి చాలా సంగతులు తెలుస్తాయండీ. దూరంగా వుండి మీరు ఏదేదో ఊహించుకోవటం మీదే మీరు పొరపాటు" అంది.

"అనండి! మీరు కూడా నన్నే అంటున్నారా! అవును లెండి. ఎంతయినా మీరూ, మీరూ స్నేహితులు కదా!"

"అందుకే కదా! మీకు ఇంతగా చెప్పటం. అయినా నాకు తెలియక అడుగుతాను. మీరేమీ అనుకోనని అంటే ఒక చిన్నమాట. వాసుని ఇలా ఒక్కసారి వచ్చి ఒక్కక్షణం చూసి వెళ్లిపోతే సరిపోతుందంటారా?

"అంతకంటే, నేనేం చేయగలను?"

"తలచుకుంటే ఏదయినా చేయగలరు."

"ఏం చేయమంటారు. ఈ వూరు ట్రాన్స్‌ఫర్ చేయించుకోమంటారు. అంతేనా."

"ఊహు, ఆ మాట అనను! వాసుని మీరు దగ్గరకి తీసుకెళ్ళి అట్టిపెట్టకొండి.వ ఆడిని మాలిమి చేసుకోండి."

"ఆ మహాతల్లి ఒప్పుకోవద్దూ..."

'విమల ఒప్పుకునే దేమిటి! మీరు వాసుని తీసుకు వెళితే, విమల మీ దగ్గరకి వస్తుందని నా నమ్మకం." నివేదిత కాఫీ తెచ్చి ఇస్తూ అంది. అతను తాగుతూ ఆలోచనగా వుండిపోయాడు.

ఇంతలో విమల రానే వచ్చింది.

ఇంట్లో అడుగు పెట్టగానే వాసు ఎదురు పరుగెత్తి రహస్యంగా "అక్కా! కొత్త అంకుల్ వచ్చాడు." అని చెప్పాడు.

"కొత్త అంకులా! ఎవరు? నివేదితా! ఎవరు వచ్చారంట." అంటూ లోపలికి వస్తూ అక్కడ శంకరాన్ని చూసిన విమల హఠాత్తుగా ఆగిపోయింది! ముఖంలో ప్రసన్నత ఎగిరి పోయింది! బద్ధశత్రువుని చూసిన విరోధిలా ముఖం మాడ్చుకొని తన గదిలోకి వెళ్ళిపోయింది!

శంకరం పదినిముషాలు కూర్చున్నాడు.

విమల బైటకి రాలేదు! నివేదిత బేగ్ తీసుకొని, "ఇది మా పక్కింటి వారిది. తెచ్చి రెండు రోజులు అయింది. ఇచ్చి ఇప్పుడే వస్తాను" అని మెల్లగా అక్కడ నుంచి వెళ్ళిపోయింది.

"ఆంటీ! నేను వస్తాను." అంటూ వాసు వెంట వచ్చే "నువ్వు వుండమ్మా. నేనిపుడే వస్తానుగా." అంది.

"ఊ!! నేను వస్తాను." అంటూ వచ్చేసాడు.

నివేదిత కాదనలేకపోయింది. వాసుని ఎత్తుకొని వెళ్ళింది.

పావుగంట తర్వాత పక్కింటి మామితో కబుర్లు చెబుతున్న నివేదితకి తన ఇంట్లోంచి కేకలు వినిపించసాగినాయి.

(మిగతా 2వ పేజీలో)

మామి కిటికీలో నుంచి ఇంటివైపు చూస్తూ,

"మీ ఇంట్లో ఏమిటా కేకలు. అరుస్తున్నా రేమిటి. ఎవరు!" అంది అరాగా.

"విమలకోసం ఎవరో వచ్చారు. ఏమయింది! నేను వస్తాను." అంటూ గబగబా వాసుని ఎత్తుకొని వచ్చేసింది.

నివేదిత వచ్చేసరికి శంకరం, విమల ఇద్దరూ పెద్దగా అరుచుకుంటున్నారు.

"నేను వాసుని తీసుకుని వెళ్లాను! ఎవరు అడ్డం వస్తారో చూస్తాను" అంటున్నాడతను.

"ఎలా తీసుకు వెళ్తావో చూస్తాను! కాళ్లిరక్కొడతాను!" అంటోంది విమల.

"నీ పొగరు ఏ మాత్రం తగ్గలేదు."

"నేను బ్రతికి వుండగా తగ్గదు! నీ కాళ్ళ దగ్గరకి పడి వస్తానని కుక్కలా వుంటానని అనుకోకు."

"నేను ఛస్తేగానీ నీకు తెలిసి రాదసలు."

"ఇప్పుడు బ్రతికి వుండి సుఖం దోసిళ్ళతో నాకు తాగిస్తున్నావుగా!" వెటకారంగా అంది విమల.

"సుఖపడే సుడి మొహాన వుండద్దూ."

'నా సుడి సంగతి నువ్వే చెప్పాలా! నీ గత ఆలోచించుకో! వెళ్ళాం వుండి లేని వెధవలా."

"ఏమిటే వాగావు..!" ఈడ్చికొట్టాడు. విమల తిరిగి ఫెడేలున అతని చెంపమీద కొట్టింది. అతను బిత్తరపోయాడు.

వెంటనే కలబడినట్టుగా విమలమీద పడ్డాడు.

నివేదిత వచ్చేసరికి ఇద్దరూ పెనుగులాడుతున్నారు.

నివేదిత పరుగున వచ్చి ఇద్దరినీ విడదీసింది.

"ఛీ... ఛీ...! విమలా! ఇదేమిటి? శంకరంగారూ! ఇదేమైనా బాగుందా." అంది.

ఇద్దరూ ఆవేశంతో బుసలు కొడ్తున్నారు.

"పాపిష్టిదానా! జన్మలో నీ మొహం చూడను." అన్నాడు శంకరం ఆయాసంతో.

"చూడకపోతే ఫో! పీడ పోయిందని అనుకుంటాను.' అంది విమల జుట్టు సరిచేసుకుంటూ, విమలగాజులు బద్దలయినాయి. చేతికి రక్తం బొటబొట కారుతోంది. అది చూసి ఏడుస్తూ,, "నువ్వు నాకు మొగుడివా! నా పాలిట రాక్షసుడివి! ఇన్నాళ్ళకి వచ్చి నా రక్తం కళ్ళ చూస్తావా! శనివెధవా! నువ్వు ఛస్తే పీడా పోతుంది. హాయిగా విడోలా బ్రతకవచ్చు."

"విమలా! ఏమిటా మాటలు" నివేదిత అరిచింది.

"నివేదితగారూ! చూసారా! ఆ మాటలు విన్నారా! అసలు నేను ఈ ఊరు ఎందుకు వచ్చానో తెలుసా. ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయమని అడగటానికి! మా హెడ్ ఆఫీసులో ప్రయత్నం చేయటానికి వచ్చాను. ఇలాంటి దానికోసం నేనెందుకు రావాలి. అసలు చెప్పండి! ఇది పెళ్ళాం కాదండీ బాబూ! బ్రహ్మరాక్షసి! అసలు మా గ్రహాలు కలవలేదని మా మామయ్య చెప్పనే చెప్పాడండీ."

"ఆ! ఎందుకు చెప్పడు! అలా చెప్పి విడదీస్తే, ఆయన కూతురినిచ్చి నీకు రెండో పెళ్ళి చేయవచ్చు. నత్తి వెధవ వాడూ ఒక మామయ్యే.

"చూసారా! చూసారా. మా మామయ్యకి కాస్త నత్తి. అంతమాత్రాన నత్తి వెధవ అనాలా, పెద్దా, చిన్నా లేకుండా." అసలు ప్రతి వాడినీ పట్టుకొని, అలా వెధవా, కుంకా అంటుందేమిటండీ. ఆ మనిషి తత్వం చూసారా."

"శంకరంగారూ! మీరు కూడా ఆవేశపడ్తారా."

(మిగతా 2వ పేజీలో)

"నన్నేం చేయమంటారండీ! గుక్కెడు విషం పుచ్చుకొని ప్రాణం తీసుకోవటం చేతకానివాడిని! నిజంగా వెధవనే నండీ నేను."

"అబ్బా! శంకరంగారూ! మీరిలా కూర్చొండి."

"కూర్చోవటమా! ఒక్కక్షణం కూడా కూర్చోను. నేను వెళ్తున్నాను." శంకరం అంగలేసుకుంటూ వెళ్ళిపోయాడు.

ఈ పోట్లాట జరుగుతున్నంతసేపూ వాసు నివేదిత గండెలకి కరుచుకుపోయి, గుండెల్లో ముఖం దాచేసుకున్నాడు. మధ్యమధ్యలో భయంగా తలతిప్పి చూస్తున్నాడు.

శంకరం వెళ్ళిపోయాడు! నివేదిత విమల దగ్గరకివచ్చి చాలా కోపంగా 'విమలా! నీకు బుద్ధిలేదు." అంది.

చేతికి కారుతున్న రక్తానికి పౌడర్ అద్దుకుంటున్న విమలా ఏడుస్తూ, (నువ్వు కూడా నన్నే తిడుతున్నావా. తిట్టు. నేను మొండితేలిపోయాను. ఎవరు ఎన్ని తిట్లు తిట్టినా నాకేం బాధ లేదులే." అంది.

"శంకరానికి వాసుని తీసుకువెళ్ళమని నేను చెప్పాను తెలుసా?"

"నువ్వా!" ఆశ్చర్యంగా అంది.

"అవును, వాసుని తీసుకువెళితే నువ్వు వస్తావని చెప్పాను. అలా అంటే, ముందు వాడిని మాలిమి చేసుకుంటాడని ఆశపడ్డాను."

"వాసుని అతనెందుకు మాలిమి చేసుకోవాలి."

'విమలా! శంకరానికి నీపట్ల ఇష్టం వుంది. లేదని నువ్వు అంటే నేను ఒప్పుకోను. అతనికి కొన్ని చాదస్థాలు వున్నాయి. వాసు క్షేమం తెలియచేయమని నాకు ఉత్తరం వ్రాసినపుడు చూచాయగా అడిగీ అడగనట్లుగా నీ విషయాలు అడుగుతాడు.."

"అది నేనేం వెలగబెడ్తున్నానో తెలుసుకోవాలని ఆరా కావచ్చుగా!"

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-54

"కాదు. చలికాలం తనని స్వెట్టర్ కొనుక్కోమని చెప్పండి! ఆ మొండిమనిషికి ఆరోగ్యం చూసుకోవాలని కూడా తెలియదు. వుద్యోగం వుంటే చాలు, ఇంకేం అవసరం లేదు. అని వ్రాసాడు. తనకి ప్రధమస్థానం నువ్వు ఇవ్వటం లేదని అతని బాధ! అతని దగ్గరే వుండి, నవ్వు వుద్యోగం చేస్తానండీ అంటే అతనేం కాదనను అని వ్రాసాడు".

"నివేదితా! అలాంటి వేషాలు నటనలు నాకు గిట్టవు. రావు! నాకు ఏది ముఖ్యమో, నేను అది కుండ పగులగొట్టి నట్టు చెబుతాను. అందరి అడవాళ్ళులా భర్త పక్కన చేరి, 'నువ్వంటే నాకు ప్రాణం. నిన్ను విడిచి వుండలేను." అని నటిస్తూ 'నాకిది కావాలి, అది కావాలి" అని అడిగే అడదాన్ని కాను. నాకు ఆ సంబంధం భార్యాభర్తల సంబంధంగా కన్పించదు. విటుడు.. వేశ్యలా అన్పిస్తారు! భార్యాభర్తల మధ్య అవసరంకంటే అనుబంధం ఎక్కువ వుండాలి! నేను వుద్యోగం చేస్తానంటే, అది నా ఇష్టంగా ఆయన గౌరవించాలి కాని, హేళన లేమిటి! నేను వెక్కిరించలేనా! అసలు మా ఇద్దరికీ పడదు. అది భయం! వాసుని ఏ హాస్టల్లోనో పడేస్తాను. నాకేం! నా ఉద్యోగం నాకు వుండనే వుంది."

"అదిగో! ఆ అహమే నిన్ను ఈ పతనానికి తెచ్చింది. వుద్యోగం వుండవచ్చు! తప్పుకాదు. కానీ జీవితంలో అదే సర్వస్వం అనుకొంటే ఎలా!"

"అన్నం పెట్టే అధారాన్ని అనుకుంటే తప్పా!"

"ఆమె తర్కమే మానమంటాను. ఈ ప్రపంచంలో డబ్బు సంపాయించగలిగిన ప్రతివాళ్ళు అలాగే అనుకుంటే, ఇక కుటుంబాలు అనేవి వుంటాయా!"

"ఇలాంటి వెధవరకాలుని పెట్టుకొని 'కుటుంబాలు' అంటూ నటించేకంటే, ఇలా 'ఒంటరిగా' వుండటమే మంచిది."

(మిగతా 2వ పేజీలో)

"అదిగో! నీనోటి నుంచి ఆ 'వెధవ' అనే పదం వదులు కోవాలి నువ్వు."

"వుదలుకోను! అస్సలు వదులుకోను! నానోటి నుంచి అది తరచుగా వూతపదం. ఆ మాత్రం అర్థంచేసుకొని వాళ్ళు నా వాళ్ళలా అవుతారు."

"విమలా! ఇలా కూర్చో. వాసుని చూసి మాట్లాడు. నీ కవసరం వున్నా లేకపోయినా, వీడికి ఒక ఇల్లు అనేది వుండాలి. అది వీడిని కన్నతల్లిగా నీ బాధ్యత! అవునా, కదా!!"

"కాదని నేను అనటం లేదు! నేను ఇది ఆలోచిస్తూనే వున్నాను. ఇన్నాళ్ళు నేను వాసుకి దూరంగా వుండి పొరపాటే చేసాను. వాడు నా దగ్గిర వుంటే అందరూ తండ్రి ఎక్కడ అని అడుగుతారేమోనని భయపడ్డాను. నేను పిరికి దానిలా ప్రవర్తించాను. వాసుని పెట్టుకొని నా ధర్మం నెరవేరుస్తాను." విమలకి ఏడుపు వచ్చేసింది.

"మీరంతా నన్ను మొండిదాన్ని అంటారు. నేను లోలోపల ఎంత బాధపడ్తున్నానో మీకేం తెలుసు. ఏం నాకు మాత్రం మీ అందరిలా ఇల్లు, సంసారం వుండాలని వుండదా? నేను వుద్యోగం చేస్తే, ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడనవసరం లేదని నమ్మకం. నా నమ్మకం గౌరవిస్తే వాళ్ళు నాకు హితులు. లేకపోతే లేదు."

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-55

"విమలా! వుద్యోగంమీద నీకు ఎందుకింత నమ్మకం. అది డబ్బుపరంగా డబ్బుకోసం కాదని నాకు తెలుసు." అంది నివేదిత. 'ఏమో! నాకు తెలియదు. డబ్బుకోసం కాదు. అది నాకూ తెలుసు. డబ్బుకోసమే అయితే శంకరానికి వున్నది చాలు. చాలా సుఖంగానే వుండవచ్చు." విమల ఆలోచనగా అంది. "ఏమో! నివేదితా! నేను ఇది ఎప్పుడూ ఆలోచించలేదు. అవును! నాకు ఎందుకింత పట్టుదల." విమల ఆలోచనగా ఆగింది. 'బహుశా! నా చిన్నప్పుడు జరిగిన సంఘటన నాకు తెలియకుండానే నా మనసులో ఈ పట్టుదలకి పునాది వేసి వుంటుంది! మా పిన్ని కూతురు పద్మ అని ఒక అమ్మాయి వుండేది. ఆ అమ్మాయికి ఘనంగానే కట్నం, కానుకలు ఇచ్చి పెళ్ళి చేసారు. కానీ అత్తవారూ, భర్తా చాలా బాధలు పెట్టారు. భర్త ఉద్యోగం చేసేవాడు. ఒకసారి వాళ్ళ ఇంటికి వెళ్ళాను. అమ్మతో పద్మక్క తన బాధలు చెప్పుకొని ఏడ్చింది. భర్త సరిగ్గా చూడడంట. అత్తగారి సాధింపులు. "ఆడపిల్లలు చదువుకోవాలి పిన్ని. విమలను బాగా చదివించు." అంది.

తర్వాత కొన్నాళ్ళకి పద్మక్క భర్త పోయాడు. పుట్టింటికి కష్టాలు పడేది. అతి దీనంగా వుండేది! ఎప్పుడు చూసినా ఏదో చేయాల్సిందే! ఒక రోజు అమ్మ ఏదో పనిమీద పంపిస్తే వెళ్ళాను. జ్వరం మండిపోతోంది. అయినా కూర్చుని ఏదో విసురుతోంది. 'పడుకోపోయావా అక్కా." అంటే 'జ్వరం వస్తే పడుకునే అదృష్టం నాకు లేదే అమ్మ. ఈ ఇంట్లో కూలి మనిషిని" నేను అంది. నాకు ఏడుపు వచ్చింది. "విమలా! ఆడపిల్ల డబ్బు సంపాయించటం నేర్చుకోవాలి. నాది అనే డబ్బు లేకపోతే ఇదే గతి." అంది.

అప్పటి నుంచీ బహుశా నా మనసులో అది బలంగా పాతుకుపోయి వుంటుంది అనుకుంటాను! డబ్బు లేకపోతే భర్తగాని, అన్నదమ్ములు గాని చూడరు. అన్నం కోసం ఇంకోరి పంచన పడివుండటం కంటే, ఆత్మహత్య మేలు అనిపిస్తుంది.

నివేదిత మౌనంగా వింటూ వుండిపోయింది.

వాసు నివేదిత ఒడిలో నిద్రపోయాడు.

(మిగతా 2వ పేజీలో)

రెండు రోజుల తర్వాత, ఒకరోజు సాయంత్రం విమల, నివేదిత కూర్చుని వుండగా భార్గవ వచ్చాడు. అతనితో పాటు కారులో నుంచి శంకరం కూడా దిగాడు.

విమల అతన్ని చూడగానే ముఖం చిట్లించి అక్కడ నుంచి లేచి వెళ్ళబోతుంటే, నివేదిత చేయి పట్టుకొని అపు చేసింది.

"ఆగు! వెళ్ళకు, శంకరం నీ కోసమే వచ్చాడు!"

'నా కోసమా! మళ్ళీ ఇప్పుడు ఇక్కడ పెద్ద యుద్ధమే మీ అందరికీ వేడుక. నాకసలే నోరు తొందర." అనేసి అక్కడ నుంచి తన గదిలోకి వెళ్ళిపోయింది.

భార్గవ నివేదిత దగ్గర కూర్చున్నాడు.

విమల వెళ్ళిపోవటం చూడగానే శంకరం 'చూశారా. అలా విదిలింపుగా చూసి ఎందుకు వెళ్ళాలి. నేను చేయబోయిన మంచి పనిని మొదట్లోనే పీక కత్తిరిస్తుంది."

"శంకరంగారూ! మీ అబ్బాయి వాసుమీద ఒట్టువేసి మీరు నాకేం చెప్పారు" అన్నాడు భార్గవ.

"నిజమే లెండి! నేనే సహనం అలవర్చుకోవాలి." అన్నాడు శంకరం.

'నివేదితా! నేను కళాభవన్‌లో పెయింటింగ్ ఎగ్జిబిషన్ చూడటానికి వెళ్తున్నాను, వస్తావా." అడిగాడు భార్గవ."

"ష్యూర్." అంటూ బైలుదేరింది నివేదిత.

దారిలో నివేదిత "నువ్వు నన్ను ఆ చుట్టు ప్రక్కల వుండవద్దని తీసుకు వచ్చేసావు. వాళ్ళిద్దరూ కొట్టుకుంటారేమో! ఒకరి పీక ఒకరు పట్టుకొని నులుముకుంటారేమో!" అంది భయంగా.

"నీకా సందేహం ఏమీ అవసరం లేదు. నేను శంకరానికి బాగానే నచ్చచెప్పాను! విమల మనసులో వాళ్ళ పద్మక్క జీవితం పెట్టిన భయం గురించి చెప్పాను. అతనికి కూడా విమల బలహీనత అర్థం అయింది. ఇది తెలిస్తే నేను ఆనాడే నా పద్ధతి మార్చుకునేవాడినండీ.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-56

అనవసరంగా మేం ఇద్దరం బాధపడ్డాం. మా వాసుని తిప్పలు పెట్టాం." అన్నాడు. విమల ఏం మాట్లాడినా, ఎలా ప్రవర్తించినా కొద్ది రోజులు తను ఏమీ అనను అని, సహనంగా ప్రవర్తిస్తానని వాసుమీద ఒట్టువేసి చెప్పాడు. నేను బాగానే గమనించానుగా! అతను ఎంత కోపిష్టివాడో! అంత నిజాయితీపరుడు! మాటకి కట్టుబడే మనిషి!" అన్నాడు.

"పోనీ ఇప్పటికైనా, వాళ్ళ సంసారం చక్కబడితే..." అంది నివేదిత నిట్టూరిస్తూ.

విమల తల్లి పోవడంతో సమస్య ఎదురైంది అనుకుంది. వున్న సమస్య తీరిపోయింది. ఏ కష్టం అయినా, మధ్యవాళ్ళు ఆసరాగా రాకుండా వుంటే, ఒక్కోసారి గమ్మత్తుగా భార్యాభర్తల మధ్య రాజీ ఇట్టే కుదిరిపోతుంది! నేను విన్నానుగా! శంకరం చెప్పాడు. విమల శంకరం పోట్లాడుకుంటుంటే, విమల తల్లి నచ్చచెప్పేది పోయి, కూతురిని వెనకేసుకు వచ్చేదట. దాంతో విమలకి తను తప్పు చేస్తున్నాననే భావనే రాలేదు". అన్నాడు.

'శంకరం నివేదితకి చెప్పాడు."

"నివేదితగారూ! నేను ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నా. అంతవరకూ శలవు పెట్టేసా. విమల తీసుకున్న ఇంట్లో వుంటాం. నేను విమలని తీసుకు వెళ్తున్నాను." అన్నాడు.

విమల నివేదిత దగ్గరకి వచ్చి చెయ్యి పట్టుకుంది.

"నివేదితా! నా జీవితంలో ఎన్నడూ జరగనిది జరిగింది. ఆయన నన్ను కోప్పడలేదు. బ్రతిమలాడారు. నేను వస్తానని అనగానే నన్ను పట్టుకొని ఏడ్చేసారు. ఆయనకి నేనంటే ఇష్టం వుందని ఇప్పుడే తెలిసింది సుమా!" అంది.

(మిగతా 2వ పేజీలో)

"మీ ఇద్దరూ మీ వాసుకి కృతజ్ఞతలు చెప్పుకోండి విమలా!" అంది నివేదిత.

"వస్తాం నివేదితగారూ! మీకు నా కృతజ్ఞతలు."

"బాగుంది, నేనేం చేశాను." అంది.

"మాటల్లో చెప్పలేను గానీ చాలా చేసారు. అందుకే అన్నారు సజ్జన సాంగత్యం కావాలని, జీవితంలో ఎప్పుడైనా మనం తప్పుదోవరి వెళితే, మనల్ని సరైన మార్గానికి పెట్టాల్సింది మిత్రులే కదండీ! మీలాంటి స్నేహితులుని పొందిన విమల అదృష్టవంతురాలు. నేను కూడా." అన్నాడు.

అతను కోపం లేకుండా అలా మాట్లాడుతుంటే విమలకి చూడముచ్చటగా అనిపించింది.

"నేనేదయినా టార్‌మీద వెళితే, విమల మళ్ళీ మీ దగ్గరికి వస్తుంది సుమా! అన్నాడు.

"తప్పకుండా." అంది విమల.

"నివేదితా! నువ్వు ఒక్కదానివీ అయిపోతావని బాధగా వుంది."

"ఏం బాధపడద్దు. సరస్వతి నిన్ననే అడిగింది. నా దగ్గరకి పేయింగ్ గెస్ట్‌గా వస్తుందిట."' అంది నివేదిత చిరునవ్వుతో.

"వస్తుందిగా! హమ్మయ్య." అంది నిశ్చింతగా.

"అంటీ టా! టా!" అన్నాడు వాసు. వాడు ఈ మధ్యనే విమలని 'అమ్మీ' అనీ, నివేదితని 'ఆంటీ' అని పిలవడం అలవాటు చేసుకున్నాడు. నివేదిత నేర్పింది. వాడికి విమల అంటే చాలా ఇష్టం.

ముగ్గురూ వెళ్తుంటే నివేదిత ఆనందంగా చూడసాగింది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-57

దీపావళి పండుగ వచ్చింది! ఆనంద్ ప్రయాణం చేసే ఓడ మద్రాస్ పోర్ట్‌ని తాకింది. ఆనంద్ శలవుపెట్టి వచ్చాడు. ఆనంద్ వస్తున్నాడని తెలియగానే బెంగుళూరు నుంచి ప్రశాంతి, రవి, బొంబాయి నుంచి శాంతి, భర్త వచ్చారు.

ఇల్లాంతా చెప్పలేనంత సందడి!

ఈ నెలరోజుల్లో అప్పుడప్పుడూ భార్గవ నివేదిత ఇంటికి వస్తూనే వున్నాడు. ఒకోసారి యిక్కడే కూర్చుని పేపర్ వ్రాసుకునేవాడు.

"నాకు ఇదే సుఖంగా వుంది. "బాలూ' నే చెబుతాను.

"ష్యూర్" అన్నాడతను.

పిల్లలందరూ వచ్చిన రోజున అతన్ని బోజనానికి పిల్చింది. విమల కూడా ఇంట్లోనే వుంది. విమలకి, భార్గవకి రాజకీయ భావాల్లో బొత్తిగా పడదు. ఇద్దరి వాదన వినసొంపుగా వుంటుంది.

పిల్లల్ని పరిచయంచేసింది నివేదిత.

"మిమ్మల్ని చూడకుండానే మీరెవరో చెప్పగలను!" అన్నాడు భార్గవ.

"మేం కూడా అంకుల్." అంది శాంతి.

(మిగతా 2వ పేజీలో)

శాంతి, భార్గవ మొదటి క్షణంలోనే ఫ్రెండ్స్ అయిపోయారు. సందీప్ అయితే మరీను. భార్గవకి చాలా ఇష్టం.

ఇల్లంతా పిల్లలు దీపాలు పెడ్తున్నారు. నివేదిత పళ్ళెంలో మట్టి ప్రమిదలు వెలిగిస్తోంది. అక్కడే నిలబడివున్న భార్గవ నివేదితనే చూస్తున్నాడు.

"ఏమిటలా చూస్తున్నావు." అంది డబాయింపుగా.

పిల్లలతో మాట్లాడేటప్పుడు ఎంత పెద్దరికం వున్నా భార్గవ దగ్గర తనకి తెలియకుండానే నివేదితకి చిన్నతనం వచ్చినట్లుగా వుంటుంది. భార్గవే అంటే చిన్నప్పటి ఆ అల్లరి, ఏడిపింపుల రామాయణాలు, ఆ భార్గవే అన్పిస్తాడు.

"నేను?" అన్నాడు.

"అవును! ఇన్నాళ్ళూ నిన్ను చూస్తుంటే, నీలో ఒక భాగం మాత్రమే చూస్తున్నట్లు అన్పించింది. ఇప్పుడు పిల్లలందరితో కలిసి చూస్తుంటే, నిన్ను పరిపూర్ణంగా చూస్తున్నట్లుగా వుంది! ఈ పిల్లలు, వాళ్ళ జీవితాల్లో స్థిరత్వం, వాళ్ళ మనసుల్లో క్రమశిక్షణ, తోటివారితో ప్రవర్తించేటప్పుడు వారి సరళత్వం, సంస్కారం ఇదంతా చూస్తే, కళకళలాడే ఈ పూలతోట నువ్వు పెంచినదే కదా అన్పిస్తోంది!

అతని కంఠం ఒక్కక్షణం డగ్గుత్తిక అయింది.

"వేదా! నేను నా జీవితంలో చాలా జయించాను అనే అహం నాకు ఇన్నాళ్ళు వుండేది! కానీ ఈరోజు నిన్ను చూస్తుంటే, నా అహం సమూలంగా పెకలించి వేయబడింది. ఎందుకంటే, నేనేం గొప్పపని చేసాను! చదువుకున్నాను, అంతేగా! నేను ఎవరికి ఏం సాయం చేశాను. నాకు నేను సుఖంగా వుండేట్టు జీవితం మలుచుకున్నాను. అంతేగా అన్పిస్తోంది. నా ముందు నువ్వు వేయింతలు పెఇగిన వ్యక్తిలా వున్నావు. నీకు చేతులు జోడించాలని అన్పిస్తోంది. నిన్ను అభినందించాలనిపిస్తోంది."

"చాల్లే! నవ్వింది నివేదిత. ప్రమిద గుమ్మం దగ్గర పెడుతూ, అతను ప్రమిదని ఒకదాన్ని తీసుకుని గుమ్మానికి ఇంకో ప్రక్కన పెట్టాడు. నివేదిత నవ్వింది.

"అంకుల్. మీరుకూడా రండి." శాంతి వచ్చి చేయి పట్టి లాక్కుపోయింది.

ఇద్దరూ కలిసి పెద్ద చిచ్చుబుడ్డి వెలిగించారు. ఆ తెల్లటి వెలుగుపూలు తాటిప్రమాణంలా పువ్వేతున్న లేచాయి. భార్గవ నవ్వుతూ చూస్తున్నాడు. ఆనంద్, శాంతి, ప్రశాంతి, రవి, అందరూ చప్పట్లు కొడ్తున్నారు.

ఆ సందడిలో వాకిట్లో ఆగిన కారు వారు చూడలేదు. కారు దిగివచ్చిన హేమ "అన్నయ్యా" అని పిల్చింది.

భార్గవ వులికిపాటుగా తిరిగి చూసాడు.

"నీవు.. వీళ్ళ ఇంట్లో... ఇక్కడ.. వీళ్ళు నీకెలా తెలుసు!" నివేదిత కుటుంబంలో ఒకడుగా వున్న భార్గవని చూసి అంది.

"నాకు తెలుసుగానీ ఇదేమిటి! నువ్వు మెద్రాస్ నుంచి ఎప్పుడు వచ్చావు!" అన్నాడు.

(మిగతా 2వ పేజీలో)

"ఇంతక్రితమే వచ్చాను. మీ ఇంటికి వెళితే నౌకరు లేవని చెప్పాడు. ఉదయం నుంచీ స్నేహితుల ఇంట్లోనే వున్నావని అడ్రస్ చెప్పాడు. ఈ పుస్తకాల పురుగుకి దొరికిన స్నేహితులు ఎవరబ్బా అనుకుంటూ వచ్చాను వీళ్ళా!"

హేమ నివేదితను తిరస్కారంగా చూసింది.

"లోపలికి రా హేమా!" అంది నివేదిత.

వాకిట్లోకి వచ్చిన వ్యక్తిని మర్యాద చేయటం గృహస్థులక్షణం. హేమ అయిష్టంగానే వచ్చింది. నివేదిత పిల్లల్ని పరిచయం చేసింది.

అందరూ ఆరోగ్యంగా ఆనందంగా కళకళలాడి పోతున్నారు! వాళ్ళ కళ్ళ కళ్ళల్లో తృప్తి! శాంతి! హేమ ఒకసారి నివేదితని, పిల్లల్ని, ఆ ఇంటిని చూసింది! ఒక రోజున చిరిగిన జాకెట్లు వేసుకొని, అల్లిక సామాను పట్టుకొని భయంగా తన ఇంటికి వచ్చిన వేదితకి ఈ నివేదితకి ఎంత తేడా? ఏం అదృష్టం నివేదితది!

ఎంత దురదృష్టం తనది!

ఏమీ లేకపోయినా ఆమె జీవితం ధగధగయమానంగా వెలిగిపోతోంది. అన్నీ వుండి కూడా తను అంధకారంలో మునిగిపోయింది. ఇది అదృష్టమా! దురదృష్టమా స్వయంకృపా! స్వంత అపరాధమా!

హేమ భించలేకపోయింది.

కన్నకూతురు చచ్చిపోయింది. ఆ చావు ఉచ్చులో తన కంఠానిఇ బిగించటానికి అ దుర్మార్గులు వేటాడుతున్నాడు! కొడుకు వ్యసనల పుట్ట.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-59

అవతల నివేదిత సుఖసంతోషానికి అలవాలం!

"వెళ్తాను." చివాల్న వెళ్ళి టాక్సీలో కూర్చుంది.

వెళ్తున్నానని అయినా చెప్పలేదు.

"నేను వెళ్తాను. మళ్ళీ వస్తాను." భార్గవ చెప్పి వెళ్ళి పోయాడు.

భార్గవ టేబిల్ దగ్గర కూర్చుని చెక్‌బుక్ తీసి వ్రాస్తున్నాడు. హేమ ఎదురుగా నిలబడి వుంది.

భార్గవ సంతకం పెట్టటం అయింతర్వాత చెక్‌ని చెక్‌బుక్ నుంచి విడదీసి హేమకి అందిస్తూ "హేమా! ఇది లాస్ట్ చెక్. ఇక నా దగ్గర నీకిచ్చేందుకు ఏమీ లేదు." అన్నాడు.

"థ్యాంక్ యూ! రా పదివేలతో కలిపి నేను నీ దగ్గర తీసుకున్న మొత్తం నలభైఅయిదు వేలు. అంతేగా."

"అమ్మ పేరిట వున్న ఇచ్చిన డబ్బు ముప్పయివేలు వుందిగా."

"ఓ! మర్చిపోయాను!" అంది.

"ఆ ఉత్తరం ఒకటి వ్రాసి ఇవ్వు. నేను లాయరు గారికి తీసుకువెళ్ళి ఇస్తాను."

అతను హేమవైపు క్షణంసేపు తదేకంగా చూశాడు. "హేమా! ఒక్కమాట చెప్పనా?"

(మిగతా 2వ పేజీలో)

"పోయిన రమ తిరిగిరాదు. నువ్వు ఆ అవినాష్‌తో ఈ కోర్టులు, కేసులూ, ఇదంతా డబ్బు దండగ అని నా అభిప్రాయం. ఇప్పటికైనా ఊబిలో నుంచి నువ్వు బైటపడితే నయం. నీ ఆరోగ్యం ఎంత పాడయిందో తెలుసా. నువ్వు నిద్రపోక, ఆకలివేయక, తింటే అరగక, వాడే మందుల లిస్ట్ ఒకసారి చూసుకో!"

హేమ చివరి మాటలు వినలేదు. అవినాష్ పేరెత్తగానే ముఖం జేవురించింది. ముక్కుపుటాలు పెద్దవి అయినాయి. ఎందుటివారిని కుమ్మటానికి సిద్ధం అయ్యే ఆంబోతు విచ్చలవిడితనం ఆ కళ్ళలో కన్పిస్తోంది.

"అవినాష్! వాడి అంతు తేలిస్తేగాని నాకు నిద్రపట్టదు. వాడిని చంపివేయాలి."

అతను తెలివైన లాయరుని పెట్టుకున్నాడు.

అతనికి ఇలాంటివి అనేకం, అని పోలీసుల రిపోర్ట్ చెబుతుంది.

భార్గవ హేమ చేయిమీద చేయి అనించాడు. "హేమా! నువ్వు ఎలాంటి వ్యథలో వున్నావో, రమ పోవడంతో ఎంత కృంగిపోతున్నావో నాకు తెలుసు. నీ దుఃఖం, బాధ అవినాష్‌ని శిక్షిస్తే పోతుందనుకుంటున్నావు. నువ్వు ఏం చేసినా రమని తిరిగి తెచ్చుకోలేవు. అది భగవంతుడు కూడా పూడ్చలేని నష్టం.

"అవును." హేమ అక్కడ కుర్చీలో కూలబడింది.

"అవును నాకు తెలుసు. నేను పిచ్చిగా చేసాను. వెర్రి దానిలా ప్రవర్తించాను.

andhravilas

## పెళ్ళి.. పిల్లలు.. జీవితం-60

హేమ ఏడవసాగింది. ఆ ఏడుపు వినేవారి మనసు కరిగించేట్టుగా వుంది. ఆ క్షణంలో హేమని చూస్తే భార్గవకి జాలేసింది.

"హేమా! ప్లీజ్!" అన్నాడు అనునయంగా.

హేమ తనని తాను నిగ్రహించుకొని, కళ్ళు తుడుచుకొంది. "అన్నయ్యా. ఆ ఉత్తరం వ్రాసి ఇవ్వు." అంది.

ఆ ముఖంలో ఇప్పుడు రెట్టింపు పట్టుదల కన్పిస్తోంది.

'ఆ అవినాష్‌ని చీల్చి చెండాడితే గాని నిద్రపట్టదు. శాంతి లేదు."

"భార్గవ కుర్చుని ఉత్తరం వ్రాయసాగాడు.

ఇంతలో ఫోన్ మ్రోగింది.

భార్గవ తీసాడు.

"శాంతి! ఏమిటి!" అన్నాడు. ఆ పేరు వినగానే హేమ కనుబొమలు ముడిపడ్డాయి. 'శాంతి' అనటంలో భార్గవ కంఠంలో వెల్లివిరిసిన ఆత్మీయత.

హేమకి మనసు కుతకుతలాడింది.

"ఏమిటీ! మమ్మీ కాలుజారి పడిందా? దెబ్బ బాగా తగిలిందా. నేనిప్పుడే వస్తున్నాను. నేను వచ్చి డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్తాను." అతను ఫోన్ పెట్టేసాడు.

టైమ్ చూసి, కుర్చీలోంచి లేస్తూ, "హేమా! నివేదిత పడిందట. తలకి దెబ్బ తగిలిందట. నేనిప్పుడే వస్తాను." అన్నాడు.

(మిగతా 2వ పేజీలో)

"వాళ్ళ పిల్లలు వున్నారుగా!" అంది.

"వుంటేనేం! నేను వెళ్లాలి."

"ఈ ఉత్తరం పూర్తిచేయి" అంది.

"ఉహు! వచ్చి వ్రాస్తాను." అతను కారు తాళాలు తీసుకుని వెళ్ళిపోయాడు.

"హేమ అక్కడే కూర్చుండిపోయింది.

నివేదితని భార్గవ అలా ఇష్టపడటం, ఆమెకోసం పరుగుతీయడం హేమకి ఏమాత్రం నచ్చలేదు.

చిన్నప్పుడు తన భర్త కూడా అంతే. నివేదిత రాగానే "ఆ అమ్మాయి వచ్చింది. ఏమిటో చూడు" అని తొందర చేసేవాడు. నివేదితలో ఏముందని వీరందరికీ ఈ ఇష్టం. చదువా! అందమా! ఆకర్షణా! ఇవేమీ లేవే!

హేమకి చాలా కోపంగా అనిపించింది. హేమ భార్గవ నౌకరు దగ్గర బాగానే ఆరాతీసింది. ఆవిడగారు ఎప్పుడూ ఇక్కడికి వస్తుంటుంది. ఈయనగారు, వాళ్ళ ఇంటికి వెళ్ళి అక్కడే గడుపుతూ వుంటాడు.

వాళ్ళ ఇంట్లో పిల్లలు ఎవరూ వుండరా.

నివేదిత తెలివిగా భార్గవకి దగ్గర అవాలని చూస్తోంది. భార్గవ దగ్గర డబ్బు బాగానే వుందిగా!

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-61

నివేదిత మంచంమీద పడుకుంది. తలకి కట్టు కట్టారు. పిల్లలు వున్నారు. డాక్టర్ని పంపి తిరిగివచ్చిన భార్గవ మంచంపక్కన కూర్చున్నాడు. "ఇక్కడికి అదృష్టం. ఏ నడుమో, చెయ్యో ఫ్రాక్చర్ అవలేదు. బోర్లాపడటం వల్ల తలకి దెబ్బ తగిలింది. తలకి రేపు ఎక్సరే తీస్తానన్నాడు!" అన్నాడు.

'ఛా! కొంత పడిందానికి మీరింత గలాభా చేస్తున్నారేమిటి.'' నివేదిత విసుక్కుంది.

"నువ్వు మాట్లాడకుండా పడుకోవాలి.' అన్నాడు భార్గవ.

శాంతి ప్లేటులో యాపిల్స్ పెట్టి చాకు తెచ్చింది. 'శాంతి! యిలాతే, నేను ముక్కలు కోస్తాను." అన్నాడు భార్గవ. శాంతి ఇచ్చి లోపల పని చూడటానికి వెళ్ళింది.

ప్రశాంతి వచ్చింది. భార్గవని చూస్తూ 'అంకుల్ మీరు అవియల్ తింటారా. నేను బాగా చేస్తాను" అంది.

"ఏదయినా ఫర్వాలేదు" అన్నాడు.

"మమ్మీ భోజనం చేయవచ్చుగా!"

'ని క్షేపంగా.''

ఇంతలో అక్కడికి ఆనంద్ వచ్చాడు. మందులు తెచ్చి అక్కడ టేబిల్మీద పెట్టి తల్లి దగ్గరకి వెళ్ళి తలమీద చేయి వేస్తూ "మమ్మీ! ఎలా వుంది" అన్నాడు.

"నాకేం కాలేదురా!" అంటుంటేనే నివేదిత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అందరూ తనని అపురూపంగా చూసే ఈ ప్రవర్తనకి మనసు ద్రవిస్తోంది.

(మిగతా 2వ పేజీలో)

"ఏం కాలేదా. తలకి దెబ్బతగిలి బాగా రక్తం వచ్చింది..." అంటూ యాపిల్ కోస్తున్న భార్గవ "అబ్బా!" అన్నాడు.

చాకుమొన అతని అరచేతిలోకి దిగింది.

చూస్తుండగానే రక్తం బొట్లుపడి ధారగా రాసాగింది.

"అరే! శాంతీ! పవుడర్ పట్టుకురా. అంకుల్ చేయి తెగింది." ఆనంద్ అరిచాడు.

శాంతి పరుగెత్తుకు వచ్చింది.

"ఎలా తెగింది." బాండ్ఎయిడ్ కడ్తూ అంది.

ఆనంద్ భార్గవ చేయిపట్టుకుని కట్టుకట్టాడు.

"అంకుల్! మీరు కూడా రెస్ట్ తీసుకోవాలిప్పుడు. మేం చెప్పినట్టు వినాల్సిందే." అంది శాంతి నవ్వుతూ.

అతను చేతివైపు చూసుకున్నాడు! తగిలింది చిన్న దెబ్బే! కానీ ఆనంద్, శాంతి, ప్రశాంతి దానికోసం ఎంత శ్రద్ధ తీసుకొన్నారు.

ఆనంద్ ఫ్రెండ్ వస్తే వాకిట్లోకి వెళ్ళి మాట్లాడుతున్నాడు. శాంతి సందీప్‌తో కబుర్లు చెబుతోంది. ప్రశాంతి వంటయింట్లో పని చేస్తోంది.

భార్గవ పడక్కుర్చీలో పడుకుని కళ్ళుమూసుకున్నాడు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-62

పెళ్ళి! పిల్లలు! జీవితానికి ఎంత ముఖ్యం! మనిషి ఒంటరితనాన్ని తగ్గిస్తాయి! ఎప్పుడు? ఏ మనిషి పెళ్ళి విలువ, పిల్లలు వల్ల కలిగే ఆనందం ఏమిటో క్షుణ్ణంగా తెలిసినప్పుడు! అది తెలియకపోతే, హేమ జీవితంలాగే వుంటుంది.

మనిషి ఏ పనిలోనైనా కష్టపడి, కృషిచేసి, ఏకాగ్రత చూపిస్తే, ఆ పనిలో తప్పక ఫలితం కన్పిస్తుంది! తను చదువులో ఆ విషయాలు పాటిస్తే, నివేదిత పెళ్ళిలో చూపించింది.

అతికి ఆ ఇంట్లో కూర్చుంటే బోరుగా వుంది!

మనసంతా చాలా శాంతిగా వుంది!

పిల్లలందరికీ అతనంటే గౌరవం! అమ్మకి స్నేహితుడిగా మన్నన ఇస్తారు. ఆ కుటుంబంలో ఒక వ్యక్తిగా అంగీకరిస్తారు. విమలని కూడా వాళ్ళు అలాగే స్వీకరించారు. వారికున్న ఆనందాన్ని ఇతరులకి పంచి ఇస్తున్నట్టుగా వుంటుంది.

నివేదిత స్నేహచర్యంతో తను ఇంకెన్ని పుస్తకాలు వ్రాయగలను అనే నమ్మకం ఏర్పడుతున్నాయి!

అతనికి ఈ మధ్య జీవితంపట్ల ఏర్పడిన విసుగు, అనాసక్తి తొలగిపోయినాయి. కొత్త ఆసక్తి, వుత్సాహం వస్తున్నాయి!

శరీరానికి వయసు అయిపోవచ్చు గాక!

మనిషి మనసుకి అదీ లేదు!

మనసులో ఉత్సాహం వున్న మనిషి నిత్యయవ్వనుడే! అతనికి హఠాత్తుగా జీవితాన్ని ఇంకా ఎంతో శోధించాలి అనే ఆసక్తి వెల్లువలా వస్తోంది. అతనికి పనిలో అలసట కన్పించటం లేదు.

(మిగతా 2వ పేజీలో)

ఇదంతా నివేదిత చేతి మంత్రదండమే అన్పిస్తోంది. అతనికి ఆ నిముషంలో నివేదిత భుజాలు పట్టుకొని, కుదిపి ఈ విషయం చెప్పాలని ఎంతగానో అన్పించింది.

నివేదిత, భార్గవ, ఆనంద్, ప్రశాంతి, శాంతి అందరూ సినిమాకి వెళ్ళారు. అక్కడికి 'అవర్ న్యూస్ టైమ్'లో పనిచేసే శేషు, గిరికూడా వచ్చారు. వాళ్ళవెంట ఇంకా ఇద్దరు ఫ్రెండ్స్ వున్నారు.

టికెట్స్ కొని లోపలికి వెళ్ళటానికి వేచిచూస్తూ నిలబడ్డారు.

"శేషూ! ఆయన భార్గవ. మీ పేపరుకి వ్రాస్తుంటాడు కదూ!"

"అవును." అన్నాడు శేషు.

"ఆ ప్రక్కనున్నావిడ ఎవరు? అతని భార్యా."

"కాదు. ఫ్రెండ్." నవ్వాడు.

"ఫ్రెండా! ఎలాంటి ఫ్రెండ్.."

"ఇంటికి వెళ్ళి గడిపేటంత.."

"దూరంగా ఎవరితోనో మాట్లాడుతున్న భార్గవ వీరి సంభాషణ వినలేదు.

"ఆనంద్ వింటున్నాడు. అక్కడే నిలబడి కమింగ్ పిక్చర్ పోస్టర్స్ చూస్తున్న ఆనంద్ నివేదిత కొడుకే అని వాళ్ళకి తెలియదు.

"ఆయనకి వీలుగా ఉండేందుకు, ఆవిడని సెక్రటరీగా వేయించుకొన్నాడు. కావల్సినంత వీలు."

"ఆయనకి పెళ్ళి అయిందా?"

"కాలేదు."

"ఆవిడకి."

"అయింది."

"పిల్లలున్నారా."

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-63

"వున్నావు. వుంటేనేం! పిల్లలే ఆయన డబ్బులకి తల్లిని అప్పచెప్పారు..." మాట పూర్తి అవుతుండగానే అతను కళ్ళు తేలేశాడు. వెనకనుంచి ఎవరో కంఠం పట్టుకున్నారు. అతను ఎవరో చూసేలోపలే ఆనంద్ అతని జుట్టుపట్టి ఎడా, పెడా కొట్టాడు.

'భార్గవ పరిగెత్తుకు వచ్చాడు. క్షణంలో జనం పోగయ్యారు. థియేటర్ వాళ్ళు వచ్చేశారు.

"చంపేస్తాను. జాగ్రత్త!" అన్నాడు ఆనంద్.

"అసలేమైంది?" అడిగారు కొంతమంది.

గిరి చెప్పాడు. అందరూ భార్గవని, నివేదితని ఎగాదిగా చూశారు. పోలీసులు ఆనంద్‌ని తీసుకెళ్ళారు.

భార్గవ విడిపించి తీసుకువచ్చాడు.

ఆనంద్ తనకి ఎందుకు ఆవేశం వచ్చిందో చెప్పుంటే నివేదిత నిశ్చేష్టురాలయినట్టు కూర్చుంది.

జీవితంలో ఎంతో జాగ్రత్తగా నడిచివచ్చింది.

ఎక్కడా ఒక్క మాట కూడా అనిపించుకోలేదు.

ఇప్పుడు తనకి ఈ అపవాదా!

మర్నాడు 'అవర్ డైలీన్యూస్'కి వ్యతిరేకంగా వుండే 'గుడ్‌న్యూస్' పేపర్‌లో భార్గవ నివేదితల ప్రణయ వృత్తాంతం గురించి గాసిప్‌గా వార్త వచ్చింది.

(మిగతా 2వ పేజీలో)

నివేదిత ఆ పేపర్ చూసి తలెత్తలేకపోయింది.

"వాడిని షూట్ చేస్తాను. రాస్కెల్." అంరిచాడు భార్గవ.

"దీనికి కారణం ఎవరో తెలుసా సార్!' అన్నాడు అవర్ డైలీ న్యూస్ ఎడిటర్ బాలసుబ్రహ్మణ్యం మొత్తుకున్నాడు.

"ఎవరు? వాళ్ళని షూట్ చేస్తాను!" అన్నాడు భార్గవ.

"మీ సిస్టర్ హేమ సార్. నేను శేషుని, గిరిని ఎంక్వయిరీ చేశాను కదా! ఆవిడే వాళ్ళని రెచ్చగొట్టింది. డబ్బు ఇచ్చింది. ఆ పత్రికకి మేటర్ కూడా ఆవిడే పంపింది."

"హేమా! మైగాడ్" కుర్చీలో కూలబడ్డాడు.

"హేమా! హేమకి నేనేం అపకారం చేశాను. నివేదిత ఏం చేసింది" అతను అయోమయంగా చూసాడు.

'ఏమో సార్! మీ ఫ్యామిలీకి సంబంధించిన కక్షలేవైనా వుండాలి సార్. నేను క్షమార్పణ చేయటానికి వచ్చాను. శేషుని, గిరిని సస్పెండ్ చేసాం."

22పెళ్ళి.. ఉద్యోగంలో నుంచి తీసేసినంత మాత్రాన మా మీద పడిన ఈ బురద పోతుందా. వీధిలోకి వెళితే తలెత్తలేకపోతున్నాను" అన్నాడు భార్గవ.

"మీకు నేను చెప్పగలిగినవాడిని కాదు. అసూయా పరులు మనమీద ఏదో ఒక నింద వేయటానికి, మన జీవితం చిన్నా భిన్నం చేయటానికి చూస్తుంటానే వుంటారు. మనం పట్టించుకోకూడదు! నేను వెళ్తాను మరి!" అన్నాడు బాలూ.

"హేమకి నేనంటె నివేదిత అంటే అసూయ ఎందుకో." భార్గవకి అర్థం కానేలేదు.

ఇంతలో హేమ రానే వచ్చింది.

"అన్నయ్యా! ఏమిటి గొడవంతా.."

అరగంటలో ఎంత నటన!

భార్గవ తలుపువైపు చూపించాడు!

"హేమా! ప్లీజ్ గెటవుట్!"

"అన్నయ్యా!"

"నేను చెయ్యి చేసుకోకముందే నువ్వు వెళ్ళు, కోపం వస్తే నా సంగతి తెలుసుగా!"

"నే నిప్పుడేం చేసాను."

"నువ్వేం చేశావో నా నోటినుంచి నేను చెప్పనవసరం లేదు. నీకు ఎంత సాయం చేసాను. నీ కష్టాలు నా కష్టాలుగా భావించి ఆదుకున్నాను. నీ జీవితం నువ్వు చిందర వందర చేసుకుంటుంటే హెచ్చరించాను.

నా మాట నువ్వు వినలేదు. నీ ఇష్టం అంటూ బజారున పడి నీ జీవితాన్ని నాశనం చేసుకొన్నావు. నీకు నివేదితని చూస్తే ఈర్ష్య! నేను నివేదిత సన్నిహితులుగా వుండటం చూడలేకపోయారు.

(మిగతా 2వ పేజీలో)

ANDHRAVILAS

మా ఇద్దరి బ్రతుకులు బజారున పడేసి ఆనందం పొందుదామని అనుకున్నావు. భేష్! నా దగ్గర నుంచి చెక్కులు తీసుకుంటూనే నా భుజంమీద తల ఆనించి ఏడుస్తూ సేదదీరుతూనే, నా కాళ్ళ క్రింద భూమి తవ్వాలని చూసావు. భేష్! హేమా! పాముకి పాలు పోయటం అంటే ఏమిటో ఇప్పుడు తెలిసింది. దయయుంచి వెళ్ళు."

"అన్నయ్యా!"

'షటప్. ఇంకెప్పుడూ నన్ను అలా పిలవద్దు. నా దగ్గరకి రావద్దు, వెళ్ళు," గుమ్మంవైపు వేలుపెట్టి చూపించాడు. హేమ వెళ్ళిపోయింది.

జీవితంలో మనం మంచివాళ్ళుగా వుండటం ఒక్కటే కాదు! చెడ్డవాళ్ళని దూరంగా వుంచగలిగే నేర్పు కూడా మనిషికి కావాలి! లేకపోతే అతని జీవన ప్రవాహాల ఎదుట మనిషి నేత్రత్వబుద్ధి, కలుషితం అయిపోతుంది. ఆ చెడుని తేర్చటం ఇక సాధ్యం కాదు! ఈ జీవితం చాలదు.

నివేదిత మంచంమీద ఒడిలో చేతులు పెట్టుకొని కూర్చుంది!

పిల్లలు ఎవ్వరూ తనని ఏమీ అనలేదు!

కానీ తనకే వాళ్ళ ఎదురుగా తలెత్తలేనంత సిగ్గుగా వుంది!

పిల్లలు ఏమనుకుంటారు! తను వాళ్ళ దగ్గరకి రానని అనటానికి భార్గవే కారణం అనుకోరు కదా! వారి మనసుల్లో నామమాత్రంగా ఆ ఆలోచన వచ్చినా చాలు! తను ఇక బ్రతకడం అనవసరం!

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-65

తనేం చేసింది! పిల్లల దగ్గరే వుండటం, వారి స్వేచ్ఛకి అడ్డు అనుకొంది. కాలూ, చేయి బాగా వున్నంతకాలం, తన బ్రతుకు తనే బ్రతకాలని అనుకొంది!

ఒంటరితనం భరించలేక భార్గవతో స్నేహం మంచి కాలక్షేపం అవటంతో అతనితో కాస్త చనువుగా తిరిగింది. అది తన తప్పే!

తనకి బాధ్యతలు తీరినాయి అనుకొంది!"

అది చాలా తప్పు, పిల్లలు దగ్గరున్నా, దూరంగా వున్నా, వారి బాధ్యత తనకి వుంది! తన విషయంలో వాళ్ళు ఎప్పుడూ ఎవ్వరిముందూ తల దించుకోకూడదు! ఆ రోజు థియేటర్ దగ్గర శేషు వాగేసరికి, ఆనంద్ ఎంత ఆవేశపడ్డాడు!

దానికి కారణం తనేగా! జరిగిన ఈ గేలికి పిలలు ముగ్గురూ ఎంత బాధపడుతున్నారు! దానికి మూలకారణం తనేగా!

ఈ తప్పును చక్కదిదాదలి తను!

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. నివేదిత వెళ్ళి తీసింది.

ఎదురుగా భార్గవ నిలబడి వున్నాడు.

"వేదా!" అతని ముఖం ఎందుకో చాలా బాధగా వుంది.

"నేను నీతో మాట్లాడటానికి వచ్చాను" అన్నాడు.

(మిగతా 2వ పేజీలో)

నివేదిత అతని కళ్ళలోకి సూటిగా చూసింది. ఎలాంటి తడబాటులేని కంఠంతో, దృఢనిశ్చయం గలదానిలా 'నేను ఇంకే మాటలు వినను భార్గవా! నా జీవితంలో నీ కంటే, నా పిల్లలు నాకు ముఖ్యం. మొదటి నుంచీ అలాగే బ్రతికేను. ఇప్పుడు కూడా అలాగే వుంటాను. నాకు తోడూ నీడా వాళ్ళే! వాళ్ళని ఇంకా బాధపెట్టలేను. జరిగింది చాలు! ఇక నువ్వు నా పేరు కూడా ఎత్తొద్దు! వెళ్ళిపో!"

"వేదా!" భార్గవ నిరుత్తరు డయ్యాడు.

"దయయుంచి వెళ్ళిపో! ఇంకేం చెప్పకు. తర్కం పెట్టకు. నువ్వు వెళ్ళిపోతే నాకు చాలా సంతోషం కలుగుతుంది. నా పిల్లల ఎదుట నేను సగర్వంగా తలెత్తకోగలుగుతాను."

నివేదిత తలుపులు మూయలేదు!

భార్గవ లోపలికి పెట్టిన పాదం వెనక్కి తీసుకొన్నాడు.

"వెళ్తాను నివేదితా!" అతను వెనక్కి తిరిగి వెళ్ళి పోయాడు. అతని నడకలో భారం నివేదిత గమనించింది.

నివేదిత కూర్చుంది.

వంట అయింది! ఆనంద్ ఎవరినో భోజనానికి తీసుకు వస్తానని అన్నాడు. పిల్లలు ముగ్గురూ రేపు వెళ్ళిపోతున్నారు.

ANDHRAVILAS

## జీవన సత్యాలు-66

"మాతో వచ్చేయి అమ్మా." ఎవరికి వారే మళ్ళీ అడిగారు.

"రాను." అని చెప్పింది. తన నిర్ణయానికి తిరుగు లేదు.

"మీకు తలవంపులు తెచ్చే పని నే నెప్పుడూ చేయను. జరిగిందానికి బాధపడ్తున్నాను." అంది.

"ఏమిటమ్మా మరీ చిన్నపిల్లలా మాట్లాడుతుంది." అన్నారు.

"మమ్మీ మరీ చిన్న పిల్లలా మాట్లాడుతుంది." అన్నాడు ఆనంద్.

"మమ్మీ. లోకం సంగతి మీకేం తెలుసు. గో టు హెల్ అనాలి". అంది శాంతి.

నివేదితకి ఇప్పుడు హాయిగా వుంది!

పిల్లలు తనని అర్థం చేసుకున్నారు.

అదే తనకి కావాల్సింది!

ఆ రోజు నివేదిత పుట్టినరోజు. పిల్లలు కొత్తచీర తెచ్చారు. కట్టుకుంది.

డైనింగ్ టేబుల్ మీద ప్లేట్లు సర్దారు. ప్రశాంతి స్పెషల్‌గా ఆవడలు చేసింది. శాంతి ఐస్‌క్రీమ్ చేసింది. ఆనంద్ స్వీట్స్ తెచ్చాడు.

"మమ్మీ! మాకు చాలా ఇష్టమైన అతిధిని తెస్తున్నాం. నువ్వు సీరియస్‌గా వుండవద్దు!" అని హెచ్చరించాడు ఆనంద్.

"అలాగే" అంది.

తను సంతోషంగా వుండగలదా, భార్గవలాంటి స్నేహితుడిని దూరం చేసుకొన్నాక అనిపిస్తోంది.

(మిగతా 2వ పేజీలో)

CHITRAVILAS

అందరూ వేచి చూస్తున్నారు. నివేదిత గదిలో దేవుడి ఫొటోకి పూలదండ వేస్తోంది. వాకిట్లో కారు ఆగింది.

ఎవరో లోపలికి వచ్చారు. "మమ్మీ! మమ్మీ!" ఆనంద్ అరిచినట్లు పిలిచాడు. ఆ కంఠంలో ఆనందం వెల్లువలా వుంది.

నివేదిత "వస్తున్నా" అంటూ బయటకి వచ్చింది.

"గౌరవనీయుడైన మా అతిథి... చూడమ్మా." అన్నాడు ఆనంద్.

నవ్వుతున్న నివేదిత పెదవులు ఆగిపోయినాయి.

నమస్కరించబోయిన చేతులు క్రిందకి వాలిపోయాయి.

ఎదురుగా భార్గవ నిల్చొని వున్నాడు.

అతని ముఖంలో చిరునవ్వు!

'మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!" అంటూ బొకే చేతికి ఇచ్చాడు.

'ఇదేమిటి!' ఆశ్చర్యంగా, తడబాటుగా అంది.

"మమ్మీ! నువ్వు భార్గ గారిని వెళ్ళిపొమనడం మేం విన్నాం. మేం ముగ్గురం తర్కించుకున్నాం. నువ్వు మా దగ్గరకి రావు! ఆనంద్ దూరంగా వెళ్ళిపోతున్నాడు. నిన్ను ఒకరికి అప్పచెప్పాలని అనుకొన్నాం. ఆ వ్యక్తి భార్గవగారే నని మాకు అన్పించింది. మేం లేనప్పుడు, నీ సంరక్షణ బాధ్యత ఆయనకి అప్పగించాం. ఆయన మేం ముగ్గురం వెళ్ళి అడగగానే తెల్లబోయారు. "మీ అమ్మ నన్ను ఇంటికి రావద్దు" అంది అన్నారు.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-67

"మాకు తెలుసు, మీరు అమ్మకి స్నేహితుడిగా రావటం కాదు! మాకు ఆత్మీయులని, మాకు కావల్సిన వాళ్ళని అమ్మ ఎప్పుడూ రావద్దని అనదు అన్నాం" అని చెప్పింది ప్రశాంతి.

"అవును మమ్మీ. నాకు ఇదే సరైన పని అనిపించింది." అన్నాడు ఆనంద్ తల్లి భుజంచుట్టూ చేయి వేస్తూ.

"నేను దూరంగా వున్నా, నాకు వెలితిగా వుంటుంది" అన్నాడు.

"నీదనే ప్రపంచం నీకుండాలి మమ్మీ. ఇది మా తాపత్రయం." అంది శాంతి.

"ఇదేమిటి." నివేదిత తడబడింది.

"భోజనాలు చేద్దాము." అంది ప్రశాంతి.

"పిల్లలు ముగ్గురూ వడ్డించారు."

టేబుల్ దగ్గర భార్గవ, నివేదిత, విమల పిల్లలందరూ కలిసి కూర్చున్నారు.

ఆనంద్, భార్గవ, విమల రాజకీయాల గురించి మాట్లాడుతున్నారు, శాంతి వేసిన జోక్‌కి భార్గవ రిటార్ట్ చేస్తుంటే, అందరూ ఘొల్లున నవ్వుతున్నారు! అందరూ నిన్న మొన్న కలిగిన బాధ, అపవాదులు మర్చిపోయారు.

నివేదితకి ఆనందంగా వుంది!

తన పిల్లల్ని చూస్తే తనకొలనులేని ఆత్మసంతృప్తిగా అనిపించింది.

పిల్లలు వెళ్ళిపోతున్నారు. మొదట ప్రశాంతి వెళ్ళిపోయింది. రైలు ఎక్కించి వచ్చారు.

(మిగతా 2వ పేజీలో)

తర్వాత శాంతి బొంబాయి వెళ్ళింది. 'అంకుల్! అమ్మా, మీరూ బొంబాయి రండి" అంది.

"ష్యూర్." అన్నాడు భార్గవ.

ఆఖరున ఆనంద్.

మద్రాస్ వెళ్ళిపోతున్నాడు.

ఎయిర్‌పోర్ట్‌కి వచ్చారు.

ఆనంద్ ఇప్పుడు వెళితే మళ్ళీ సంవత్సరం వరకూ రాడు.

నివేదిత కొడుకు చేయి గట్టిగా పట్టుకుంది!

ఆనంద్‌కి ఆ స్పర్శలో అంతర్యం తెలుసు! వదిలి వుండక తప్పదా! ఒంటరితనాన్ని ఎదుర్కొనటానికి ఆయత్తం అవుతున్న స్థితి అది.

'మైక్'లో ఎనౌన్స్‌మెంట్ వినిపించింది. ఆనంద్ లేచి బ్యాగ్ భుజాన తగిలించుకున్నాడు. తన చేతిలో గట్టిగా పట్టుకున్న తల్లి చేతిని తీసుకుని భార్గవ చేతిలో పెట్టాడు.

"అంకుల్! అమ్మ.." అతని కంఠంలో ఏదో అడ్డుపడ్డట్టు జీరపోయింది.

"భార్గవ అతని భుజంమీద తట్టాడు. "ఈ ప్రపంచంలో ఇద్దరు ఒంటరివాళ్ళు కలిస్తే, ఒంటరితనం మాయమైపోతుంది తెలుసా." అన్నాడు. నవ్వుతూ. ఆ మాటలు అంటుంటే భార్గవ కళ్ళల్లో తడి కన్పించింది.

# పెళ్ళి.. పిల్లలు.. జీవితం-68

ఆనంద్ తల్లి బుగ్గమీద ముద్దు పెట్టుకొన్నాడు. భార్గవ చేయి అందుకుని కరస్పర్శ చేసాడు. వెళ్ళి వస్తానని చెప్పాడు అతడు సొంతం తల్లి కళ్ళలోకి చూడలేకపోయాడు. ఎందుకంటే అక్కడ వెలసే కన్నీళ్ళు అతను చూడలేడు.

ఆనంద్ వెళ్ళిపోయాడు.

భార్గవ, నివేదిత తిరిగి వస్తున్నారు. భార్గవ నివేదిత చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. భార్గవ కారు డ్రైవ్ చేస్తూ అన్నాడు. "నివేదితా! నేను నీకు, నీ పిల్లలకి చాలా థ్యాంక్స్ చెప్పాలి. సాధారణంగా పిల్లలు ఇలాంటి విషయంలో చిరాకు పడ్తారు! నీ పిల్లలు సంస్కారవంతులు. వాళ్ళకి నీ ఒంటరితనం, నీ జీవితంలో నా సందడి అర్థమయింది. ఇది చాలా అదృష్టం కదూ. నన్ను మీ జీవన ప్రవాహంలో కలుపుకున్నారు. గలగలపారే నీ జీవితంలో నేనొక వుపనదిని. వుపనదివల్ల నది బలం, ప్రవాహవేగం పెరుగుతుంది. అలాగే నదిలో ఐక్యం అవటంవల్ల వుపనది వయసు, మనసు కూడా విశాలం అవుతుంది!

మనిషికీ, మనిషికీ మధ్య ఐకమత్యం, పెళ్ళి, పిల్లలు, స్నేహితులు అనే ఈ వుపనదుల వల్ల జీవన ప్రవాహానికి నిండుదనం వస్తుంది. నేను మీకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలుసా! నీకు ఆత్మీయుడిని అయి! ఆ పిల్లలు నా మీద పెట్టిన బాధ్యతని, నమ్మకాన్ని మరింత పదిలంగా కాపాడుకుని!" అన్నాడు.

నివేదిత మౌనంగా వుంది! వీధిలో దీపాలు చూస్తోంది.

(మిగతా 2వ పేజీలో)

పిల్లలు వెళ్ళిపోయారు.

నివేదితకి ఇప్పుడు భయం వేయటం లేదు!

ఎందుకంటే పక్కన భార్గవ వున్నాడు!

ఇప్పుడు ఒంటరితనం అనిపించటం లేదు!

ఎందుకంటే పక్కన ఆత్మీయుడైన ఇతను వున్నాడు!

రేపు ఎలా గడపాలా అనే దిగులు లేదు!

ఎందుకంటే ఈ సన్నిహితుడితో కలిసి చేయాల్సిన పని చాలా వుంది!

నివేదితకి తన జీవితం అర్థరహితంగా అనిపించటం లేదు. ఉత్సాహంగా, ఆనందంగా అన్పిస్తోంది. తనకి ఇంకా జీవితం వుంది అనే ఆశ, నమ్మకం ఆమెకి కొత్త ఊపిరిని పోస్తున్నాయి! చేతిలో వున్న భార్గవ చేతిని మరింత గట్టిగా పట్టుకొంది!

ఆ స్పర్శలో ఆనందం! ఆ ఆనందంలో అంతర్లీనంగా మైత్రి! విశ్వాసం!

అది ఇరువురి హృదయాలకే తెలుస్తోంది.

ఇద్దరి జీవితాలూ ఏకోన్ముఖంగా అయిన భావన అది! భవిష్యత్తు ఇద్దరిదీ అనే నమ్మకం అంది!

కారు దీపతరంగాల మధ్య వెలుగుబాట కింద ఉన్నట్లుగా సాగిపోతోంది!

-: సమాప్తం :-